# Sribhashyam, Adhyaya-1,Pada-3

## Explanation by Srimaan Ramacharyulu, Bengaluru

Contents

**1.ద్యుభ్వాద్యధికరణము: ........................................................ 3**

**2.భూమాధికరణము: ........................................................ 22**

**3.అక్షరాధికరణము: ........................................................ 39**

**4.ఈక్షతికర్మాధికరణము: ........................................................ 49**

**5.దహరాధికరణము: ........................................................ 59**

**6.ప్రమితాధికరణము: ........................................................ 95**

**7.దేవతాధికరణము: ........................................................ 103**

**8.మధ్వధికరణము: ........................................................ 121**

**9.అపశూద్రాధికరణం: ........................................................ 129**

**10.ప్రమితాధికరణశేషము: ........................................................ 153**

**11.అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణము: ........................................................ 156**

**మామయ్య**: రండమ్మా, చాలారోజులతరువాతవచ్చేరు. క్షేమంగాఉన్నారా?

**అమ్మ**: ఆపెరుమాళ్ళదయవలన, మీలాంటిభాగవతులమంగళాశాసనములవలనబాగానేఉన్నాముమామయ్యా, అంతకుముందుశ్రీభాష్యముమొదటిఅధ్యాయములెండవపాదమువద్దనిలిపివేసేముకదా, ఇప్పుడుమూడవపాదముకొనసాగించమనిప్రార్థిద్దామనివచ్చేముమామయ్యా!

**మామయ్య**: అలాగేనమ్మా, రామం, నీకేమయినాజ్ఞాపకముఉన్నాయా, మనముఇంతకుముందుచెప్పుకున్నవి!

**నేను**: వచ్చేముందునేనుఇంతకుముందువ్రాసుకున్నదిమరొక్కసారిచూసుకునివచ్చేనుమామయ్యా, కానిఎన్నిసార్లుచూసుకున్నాఅప్పటికిబాగానేఉంటుంది. తరువాతమళ్ళీసందేహాలువస్తూంటాయి.

**మామయ్య**: అదితప్పదు. భగవద్రామానుజులదయవలనమనముఇలాచదువుకునేబుద్ధిపుట్టింది. దానికేఆయనకుఎంతోఋణపడిఉంటాము. "అనగననగరాగమతిశయిల్లుచునుండు"

అన్నట్లుపునశ్చరణచేస్తూఉంటేఅలాఅవగాహనలోకివస్తుంది.

**నాన్నగారు**: మాపిల్లలకుచెబుతూంటాను, ప్రాథమికమైనశాస్త్రవిషయాలుసాకల్యంగాఅర్థమయితేతరువాతవిషయాలుసులభముఅవుతాయిఅని. ప్రాథమికమైనవిషయాలుకొంతవరకూతెలిసేయికనుకతరువాతనువ్వుచెప్పేవికొంచెంఅవగతముఅవుతాయేమో.

**మామయ్య**: నిజమే. మొదటిఅధ్యాయముసమన్వయాధ్యాయముకదా. దీనిలోమొదటిలెండుపాదాలనూఅస్పష్టతరజీవాదిలింగకపాదము, అస్పష్టజీవాదిలింగకపాదముఅనిఅనుకున్నాము. అంటేవివిధఉపనిషద్వాక్యాలలోఎక్కడెక్కడజీవుడిగురించిచెబుతున్నారా, బ్రహ్మగురించిచెబుతున్నారాఅన్నస్పష్టతగురించిసంశయమురావచ్చునోఆవాక్యాలనన్నిటినీనాలుగువిధాలుగావర్గీకరించేరు. అందులోమొదటిది

అస్పష్టతరజీవాదిలింగకపాదము: అంటేఈవాక్యాలలోచెప్పబడుతున్నదిజీవుడా, బ్రహ్మమాఅనునదిఅస్పష్టతరముగాఅంటేమిక్కిలిఅస్పష్టముగాఉంటుంది. ఇలాంటివాక్యాలుచెప్పినదిమొదటిపాదము.

అస్పష్టజీవాదిలింగకపాదము: ఇదిలెండవపాదము. ఈపాదములోఅస్పష్టముగాఉన్నవాక్యాలనుగురించిచెబుతారు.

స్పష్టజీవాదిలింగకపాదము:ఇదిమూడవపాదము. దీనిలోస్పష్టముగానున్నవాక్యాలగురించిచెబుతారు. అంటేచెప్పబడుతున్నదిఎవరోస్పష్టతఉన్నవాక్యాలనుఈపాదములోచెబుతారు.

స్పష్టతరజీవాదిలింగకపాదము: ఇదిమొదటిఅధ్యాయములోనాల్గవపాదము. దీనిలోజీవ, బ్రహ్మవైలక్షణ్యముగురించిఎక్కువస్పష్టతఉన్నవాక్యాలనుగురించిచెబుతారు.

మనముమూడవపాదముఅంటేస్పష్టజీవాదిలింగకపాదముప్రారంభించాలిఅన్నమాట.
అందువలనదీనిలోచెప్పబడేఉపనిషద్వాక్యాలుజీవ,
బ్రహ్మములవైలక్షణ్యమువిషయములోస్పష్టతఉన్నవాక్యాలేకనుకఇంతకుముందుకంటేవీటినిఅర్థంచేసుకోవడంకొంతసుల భముకావచ్చును.

**అమ్మ**: దీనిలోఎన్నిఅధికరణాలుఉన్నాయిమామయ్యా!

**మామయ్య**: దీనిలో 10 అధికరణాలుఉన్నాయి. అవి

1. ద్యుభ్వాద్యధికరణము
2. భూమాధికరణము
3. అక్షరాధికరణము
4. ఈక్షతికర్మాధికరణము
5. దహరాధికరణము
6. ప్రమితాధికరణము
7. దేవతాధికరణము
8. మధ్వధికరణము
9. అపశూద్రాధికరణము
10. అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణము

ఈపాదములోమొత్తముసూత్రాలసంఖ్య 44.

# 1.ద్యుభ్వాద్యధికరణము:

**నేను**: ఈద్యుభ్వాద్యధికరణముపేరుచాలాకష్టంగాను, క్రొత్తగానుఉన్నదికదా!

**మామయ్య**: దీనినిద్యు+భూ+ఆది+అధికరణముఅనివిడదీసుకోవాలి. ద్యులోకము,
భూలోకముఅన్నపేర్లువిన్నావుకదా!

"యస్మిన్ద్యౌఃపృథివీచఅంతరిక్షమ్.." అనిముండకోపనిషత్తోఒకమంత్రమున్నది. దానిలో "ఆత్మానష్టానథ" అనివస్తుంది. ఇక్కడ "ఆత్మానమ్" అంటేజీవుడా, పరమాత్మాఅనివచ్చేసందేహాన్నినివృత్తిస్తుందన్నమాటఈసూత్రము.

**నేను**: ముండకోపనిషత్తుఅంటేఅధర్వణవేదములోనిది, చతుర్ముఖబ్రహ్మఅధర్వమహర్షికి, దానినితరువాతతరువాతభరద్వాజవంశోద్భవుడైనసత్యవాహుడుతనశిష్యుడైన "అంగిరస్" అనుశిష్యునకుపదేశించేడుఅనిఇంతకుముందుచెప్పేరు. "ఏఒక్కపదార్ధమునుతెలిసికొంటేఈచిదచిన్మిశ్రితమైనవిశ్వమంతాతెలియబడుతుందోఅట్టిఅక్షరపరబ్రహ్మమునుగురించిచెప్పేరు" అదేనా.

**మామయ్య**: అవును, ఆముండకోపనిషత్తోనేవస్తుందిపైనచెప్పుకున్నమంత్రము.

**నేను**: కొంచెంవివరంగాచెప్పండిమామయ్యా, దానికిసంబంధించినఉపనిషన్మంత్రాలనుకూడాచెప్పండి, లేకపోతేపూర్వాపరాలుపూర్తిగాఅర్థంకావు.

**మామయ్య**: అలాగే, అసలుచాలాముఖ్యమైనమంత్రాలుఅవితప్పకుండానేర్చుకొనవలసినవి. మనముముండకోపనిషత్చతుర్థముండకములో 3 వమంత్రమునుండిప్రారంభిద్దాము. చక్కనిరూపకాలంకారముతోభగవంతునిపొందేవిధానముఏమిటోతెలియచేస్తున్నారుఈమంత్రములో.

**"ధనుఃగృహీత్వాఔపనిషదమ్మహాస్త్రమ్**

**శరంహ్యుపాసానిశితమ్సందధీత**

**ఆయమ్యతద్భావగతేనచేతసా**

**లక్ష్యమ్తదేవాక్షరమ్సోమ్య! విద్ధి"**

ఉపనిషత్తులలోప్రసిద్ధమైనగొప్పఅస్త్రమువంటిదియగు (ప్రణవమను) ధనుస్సునుగ్రహించి, ఉపాసనముచేతపదునుపెట్టబడిన (ఆత్మయను) బాణమునుజోడించవలయును. ఆపరబ్రహ్మనుద్దేశించినభావనగలమనస్సుతో (ఆబాణమును) సరిచూచుకొనిఆఅక్షరబ్రహ్మమనులక్ష్యముతోకొట్టవలయుననిఓసోమ్య! తెలిసికొనుము.

**నేను**: ప్రణవమనుధనుస్సుధరించడమంటే?

**మామయ్య**: అంటే "అ" కారవాచ్యుడైనపరమాత్మకు "మ" కారవాచ్యుడైనజీవుడుశేషభూతుడుఅనితెలుసుకొనితద్ధ్యానముచేయడంఅన్నమాట.బాణమునుపదునుపెట్టడంఅంటేజ్ఞానయోగముచేతస్థూల, సూక్ష్మశరీరేంద్రియములకంటెఆత్మభిన్నముఅనినిత్యమనీ, జ్ఞానరూపమనీతెలుసుకోవడం.

బ్రహ్మమనులక్ష్యముతోకొట్టడంఅంటేఆపరబ్రహ్మనుధ్యానించి, దర్శనసమాకారస్థితినిపొందడం, అంటేలక్ష్యాన్నిదర్శించకుండాదానినిచేరలేముకదా.

ఈవిషయాన్నిఇంకావివరంగాతరువాతమంత్రములోచెబుతున్నారుచూడు.

**"ప్రణవోధనుఃశరోహ్యాత్మా**

**బ్రహ్మతల్లక్ష్యమ్ఉచ్యతే**

**అప్రమత్తేనవేద్ధవ్యమ్**

**శరవత్తన్మయోభవేత్"**

ఓంకారముధనుస్సు, జీవాత్మయేబాణము, అక్షరపరబ్రహ్మమేబాణమునకులక్ష్యము.
సావధానమగుమనస్సుకలిగినవానిచేతఅదికొట్టబడవలెను.
ఆబాణమువలెనేజీవుడుపరబ్రహ్మనుచేరిపరమసామ్యమునందును.

అంటేబాణమనెడుఆత్మపరబ్రహ్మమనులక్ష్యమునుచేరివేఱుగాకనబడకలక్ష్యముఅయినపరబ్రహ్మముతోపరమసామ్యము పొందును.
అంతేకానిబాణమునాశనమయిపోవడముఅంటేఅలాకలసినతరువాతజీవాత్మనాశనముఅయిపోయిపరమాత్మయేఉం టుందిఅనిఅర్థముచేసుకొనకూడదు.

**నేను**: పరమసామ్యముఅంటే!

**మామయ్య**: దీనినివేరొకమంత్రములోవివరించేరు 5 వముండకములో. అయినాఅడిగేవుకనుకచెబుతాను.

**"యదాపశ్యఃపశ్యతేరుక్మవర్ణమ్**

**కర్తారమీశమ్పురుషమ్బ్రహ్మయోనిమ్**

**తదావిద్వాన్పుణ్యపాపేవిధూయ**

**నిరంజనఃపరమమ్సామ్యమ్ఉపైతి"**

ఎప్పుడైతేబ్రహ్మజ్ఞానముకలవాడుసువర్ణమువంటిదేహచ్ఛాయకలవాడును, లోకములకెల్లనియామకుడును, సృష్టికర్తయును, ప్రకృతికిఉపాదానకారణభూతుడును( కుండకుమట్టివలెఅన్నమాట) అయినపురుషశబ్దవాచ్యుడైనవాసుదేవుని, సాక్షాత్కరించుకోగలుగునోఅపుడుఆబ్రహ్మజ్ఞుడుపుణ్యమును, పాపమునుతొలగించుకొనిప్రకృతిసంసర్గముపోగొట్టుకొనిపరమాత్మతోఅత్యంతసామ్యతఅనగా "అపహతపాప్మ, విజరో,

విమృత్యుః, విశోకో, విజిఘత్సః, అపిపాసః, సత్యకామ,
సత్యసంకల్పఅనెడుఎనిమిదిగుణాలుకలవాడైపరమాత్మతోఅతిసామ్యరూపమగుగుణాష్టకావిర్భావమునుపొందగలడు.

ఇక్కడరుక్మవర్ణమ్అనడంవలన "ఆదిత్యవర్ణమ్తమసఃపరస్తాత్" అనిన్నీ, "హిరణ్యశ్మశ్రుఃహిరణ్యకేశః" అనిన్నీ "ఆప్రణఖాత్సర్వఏవసుపర్ణః"
అనిన్నీచెప్పేశ్రుతివాక్యాలలోపరమాత్మదివ్యమంగళవిగ్రహముసువర్ణసమానఛాయావిశిష్టమనిచెప్పబడినట్లుపరమాత్మ సువర్ణసదృశవర్ణముకలవాడుగావర్ణించబడుతున్నాడు.
నెమలిమెడనీలముగానున్ననుబంగారమువంటిమెఱుగుఉన్నట్లుపరమాత్మనీలవర్ణముకలవాడైనను, సువర్ణచ్ఛాయవంటినైగనిగ్యముకూడకలిగియుండునన్నమాట.

అష్టగుణావిర్భావమువలనజీవుడుపరమాత్మతోసమానముగాఈఅష్టగుణాలుకలిగియుంటాడుఅనిచెప్పబడినందువలనప రమాత్మగుణరహితుడుఅనువాదముఇక్కడఖండించినట్లయింది.
అందువలనఎక్కడైనాపరమాత్మకునిర్గుణశబ్దప్రయోగమువచ్చినప్పుడు "ప్రాకృతమైనసత్త్వ, రజ, స్తమోగుణాలువర్తించనివాడు" అనిఅర్థంచేసుకోవాలితప్పఏకల్యాణగుణాలూలేనివాడనిఅనుకోకూడదు.

ఇంతకుముందుబాణములక్ష్యాన్నిపొందినప్పుడు, బాణమునాశనమైపోయిలక్ష్యమొక్కటేమిగలనట్లు, జీవుడుపరమాత్మనుపొందినప్పుడుకూడాజీవుడునాశనమైపోయిపరమాత్మతోఐక్యమయిపోయినట్లుఅర్థముచేసుకొనకూ డదుఅన్నవిషయముఇంతకుముందుచెప్పుకున్నాము.

**నేను**: ఇందాకాబాణానికిపదునుపెట్టిఅనిఅన్నారుకదా, అంటేజ్ఞానయోగముచేతఆత్మ, శరీరేంద్రియాలకంటెవేఱుఅనితెలిసిఉండాలిఅన్నారు. ఇదెలాగ!

**మామయ్య**: ఈవివరాలకుతరువాతమంత్రముచూడు.

**"ఆత్మానమ్అరణిమ్కృత్వా**

**ప్రణవమ్చఉత్తరారణిమ్**

**ధ్యాననిర్మథనాభ్యాసాత్**

**దేవమ్పశ్యేత్నిగూఢవత్"**

"తనమనస్సునుక్రిందనుండుమంథనదారువుగాచేసుకొని,
ఓంకారమునుపైనుండుమంథనదారువుగాచేసికొనిఅవిచ్ఛిన్నమైనధ్యానాభ్యాసమువలనపరమాత్మనుదర్శించవలెను"

**నేను**: ఈమంథనదారువులంటే?

**మామయ్య**: యజ్ఞాలలోఅగ్నిహోత్రాన్నిఎలాసంకల్పిస్తారోచూసేవా!
ఔండుకఱ్ఱలతోచేయబడినవస్తువులనుఒకటిక్రిందనుంచి,
ఔండవదిపైనుండిచాలావేగంగారాపిడిచేయడంవలనఅగ్నిపుట్టిస్తారు. ఆకఱ్ఱలకు, (జమ్మి,
చంద్రకఱ్ఱలనువీటికిఉపయోగిస్తారు) అరణిఅంటారు. మనస్సులోప్రగాఢమైనపూనికతో "నేను"
అనెడుఈజీవాత్మపరమాత్మకేశేషభూతుడుఅనుసత్యాన్నిధ్యానముచేయడంవలనఈజీవుడుఈశరీరేంద్రియాలకంటెభిన్నుడుఅని, పరమాత్మకేచెందినవాడనేవిషయముఆకళింపుచేసుకొనిఅనుభవములోనికితెచ్చుకోవాలి.

**నేను**: అంటేఈధ్యానముమనలనుపరమాత్మనుపొందస్తుందన్నమాట.

**మామయ్య**: ధ్యానముకాదు, పరమాత్మయేపొందించేవాడు. ఈవిషయమేతరువాతమంత్రములోచెబుతున్నారు.

**"యస్మిన్ద్యౌఃపృథివీచఅంతరిక్షమ్**

**ఓతమ్మనఃసహప్రాణైశ్చసర్వైః**

**తమేవైకమ్జానథఆత్మానమ్అన్యావాచోవిముంచథ**

**అమృతస్యైషసేతుః"**

దేనియందుద్యులోకమును, భూమియు, ఆకాశమును,
సర్వేంద్రియములతోబాటుమనస్సునుఆధారపడియున్నదోదానినిఒక్కదానినేఆత్మగాతెలిసికొనుము.
మిగిలినవాక్కులువిడువుము. మోక్షమునకుఈతడేసేతువు, అనగావంతెనవలెచేర్చువాడు.

**నేను**: ఇందాకాఈమంత్రముగురించేకదాఅన్నారు, ద్యుభ్వాద్యధికరణముఈమంత్రములో "ఆత్మ"
అనేపదానికిఅర్థముజీవాత్మయా, పరబ్రహ్మయాఅన్నసందేహాన్నితీర్చడానికివచ్చిందిఅని.
నిజమేఆత్మఅంటేజీవాత్మకాదా. ఇంద్రియాలు, మనస్సుఅవీజీవాత్మమీదనేకదాఆధారపడిఉంటాయి.

**మామయ్య**: దీనితరువాతమంత్రముకూడావిను.

**"అరాఇవరథనాభౌసంహతాయత్రనాడ్యః**

**సఏషఃఅంతశ్చరతోబహుధాజాయమానః**

**ఓమ్ఇతిఏవమ్ధ్యాయథాత్మానమ్**

**స్వస్తివఃపారాయతమసఃపరస్తాత్"**

ఎక్కడరథముయొక్కనాభియందుఅరలవలెశరీరమందలినాడులన్నియుకూడియుండునో, ఆలోపలఅనేకజన్మములుపొందువాడగుఅతడునివసించును. చీకటి (ప్రకృతి) మండలమునకుఆవలిదగుమోక్షమునుపొందుటకుఓంకారముతోఆఆత్మనుధ్యానింపుడు. మీకుశుభమగుగాక.

**నేను**: దీనిలోకూడాఅలాగేఅనిపిస్తోందికదా, ఇంతకుముందుమంత్రములోదేనిమీదఇంద్రియాలు, మనస్సుఆధారపడియున్నవోఅన్నారు, ఇప్పుడుశరీరములోఉన్ననాడులన్నీఎక్కడకలసిఉంటాయోఅంటున్నారు, ఆఆత్మనుధ్యానింపుడుఅంటున్నారుకనుకజీవాత్మఅనుకోవడంలోతప్పేమీలేదనిపిస్తోంది. అంతేకాకఅనేకజన్మలెత్తడంఅన్నదికూడాజీవాత్మకేకదావర్తిస్తుంది.

**మామయ్య**: నీసంశయాలన్నీభగవద్రామానుజులుతరువాతతీరుస్తారులే. తరువాతమంత్రముకూడాచూద్దాము.

**"యఃసర్వజ్ఞఃసర్వవిత్యస్యైష**

**మహిమాభువి**

**దివ్యేబ్రహ్మపురేహ్యేష**

**వ్యోమనిఆత్మాప్రతిష్ఠితః"**

"ఎవరుసర్వ( వస్తు )స్వరూపమును, వాటియందలివిశేషములనుఎఱిగినవాడో, ఈభూమియందుఈసర్వపదార్థములనుతమతమకార్యములలోప్రవర్తింపజేయుగొప్పదనముఎవరికిచెందినదోఈఆత్మపరమాకాశమునందుదివ్యమైనబ్రహ్మపురమునందుప్రతిష్ఠుడైయున్నాడు.

**నేను**: అన్నిమంత్రాలలోను "ఆత్మా" అనేవాడుతున్నారు. సర్వజ్ఞః, సర్వవిత్లాంటివిశేషణాలుకూడాజ్ఞానస్వరూపమైనజీవాత్మకువర్తిస్తాయి. అందువలనజీవాత్మఅనుకోవడంసబబేనేమో!

**మామయ్య**: తరువాతిమంత్రముచూద్దాము.

**"మనోమయఃప్రాణశరీరనేతా**

**ప్రతిష్ఠతోన్నేహృదయమ్సన్నిధాయ**

**తద్విజ్ఞానేనపరిపశ్యంతిధీరాః**

**ఆనందరూపమ్అమృతమ్యద్విభాతి"**

"మనస్సుచేతగ్రహింపబడువాడును, ప్రాణముశరీరముగాకలవాడును, నడిపించువాడును, అన్నపరిణామరూపమగుశరీరమునందుప్రతిష్ఠితుడైనవాడునుఅయినఅతనియందుఏకాగ్రతకల్గినధీరులుఅమృతానంద స్వరూపముతోప్రకాశించుదానినిఉపాసనాత్మకమగుజ్ఞానముచేతసాక్షాత్కరించుకొనగల్గుదురు."

**నేను**: దీనిలోకూడామనోమయములనీ, ప్రాణశరీరములనీ, అన్నపరిణామరూపమగుశరీరమునందుప్రతిష్ఠితమైనవాడనీ, నేతాఅనీ, అమృతానందరూపుడనీ...ఈవిశేషణాలన్నీజీవాత్మకుకూడావర్తిస్తాయికదా! ఎందుకంటేఅన్నమయ, మనోమయ, ప్రాణమయశరీరములయందుప్రతిష్ఠితుడైనవాడుఅమృతఆనందస్వరూపుడైనజీవాత్మయేకదా!

**అమ్మ**: నాన్నా, నువ్వుఅలాఅడ్డుపడకు. మామయ్యనుపూర్తిగాచెప్పకుండా.

**మామయ్య**: నీసందేహాలన్నీతరువాతచూద్దాము. ముందుమంత్రాలన్నీఒకసారిచదువుకుందాము. తరువాతమనముసూత్రాలూ, వాటివివరణాచదువుకున్నప్పుడుభగవద్రామానుజులవివరణము, వారుసిద్ధాంతీకరించినవిధానమూచూడవచ్చును.

తరువాతమంత్రము

**"భిద్యతేహృదయగ్రంధిః**

**ఛిద్యంతేసర్వసంశయాః**

**క్షీయంతేచాస్యకర్మాణి**

**తస్మిన్దృష్టేపరావరే"**

ఆసర్వోత్కృష్టుడినిఉపాసనచేతదర్శించినఆఉపాసకునిహృదయమునుపట్టియున్నరాగద్వేషాదికమునశించును. అన్నిసంశయాలుతొలగిపోవును.  కర్మములువాటిఫలదానశక్తినికోల్పోవును.

పరావరేఅంటే "పరులు" అనగాఅధికులుగాకాన్పించుచతుర్ముఖాదులుఅందరుఎవరికంటే "అవరులో" అంటేతక్కువవారోఅట్టిపరమాత్మఅన్నమాట. నువ్వుదీనికికూడాజీవుడుఅంటావేమోననిముందేచెబుతున్నాను.

**నేను**: "దృష్టే" అంటేదర్శించినతరువాతఅనిఅర్థమా! అంటేఇదిఫలానుభవదశగావివరిస్తున్నారా!

**మామయ్య**:

ఇక్కడదర్శనముఅంటేఫలానుభవదశఅనికాకఉపాసనదశలోదర్శనసమానాకారమగుధ్యానమునందుపరమాత్మసాక్షాత్కరించుస్థితిఅనిఅర్థంచేసుకోవాలి.

**నేను**: ఇక్కడధ్యానము, దర్శనము, ఉపాసనముఈపదాలఅర్థభేదాలనుకొంచెంచెప్పండిమామయ్యా!

**మామయ్య**: ఇక్కడదర్శనముఅంటే "ఉపాసనామహిమవలనకలిగిన "దర్శనసమానాకారస్థితి".

"సదాపశ్యంతిసూరయః"

అన్నట్లునిత్యసూరులుపరమపదములోభగవానునిదివ్యమంగళవిగ్రహాన్నిదర్శించెడువిశిష్టస్థితికాదు. ఎందుకంటే "కఠోపనిషత్" లోచెప్పినట్లు "సోధ్వనఃపరమాప్నోతితద్విష్ణోఃపరమమ్పదమ్" అనిఆపరమపదములోనేఅట్టిఅనుభవముకలుగుతుందికదా!

ఇంక "ఉపాసనము" అన్నా "ధ్యానము" అన్నా ఇక్కడఒక్కటేఅర్థము. అవిచ్ఛిన్నమగుస్మృతిపరంపరకుధ్యానమనిపేరు. ఈవిషయముమనము "తైలధారవలె" అనిఇంతకుముందుచెప్పుకున్నాము. గుర్తుండేఉంటుంది.

అరణ్యములోమారీచుడుశ్రీరామునిభయముతోసంతతముతలచుచుండడమువలన "వృక్షేవృక్షేచపశ్యామి" అనిప్రతిచెట్టుయందుశ్రీరామునిదర్శించుచుండెడువాడట.
అంటేఆవృక్షములయందుశ్రీరాముడువసించియున్నవాడనిఅర్థముకాదు.
మారీచునకువానిసంతతరామచంద్రమూర్తిధ్యానమువలనఆయనేకనబడుతున్నాడనిఅర్థము.
అలాగేఇక్కడకూడానిరంతరధ్యానమువలనపరమాత్మయొక్కదర్శనసమాకారస్థితికలుగుతుంది.
ఇదిఉపాయదశయేకానిఫలప్రాప్తిదశలేదామోక్షదశఅనిఅనుకోకూడదు.

**నేను**: కర్మఫలాలలన్నీక్షయముఅంటేఒకసారిపోతాయనికదాచెబుతున్నారు. అంటే?

**మామయ్య**: కర్మఫలాలుఅంటేపుణ్య, పాపాలవలనవచ్చేఫలితాలు. కూరేశులుతనఅతిమానుషస్తవములో

**"యత్త్వత్ప్రియమ్తదిహపుణ్యమ్**

**అపుణ్యమన్యత్ "**అనిఅనుగ్రహిస్తారు.

అంటేభగవత్ప్రీతికరమైనదిపుణ్యము, తద్వ్యతిరేకమైనదిపాపముఅన్నమాట.

ఈపుణ్య, పాపాలవలనఫలితముఎలాసంక్రమిస్తుందిఅన్నవిషయముపైజైమినిమహర్షివీటివలన "అపూర్వము" అనేఒకశక్తివిశేషముఉత్పన్నమవుతుందనీ,
ఆయాఫలితములనుఅనుభవించినతరువాతఆఅపూర్వమునశిస్తుందనీచెబుతారు.
అంటేసుమారుగాబేంకులోవేయబడినడబ్బులాఅనుకో. కాని, వ్యాసమహర్షిదీనినంగీకరించలేదు.
అచేతనమగుకర్మసాక్షాత్ఫలప్రదముకాలేదనీ, అందువలనఅట్లుకల్గించునదిభగవానునిఅనుగ్రహ, నిగ్రహములేయనివ్యాసమతముగాభగవద్రామానుజులు "పూర్వంతుబాదరాయణోహేతువ్యపదేశాత్" మున్నగుసూత్రాలలోనిరూపిస్తారు. ఆవిషయాలుతరువాతచూద్దాము.

**నేను**: అంటేఈకర్మక్షయముఈదర్శనసమాకారభగవదుపాసనాసమయమునందేకలుగుతుందా, లేకశరీరముపోయినప్పుడా, ఎందుకంటేశరీరముపోయినప్పుడుఅనిఇంతకుముందువిన్నాను.

**మామయ్య**: భక్తునిఉపాసనమువలనభగవానుడినిగ్రహముపోయిఅనుగ్రహముకలుగుతుంది. అదియేఇక్కడచెప్పబడినకర్మక్షయము.
ఇంకదేహావసానసమయములోఆత్యంతికకర్మక్షయమైభక్తుడుపరమాత్మనుపొందుతాడు.

ఇంకతరువాతమంత్రముచూద్దాము.

**"హిరణ్మయేపరేకోశే**

**విరజమ్బ్రహ్మనిష్కలమ్**

**తత్శుభ్రజ్యోతిషాజ్యోతిః**

**తద్యదాత్మవిదోవిదుః"**

బంగారమువలెఉజ్జ్వలమైనసౌందర్యముగలదియును,
పరమానందమునకుకోశమువంటిదియునుఅయినపరమపదమునసత్త్వ, రజ, స్తమోగుణాతీతమును,
నిరవయవమును, నిర్దోషమును,
సూర్యాదిజ్యోతిస్స్వరూపములకుప్రకాశముకల్గించునదియుఅయినఅక్షరపరబ్రహ్మముకలదు.

ఆత్మజ్ఞానసంపన్నులుఅగుఋషులుఏపరబ్రహ్మమునుతెలిసికొందురోఅదియేఆఅక్షరపరబ్రహ్మము.

అంటేఆఅక్షరపరబ్రహ్మమునుమహాత్ములైనఋషులుతమయోగమహిమవలనతెలిసికొనగలరన్నమాట.

తరువాతమంత్రము

**"నతత్రసూర్యోభాతి**

**నచంద్రతారకమ్**

**తమేవభాంతమనుభాతిసర్వమ్**

**తస్యభాసాసర్వమిదమ్విభాతి"**

ఆపరబ్రహ్మముయొక్కతేజస్సువద్దసూర్య, చంద్ర, నక్షత్రములకును, విద్యుత్కు(మెరుపులకు) ప్రకాశములేదు.
అగ్నికికూడాఅంతే. ఆపరబ్రహ్మముననుసరించియేఆతేజోవర్గమంతయుప్రకాశించును.

తరువాత

**"బ్రహ్మైవేదమ్అమృతమ్పురస్తాత్**

**బ్రహ్మపశ్చాత్బ్రహ్మదక్షిణతఃచఉత్తరేణ**

**అధశ్చఊర్ధ్వమ్చప్రసృతమ్బ్రహ్మైవేదమ్**

**విశ్వమిదమ్వరిష్ఠమ్"**

ఎదురుగను, వెనుకను, అన్నిదిక్కులయందును, క్రిందను, పైననువ్యాపించియున్నఈపదార్థమంతయునిత్యమును, అమృతమువలెభోగ్యభూతమునుసర్వాశ్రణీయమునుఅగుఆపరబ్రహ్మాత్మకమే.

**"పద్మకోశప్రతీకాశమ్**

**సుషిరమ్చఅపిఅధోముఖమ్**

**హృదయమ్తత్విజానీయాత్**

**విశ్వస్యఆయతనమ్మహత్"**

తలక్రిందుగానున్నతామరమొగ్గవలెనుండి, చివరిభాగమునరంధ్రముకలిగినఉపాసకునిహృదయకోశముజగత్స్వరూపుడగుపరమాత్మగొప్పస్థానముగాతెలుసుకొనవలెను.

ఇంకాముఖ్యమైనమంత్రాలుఈముండకోపనిషత్లోచాలాఉన్నాయి.
ఈఉపనిషత్వివరాలన్నీచదువుకునేందుకుమరొకరోజుకూర్చొనవచ్చు.
అందుచేతమనముఇక్కడికిముండకోపనిషత్నిలిపిబ్రహ్మసూత్రాలలోకివద్దాము.

ఇందులోస్పష్టముగా "శోచతి", "ముహ్యమానః", "వీతశోకః" అనుపదాలకుఅచేతనమైన "అంతఃకరణాన్నిఅర్థముచెప్పలేముకదా. అంతేకాకరెండవపక్షిగురించి "అన్యమ్ఈశమ్" అనిచెప్పడంవలనఅదిఈశ్వరునిగురించేఅవాలికదా!

అందువలనఇక్కడచెప్పబడుతున్నవారుజీవేశ్వరులే.

ఈమంత్రాలుశ్వేతాశ్వతరఉపనిషత్లోకూడావస్తాయి(4-6, 4-7). అందువలనజీవేశ్వరులభేదాన్నిగురించి, పరమాత్మఅంతర్యామిత్వాన్ని, పరమాత్మకర్మఫలసాంగత్యరాహిత్యాన్ని, జీవునికిముక్తిమార్గాన్నివివరించేముఖ్యమైనమంత్రాలన్నమాటఇవి.

ఇంకాముఖ్యమైనమంత్రాలుఈముండకోపనిషత్లోచాలాఉన్నాయి.
ఈఉపనిషత్వివరాలన్నీచదువుకునేందుకుమరొకరోజుకూర్చొనవచ్చు.
అందుచేతమనముఇక్కడికిముండకోపనిషత్నిలిపిబ్రహ్మసూత్రాలలోకివద్దాము.

**అమ్మ**: అలాగేమామయ్యా, మొదటిసూత్రముప్రారంభించండి

**మామయ్య**:

## "ద్యుభ్వాద్యాయతనమ్స్వశబ్దాత్...1-3-1"

అంటే

ద్యు: అంతరిక్షమునకు

భు: భూమికి

ఆది: మొదలగువానికి

ఆయతనమ్: ఆధారము

స్వశబ్దాత్: (ఆత్మయనుశబ్దము) తనకుసహజముగావర్తించువలన

అనగా

భూమ్యంతరిక్షాదులకుఆధారమైనవాడు (జీవుడుకాడుపరమాత్మయే)
ఆత్మయనుశబ్దముపరమాత్మకేసహజముగావర్తించుటవలన.

**అమ్మ**:
అంటేఇంతకుముందుచెప్పినముండకోపనిషత్మంత్రాలలోఆత్మఅనిచెప్పబడినప్పుడుఅక్కడఆత్మఅంటేజీవాత్మకాదుపరమాత్మయేఅనిచెబుతున్నారా!

**మామయ్య**: అవును. ఇంతకుముందుఅనుకున్నట్లు

**"యస్మిన్ద్యౌః ..." అన్నమంత్రములోమనస్సు, ఇంద్రియాలూజీవాత్మపైఆధారపడిఉండుటవలననూ,**

**"ఆరావివఏవనాభౌసంహతాయత్రనాడ్యః**

**సఏషఃఅంతఃచరతేబహుధాజాయమానః"**

అన్నమంత్రములోమనశరీరమునందునాడులుజీవాత్మకేసంబంధించినవికనుకనూ, జీవాత్మయేఈజనన, మరణచక్రమునఅనేకజన్మలుఎత్తుచుండుటవలననూ,

"ఓతమ్మనస్సహప్రాణైశ్చసర్వైః" అనుమంత్రమునకూడమనోమయ,
ప్రాణమయకోశములనుధరించుటచేతనూజీవాత్మయేచెప్పబడుతున్నాడనియుఈకారణాలవలనఈమంత్రములలోచెప్ప

బడుచున్నదిజీవాత్మయేకనుకభూమ్యంతరిక్షాదులకుఆధారముగాచెప్పబడుచున్నదికూడ "జీవాత్మ" యేఅనిపూర్వపక్షపువాదమన్నమాట.

**అమ్మ**: మఱిభగవద్రామానుజులతనసిద్ధాంతాన్నిఎలానిరూపించేరు?

**మామయ్య**: అసలు "ఆత్మ" శబ్దముసహజముగావర్తించేదిపరమాత్మకేకానిజీవునకుకాదుఅంటారుభగవద్రామానుజులు.

**అమ్మ**: కానిమనమందరము "ఆత్మ" అనేపదాన్నిజీవాత్మకేసాధారణముగావాడుతాముకదా, పరమాత్మనుపరమాత్మఅనిఅంటాము.

**మామయ్య**: "ఆత్మ" అంటేఏమిటి. "**ఆప్నోతిఇతిఆత్మా**" అనికదా, అంటేవ్యాపించునదిఅనిఅర్థము.
అన్నిపదార్థములయందువ్యాపించి, నియమించుసామర్థ్యముపరమాత్మకేవర్తిస్తుందితప్పవేఱొక్కరికికాదుకదా.
అలాకాకఒక్కశరీరములోయుంటుందికనుకజీవాత్మనుఆత్మఅనిచెప్పాలనుకున్నా, ఆవ్యాప్తి, స్థితినిరుపాధికముకాదు.
అంటేపరమాత్మలేకుండాజీవాత్మకుఅస్థిత్వమేలేదు. ఇంకవ్యాప్తిమాటవేఱేచెప్పాలా!

ఇంకఆమంత్రాలుఏంచెబుతున్నాయోమఱొక్కసారిచూడండి.

"ధనుఃగృహీత్వ.."
అనుమంత్రముఅక్షరబ్రహ్మమునులక్ష్యముగాప్రణవమనుధనుస్సుతోఆత్మయనుశరమునుసంధించికొట్టమనిచెబుతోంది.
అంటేపొందునదిఆత్మ, పొందబడునదిపరమాత్మఅనిస్పష్టముగాతెలుస్తోందికదా.
ఆఆత్మనుప్రణవమనుధనుస్సుతోసంధించడంఏమిటోతరువాతమంత్రములోచెబుతూ
"ఆత్మానమ్అరణిమ్కృత్వాప్రణవమ్చఉత్తరారణిమ్"
అంటూతనమనస్సుయందుప్రణవార్థాన్నిధ్యానముచేయాలిఅనిచెబుతున్నదితరువాతమంత్రము.
ఇంకలక్ష్యముఅయినఅక్షరపరబ్రహ్మమునుగురించి, దానినిపొందించేసాధనముగురించిచెబుతున్నది
"యస్మిన్ద్యౌఃపృథివీచ.." అన్నమంత్రము. ఇందులోమనముప్రధానముగాగుర్తించవలసినది "**అమృతస్యైషసేతుః**" అన్నమంత్రభాగము. "సినోతి" అనుధాతువునుండిపుట్టినదిసేతువుఅన్నశబ్దము. అనగాబంధించునది, కలుపునదిఅంటేసేతువనగావంతెనయనిఅర్థము.
అంటేమోక్షమునకువంతెనఅయినవాడులేదాప్రకృతిసంసారమునుండిమోక్షప్రాప్తికిసాధనభూతుడుఅనిఅర్థము.
ఇదిపరమాత్మయేకదా. తరువాతవచ్చే "**యమేవైషవృణుతేతేనలభ్యః**"
మొదలైనమంత్రాలుఆయనయేమోక్షసాధనముఅన్నవిషయాన్నేతెలుపుతాయి.
"తమ్ఏవమ్విద్వాన్అమృతఇహభవతినాన్యపంథాఅయనాయవిద్యతే"
అన్నశ్రుతివాక్యముపరమాత్మనుఈవిధముగాఉపాసించువాడు "అమృతుడు" అనగాజనన,

మరణాదిరూపమగుసంసారచక్రమునుండివిముక్తుడగుచున్నాడు. అందులకై (ఆయనతప్ప) వేఱొకమార్గములేదుఅనిచెబుతోంది.

భగవద్గీతలోశ్రీకృష్ణభగవానుడు "మయిసర్వమిదమ్ప్రోతమ్సూత్రేమణిగణాఇవ" (భ.గీ. 7.7) అనుచు "దారముతోకూర్చబడినమణులన్నీదానిపైననేఆధారపడినట్లుఈసమస్తవిశ్వముఅంతర్యామినైననాపైననేఆధారపడిఉం టుంది" అనిచెప్పినట్లు, ఇక్కడకూడాఈసమస్తవిశ్వానికిఆధారముఆపరమాత్మయేఅన్నవిషయాన్నిచెబుతున్నారు.

"మనః ప్రాణైశ్చసహ" అనిచెప్పడంవలన "హృషీకాణామ్ఈశఃహృషీకేశఃఅనువ్యుత్పత్తిఅర్థమునుచెప్పినప్పుడుఈఇంద్రియములకన్నిటికీనియామకుడుపరమాత్మఅ నిచెప్పినట్లయినది.

తరువాతమంత్రములో "సంహతాయత్రనాడ్యః" అంటేరక్తనాడులుఅయినసిరలు, ధమనులుకాదు. తైత్తిరీయోపనిషత్తులో "సంతతమ్సిరాభిఃతులంబత్యాకోశసన్నిభమ్" అనిచెప్పినట్లుఉపాసకునిహృదయకోశమునపరమాత్మవేంచేసియుండుననియు, తిరగబడియున్నపద్మపుమొగ్గఆకారములోఉన్నఆహృదయకోశమునుండిఅనేకమైనజ్ఞాననాడులువ్యాపించియుంటాయ ని, వాటిలో 101 నాడులుముఖ్యమైనవిఅనీ, అందులోనూఇడ, పింగళఅన్ననాడులువాటిమధ్యగానుండు "సుషుమ్న" నాడియునుఅత్యంతప్రధానమైనవిఅనియు, ప్రాణోత్క్రమణసమయములోపైకివ్యాపించిననాడులద్వారాజీవాత్మబహిర్గతుడయితేఊర్ధ్వలోకాలకు, అట్లుకాకక్రిందకువ్యాపించునాడులద్వారాబహిర్గతమైతేఅధోలోకాలకుజీవాత్మప్రయాణిస్తాడనీ, పరమపదమునుపొందుఉపాసకునికి "సుషుమ్న" నాడిద్వారాజీవాత్మప్రయాణముసిద్ధిస్తుందనీ, మనముఇంతకుముందుతెలుసుకున్నాము. ఇందువలనఇక్కడఈమంత్రానికికూడాఅర్థంఈవిషయముగురించే.

"బహుధాజాయమానః" అంటే

"పరిత్రాణాయసాధూనామ్ ..సంభవామియుగేయుగే" అనికృష్ణభగవానుడుభగవద్గీతలోచెప్పుకొనినట్లుఆభగవానుడేస్వేచ్ఛగాకర్మవశమునగాకజన్మలనుదేవమనుష్యాదులుత ననాశ్రయించిఉజ్జీవించుటకైవారివారిజాతులలో, ఆకారములలో, తనభక్తులనురక్షించుటకు, దుష్టులనుశిక్షించుటకు, ధర్మసంస్థాపనమునకుస్వీకరిస్తాడు. "సంభవామిఆత్మమాయయా"(భ.గీ. 4-6) అనికదాభగవద్గీతలోఅనుగ్రహించేడుఆయన. తనసంకల్పముచేజన్మనందగలవాడుఆయనమాత్రమే, మిగిలినజీవాత్మలుతమసంకల్పముచేజన్మించలేరు.

తరువాతమంత్రములోసర్వజ్ఞఃసర్వవిత్అనువిశేషణములుకూడాపరమాత్మకేవర్తిస్తాయి.

నిరుపాధికమైనజ్ఞానాదికల్యాణగుణాలుకలవాడుపరమాత్మయేకదా!

**నేను**: "మనోమయః" అంటేజీవాత్మకాదా!

**మామయ్య**: పరిశుద్ధమైనమనస్సుతోఉపాసనవలనతెలుసుకొనబడువాడుపరమాత్మయే.
ఆఉపాసనఎలాంటిదోఇంతకుముందుమనముచదువుకున్నాము.

వివేకము(జాత్యాశ్రయ, నిమిత్తదూషితముకానిఆహారసేవనము),

విమోకము(భోగవిషయములయందుఆసక్తిలేకుండుట)

అభ్యాసము(సంతతభగద్దివ్యమంగళవిగ్రహపరిశీలనము)

క్రియ(పంచమహాయజ్ఞానుష్ఠానము)

కల్యాణము(సత్య, ఆర్జవ, దయా, దాన, అహింసా, పరద్రవ్యానపేక్షత్వము)

అనవసాదము(మానసికనిరుత్సాహములేకుండుట)

అనుద్ధర్షము(మితిమీరినసంతోషములేకుండుట)

ఇట్టిమనస్సుతోపరమాత్మనుఉపాసనచేయవలెననిదీనికిఅర్థము.
ఈవిషయాలునువ్వుచతుస్సూత్రిచదువుకున్నప్పుడుతెలుసుకున్నావుకనుకఇంకావివరాలలోనికిఇప్పుడువెళ్ళడంలేదు.

**నేను**: ఈజీవాత్మలలోను, సమస్తవిశ్వములోనుఅంతర్యామిగాఆధారభూతుడుగాఉండినియమించేవాడు,
ముక్తికిసాధనమైనవాడుపరమాత్మఅనిచెప్పేరు. కాని,
ముక్తిపొందినతరువాతఆమోక్షస్థితిలోపొందబడేవాడుకూడాఈయనేనా, లేక..

**మామయ్య**: ఆవిషయముతరువాతసూత్రములోవివరిస్తున్నారు.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "ముక్తోపసృప్యవ్యపదేశాత్చ...1-3-2"

అంటే

ముక్త: ముక్తులచేత

ఉపసృప్యవ్యపదేశాత్చ: పొందబడువాడుగచెప్పబడియున్నందునను.

అనగా

ఇంతకుముందుసూత్రములోద్యులోకాదులకుఆధారభూతుడుగాచెప్పబడినవాడుముక్తులచేపొందబడువానిగ (శ్రుతులయందు) చెప్పబడియున్నందునఅతడుపరమాత్మయే.

**నేను**: "ద్యులోకాదులకుఆధారమైనవాడేముక్తులచేతపొందబడువాడు" అనిమీరుచెప్పినమంత్రాలలోస్పష్టమవుతోందా! "యస్మిన్ద్యౌః ...అనుమంత్రములోచేర్చువాడుఅనికదాఉన్నది.

**మామయ్య**: 5వముండకములో "యదాపశ్యఃపశ్యతేరుక్మవర్ణమ్..." అన్నమంత్రములోస్వర్ణవర్ణుడును, సర్వలోకనియామకుడును, సృష్టికర్తయును, బ్రహ్మాండకారణభూతుడునుఅయినపరమాత్మనుఉపాసకుడుసాక్షాత్కరించుకొనుచున్నాడోఅప్పుడుఅతడుపుణ్య, పాపములనుపోగొట్టుకొనిపరమాత్మతోపరమసామ్యమునుపొందుచున్నాడుఅనికదాచెప్పేరు. " ప్రణవోధనుః .." అన్నమంత్రములోకూడా "తన్మయోభవేత్" అనిఆవిషయమేచెప్పేరు. ఇలాగే 6వముండకములో

**"యథానద్యఃస్యందమానాఃసముద్రే**

**అస్తమ్గచ్ఛంతినామరూపేవిహాయ**

**తథావిద్వాన్నామరూపాత్విముక్తః**

**పరాత్పరమ్పురుషమ్ఉపైతిదివ్యమ్"**

అనగానదులుతమతమపేరులనురూపములనువిడచిసముద్రమునందుఎట్లుఏకాకారములైకలసిపోవునోఅట్లేఉపాసకుడుపరాత్పరునిపొందుచున్నాడు".

అనగా

నామ, రూపములనువిడచిఅంటేశరీరసంబంధమునువిడచిసంసారవిముక్తులవడంఅన్నమాట. ధనుస్సు, బాణముఉదాహరణములోబాణములక్ష్యాన్నిచేరినతరువాతఆములుకుమాత్రముఆలక్ష్యముతోకలసియుండి, బాణముపడిపోతుందికదా, అలాగేజీవాత్మ, పరమాత్మనుపొందినప్పుడుఈప్రకృతిసంబంధమైనశరీరమువదలివేయబడుతుందిఅన్నమాట.

**నేను**: తమతమనామ, రూపాలువిడచినదులుసముద్రములోకలవడంఅంటేమరిఆనదీజలాలకుఅస్తిత్వముఉండదా?

**మామయ్య**:

ఆనదులనీళ్ళుభేదముచూపుటకుసాధ్యముకానట్లుఉంటాయనిఅర్థముతప్పఆనీళ్ళునాశనమైపోతాయనికాదు. ఆనీళ్ళుసముద్రములోకలసినప్పుడుఆసముద్రపునీటిపరిమాణములోభేదముంటుందికదా, అంటేఅవినాశనముకానట్లే. అందువలనజీవాత్మపరమాత్మతోపరమసామ్యముపొందుతాడనిఇంతకుముందుఅనుకున్నట్లుఅర్థముచేసుకోవాలితప్ప నాశనముఅయిపోతాడుఅనికాదు.

వాడుఅనిఈవాక్యాలవలనస్పష్టమవుతోంది.

ఇంకముక్తులచేతపొందబడుపరమాత్మయేఅనిమనముఇంతకుముందుఅనేకములైనశ్రుతివాక్యాలలోతెలుసుకున్నాము.

అందువలనఇక్కడ "ద్యులోకాదులకాధారభూతుడుగాచెప్పబడినవాడుకూడాపరమాత్మయేఅన్నవిషయముతెలుస్తోంది.

**నేను**: అంటేఇక్కడ "ఆత్మ" అంటేజీవాత్మగానిప్రకృతికానికాదంటారు.

**మామయ్య**: ఇప్పటిదాకా "ఆత్మ" అంటేపరమాత్మయేఅనిచెప్పేరు. దీనికి "సాధకయుక్తి" అనిఅంటారు.

తరువాతసూత్రములలోఇక్కడ "ఆత్మ" అంటేజీవాత్మకానిప్రకృతికానికాదుఅనినిరూపిస్తారు. దీనిని "బాధకయుక్తి" అనిఅంటారు.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "నానుమానమతచ్ఛబ్దాత్ప్రాణభృత్చ...1-3-3"

అంటే

అతచ్ఛబ్దాత్: ప్రకృతినిగాని,

జీవునిగానితెల్పునట్టిశబ్దమేదియునుఈప్రకరణమునందులేనందున(ఇచటప్రతిపాదింపబడునది)

అనుమానమ్: ప్రకృతియు

ప్రాణభృత్: జీవాత్మయు

న: కాదు

అనగా

ప్రకృతిగాని, జీవాత్మనుగానితెలుపుశబ్దములుఈప్రకరణమునందులేనందునఇచటప్రతిపాదింపబడునదిప్రకృతికాని, జీవాత్మకానికాదు.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: అసలుఈఉపనిషత్తువిషయమే "అక్షరబ్రహ్మము" గురించి. శౌనకుడుఅంగీరసుని "ఏపదార్థమునుతెలిసికొన్నచోఈసమస్తమూతెలిసికొనబడుతుందోదానినితెలుపుము" అనిప్రార్థించడంతోఆ "అక్షరబ్రహ్మము" నుగురించిచెప్పడానికిప్రారంభమవుతుందికదా.

ఇంకప్రస్తుతప్రకరణాలలోఆఅక్షరబ్రహ్మమునుపొందువిధముచెబుతున్నారు. అక్షరబ్రహ్మముఅంటేజీవాత్మకానిప్రకృతికానికాదుఅన్నవిషయముమనముఇంతకుముందు "అదృశ్యత్వాదిగుణకాధికరణము" లోవివరంగాచెప్పుకున్నాము.

ఇక్కడప్రకృతినిగాని, జీవాత్మనుగానిఉద్దేశించిఅదేఅక్షరబ్రహ్మముఅనిచెప్పేశబ్దప్రయోగముగాని, సందర్భముగానిలేవు. అందువలనఇక్కడ "ఆత్మ" అంటేజీవాత్మకానిప్రకృతికానికాదు.

**అమ్మ**: అనుమానముఅంటేఅనుమానప్రమాణముఅనికాదా!

**మామయ్య** :ఇక్కడ "అనుమానశబ్దము" "అనుమీయతఇతిఅనుమానమ్" అనువ్యుత్పత్తినిబట్టిసాంఖ్యస్మృతిలోచెప్పబడే "ప్రధానము" అనగా "ప్రకృతి" యేచెప్పబడుతుంది. అలాకాక "అనుమానప్రమితత్వాత్అనుమానమ్" అనిఅనుమానప్రమాణముచేతెలియబడునదిఅనువ్యుత్పత్తినుండికూడాఅర్థముచేసుకొనవచ్చును.

ఇక్కడ "ప్రమితత్వాత్" అంటే "ప్రమాణముగాస్వీకరించుటవలన" అనిఅర్థము.

< clarification start

ఇక్కడ "అనుమానమ్"  అన్నప్పుడుఅనుమానమురావడంఅసహజంకాదమ్మా, రాకపోవడమేఅసహజము.

"అనుమానమ్" అంటేప్రకృతిఅనిసూత్రభాష్యము

"అనుమానమ్" అంటేఅనుమానప్రమాణముకదా, ప్రకృతిఅనిఎలాగంటాముఅని (అమ్మగారి) ప్రశ్న

"అనుమానమ్" అంటేప్రకృతిఅనిచెప్పడానికిప్రకృతిఅనునదిఅనుమానప్రమాణమువలనతెలుసుకొనబడునది (సాంఖ్యస్మృతిప్రకారము) అనగా "అనుమీయతఇతి" అనుమానించదగినదిఅనగాఊహించదగినదిఅనగాఅనుమానప్రమాణమువలనతెలియబడునదిప్రకృతిఅనిఒకఅర్థము

అనుమానప్రమాణముప్రమాణముగాస్వీకరించుటవలనఅన్నదిమటియొకవ్యుత్పత్తి. ఏతావతాఅనుమానమ్అంటేప్రకృతియేఅని (మామయ్యగారి) సమాధానము.

కొన్నిదర్శనములలోప్రకృతినిప్రధానము,అవ్యక్తము, అనుమానము

మొదలైనపేర్లతోపిలుస్తారు. ఇందులో "అనుమానము" అనిపిలువడానికికారణముఅదిఅనుమానప్రమాణముచేతతెలిసికొనబడుతుందికనుకఅనిచెబుతారు. మనకుకనబడుతున్నప్రకృతితెలుసుకొనుటకుఅనుమానప్రమాణముఎందుకుఅంటేమనముఈప్రకృతిఎలాప్రారంభమయిందో, దానిలోసత్త్వ, రజ,స్తమోగుణాలుఎలాఉన్నాయో, ఈప్రకృతిఎంతఉన్నదో, ఎంతవరకూఉంటుందోమొదలైనవిషయాలనుతెలియుటకుఅనుమానప్రమాణముఅవసరముఅనివారిఅభిప్రాయము.

ఎందుకంటేఆదర్శనములలోప్రకృతినిఈశ్వరునిసృష్టిగాఅంగీకరించరు.

ఈవివరాలుచతుస్సూత్రిలోచెప్పుకున్నాముకనుకమళ్ళీఇక్కడవివరించడంజరగలేదు.

అడియేన్.,

> Clarigfication end

**నేను**: అలాకాకుండాఇక్కడ "ఆత్మ" అనిచెప్పబడినదిజీవాత్మ, పరమాత్మకూడాఅనుకుంటే.

**మామయ్య**: కుదరదు. ఎందుకంటేరెండుపక్షులుఅనిజీవాత్మనూ, పరమాత్మనూవేఋగాచెబుతున్నారుకదా, ఆవిషయమేతరువాతసూత్రములోచెబుతున్నారు.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

మామయ్య:

## "భేదవ్యపదేశాత్చ....1-3-4"

అంటే

భేద: భేదమును

వ్యపదేశాత్చ: చెప్పియుండుటవలనకూడ (అక్షరబ్రహ్మముజీవుడుకాడు)

అనగా

భేదమునుచెప్పుటచేతకూడాఇక్కడచెప్పబడినఅక్షరబ్రహ్మముజీవుడుకాదు.

**అమ్మ**: వివరించండిమామయ్య!

**మామయ్య**:

"ద్వాసుపర్ణాసయుజాసఖాయా" అనిరెండుపక్షులుఅనగాజీవాత్మ, పరమాత్మఒకేశరీరములోఉన్నట్లుచెప్పి, అందులోఒకరికికర్మఫలములువర్తిస్తాయి, వేరొకరికివర్తించకసతతమూప్రకాశిస్తూఉంటుందిఅనివాటిభేదమునుచెప్పి, అందులో "పురుషఃశోచతిఅన్యమ్ఈశమ్" అనిజీవాత్మదుఃఖించుచుండును, వానికంటెభిన్నుడైనవాడుఈశ్వరుడు, ఎప్పుడుజీవుడుతనకంటెవేరయినవాడును, ప్రేమింపబడువాడునగుజగన్నియమనరూపుడునుఅగుఆపరమాత్మమహిమనుకనుగొనునోఅప్పుడుజీవుడుతనదుఃఖములనుపోయినవాడుఅవుతాడుఅనిస్పష్టంగావారిరువురిభేదాన్నిచెబుతున్నారుకదాఆమంత్రాలలో.

ముండకోపనిషత్లోనేకాకఈమంత్రాలు"శ్వేతాశ్వతరఉపనిషత్" లోకూడాఉన్నాయనిచెప్పుకున్నాముకదా.
అందువలనజీవ, అక్షరబ్రహ్మములభేదముస్పష్టమవుతోందిఈమంత్రములలో.

అంతేకాకఈప్రకరణవిషయమునుబట్టికూడాఅలాగేతెలుస్తోందిఅనీచెబుతున్నారుతరువాతసూత్రములో.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "ప్రకరణాత్...1-3-5"

అంటే

ప్రకరణాత్: ప్రకరణముబట్టియు (అట్లేతెలియుచున్నది)

అనగా

ప్రకరణమునుబట్టికూడఇక్కడచెప్పబడునదిపరమాత్మయేఅనితెలుస్తోంది.

ఇంతకుముందు "అదృశ్యత్వాదిగుణకాధికరణము"
నందుఈఉపనిషద్వాక్యములలోచెప్పబడుతున్నవాడుపరమాత్మయేఅన్నవిషయముస్థాపించడముఅయినది.
ఎందుకంటేఈసందర్భములోఅదృశ్యత్వాదిగుణములున్నవానిగాచెప్పబడుతున్నవాడు,
ప్రకృతిజీవులకంటేభిన్నుడిగాచెప్పబడినవాడుఅయినపరమాత్మయేఅనిమనముచెప్పుకున్నాము.
కానిమఱికొన్నిమంత్రాలలోనాడులతోసంబంధించియుండుట, మనఃప్రాణములకుఆధారమగుట,
బహువిధములుగాజన్మమెత్తుటమొదలైనవిషయాలుప్రస్తావనకువచ్చినప్పుడుమనకుసంశయముకలిగినా,
ఈమొత్తముఉపనిషద్విషయముపరమాత్మగురించేకనుకఇక్కడచెప్పబడుతున్నదిపరమాత్మయేఅనిఅర్థముచేసికొనిఅన్వయించుకోవాలిఅనిచెబుతోందిఈసూత్రము.

మఱియొకవిషయము. "ద్వాసుపర్ణా..." అనుమంత్రములోజీవునికర్మబద్ధునిగా,
కర్మఫలమునుభుజిస్తూదుఃఖించుచున్నవానిగావర్ణించి, ఱెండవపక్షిఅట్లుభుజింపకయున్నట్లుచెప్పబడినదికదా!
అందువలనకూడాఇక్కడచెప్పబడినదిపరమాత్మయేఅంటున్నారుతరువాతసూత్రములో.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "స్థిత్యదనాభ్యాఞ్చ.....1-3-6"

అంటే

స్థిత్యదనాభ్యామ్: ఉనికియును, భక్షణమునుచెప్పియుండుటచేత

అనగా

ఇక్కడచెప్పబడినవాడుకర్మఫలములుభుజింపనితటస్థునిగాను, జీవునికర్మఫలభోక్తగానుఆ "ద్వాసుపర్ణా..." అనుమంత్రములోవర్ణించియుండుటచేతఆతడుపరమాత్మయే.

ఈమంత్రములోఆపక్షులురెండూఒకేవృక్షమున (శరీరమున) ఎప్పుడూకలసిఉంటాయని, వాటిలోఒకటికర్మఫలములనుఅనుభవిస్తూ, దుఃఖిస్తూండగా, రెండవదిఅట్లుభుజింపకప్రకాశిస్తూఉంటుందనీ, వారిలోఅలాకర్మఫలములనుఅనుభవింపకప్రకాశించువాడేసర్వజ్ఞుడును, అమృతత్వముఅనగామోక్షముకలుగచేయువాడు, ద్యుభ్వాదిలోకములకుఆధారభూతుడు, అన్నిటిలోఅంతర్యామిగానుండివాడునుఅయినపరమాత్మయేఅనికదాఈవాక్యాలకుఅర్థము. అందువలనఇక్కడద్యుభ్వాదిలోకాలకుఆధారభూతుడుగచెప్పబడినదిపరమాత్మఅనుటకుఏసంశయమునకుఅవకాశము లేదు.

దీనితోద్యుభ్వాధికరణముపూర్తిఅయినది. తరువాతిఅధికరణముమరొకసారిచూద్దాము.

**అమ్మ**: అలాగేమామయ్యా!

అందరూ: యోనిత్యమచ్యుతపదాంబుజ...

---

## 2.భూమాధికరణము:

**మామయ్య:** రండమ్మా! ఈరోజుకొంచెంవేగంవచ్చినట్లున్నారు?

**అమ్మ**: అవునుమామయ్యా, అలాగయితేకొంచెంతీరికగాచెప్పించుకోవచ్చని,

మామయ్య: మంచిపనిచేసేరు.

నాన్నగారు: ఈరోజుచెప్పుకొనవలసినది "భూమాధికరణము" కదా! దీనిలోఎన్నిసూత్రాలున్నాయి.

**మామయ్య:** రెండుసూత్రాలు. ఈసూత్రాలు "ఛాందోగ్యోపనిషత్" లో "భూమవిద్య" అనేసందర్భములోవచ్చినఉపనిషత్వాక్యాలగురించిచెబుతాయి.

**అమ్మ:** ఆఉపనిషత్లోవివరాలుకూడాకొంచెంచెప్పండిమామయ్యా! తరువాతసూత్రభాష్యముచెప్పుకోవచ్చు.

**మామయ్య:** అలాగేనమ్మా,

మనముఇంతకుముందుఛాందోగ్యోపనిషత్గురించిదానిలోచెప్పబడినబ్రహ్మవిద్యలగురించికొంతవరకూచూసేముకదా, ఇప్పుడుఈ "భూమవిద్య" గురించికూడాచూద్దాము.

ఈభూమవిద్యఛాందోగ్యోపనిషత్లోసప్తమఅధ్యాయములోవస్తుంది. ఇదినారద, సనత్కుమారులసంవాదము. దీనిలోనారదుడుసనత్కుమారునివద్దకువచ్చి

**"అధీహిభగవఇతిహోపససాదసనత్కుమారమ్నారదస్త**

**హోవాచయద్వేత్థతేనమోపసీద**

**తతస్తఊర్ధ్వమ్వక్ష్యామిఇతి**

**సహోవాచ**

నారదుడుసనత్కుమారునిఆశ్రయించి"స్వామీనాకుఉపదేశముచేయుము" అనిప్రార్థించేడు.

అప్పుడుసనత్కుమారుడు "నీకుతెలిసినదిఏదియోచెప్పుము. అప్పుడునేనుఆతరువాతవిషయముచెబుతాను" అనిచెప్పేడు.

అప్పుడునారదుడు

"ఋగ్వేదమ్భగవఃఅధ్యేమి

యజుర్వేదమ్సామవేదమ్,

ఆథర్వణమ్చతుర్థమ్ఇతిహాసపురాణమ్పంచమమ్వేదానామ్వేదమ్పిత్ర్యరాశిమ్దైవమ్నిధిమ్వాకోవాక్యమేకాయనమ్దేవవిద్యామ్బ్రహ్మవిద్యామ్భూతవిద్యామ్క్షత్రవిద్యామ్నక్షత్రవిద్యామ్సర్పదేవజనవిద్యామ్ఏతత్భగవఃఅధ్యేమి....."

**నేను:** నారదుడుఅన్నిశాస్త్రాలూతెలిసినవాడుకదా, వ్యాస, వాల్మీకులకుఉపదేశించినవాడు, ఆయనవెళ్ళిసనత్కుమారుడినిఎందుకుఅడిగేడో!

**మామయ్య:** నారదునికిఅన్నీతెలిసినా "బోధయంతపరస్పరమ్" అనిఅన్నట్లుగామఱియొకమహానుభావునివద్దతెలుసుకొనకోరడంవిశేషములేదు. అందువలననేకదామనలాంటివాళ్ళకుఅలాంటిగొప్పవిషయాలుతెలిసేది.

ఇంకఆనారదుడుచెప్పేడుట,

"స్వామీ, నేనుఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, పురాణములు, ఇతిహాసములు, వ్యాకరణము, యజ్ఞవిధులు, గణితశాస్త్రము, కాలజ్ఞానము, తర్కము, న్యాయము, బ్రహ్మవిద్య, భూతవిద్యలు, దేవవిద్యలు, యుద్ధవిద్యలు, నక్షత్రవిద్య, సర్పాదివిద్యలు, కళలుఇవిఅన్నియూనేర్చుకున్నాను, కానినేనుఆవిద్యలయందుపదములుమాత్రమేనేర్చుకున్నానుకానిమీవంటివారుశోకమునకుఅతీతముగానుండెదరు. కనుకనాకుకూడాఅటులనేశోకమునకుఅతీతమైనస్థితికలుగునట్లుసహాయముచేయుడు" అనిప్రార్థించేడుట.

ఉపనిషత్మంత్రాలుఅన్నీచెప్పడానికిజాప్యముఅవుతుందికనుకవాటితాత్పర్యముమాత్రమూచెబుతాను. అవసరమైనప్పుడుఉపనిషన్మంత్రాలనుకూడాచూద్దాము.

అప్పుడుసనత్కుమారుడు "నీవుపేర్లుమాత్రమేతెలుసుకున్నావు. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, పురాణములు, ఇతిహాసములు, వ్యాకరణము, యజ్ఞవిధులు, గణితశాస్త్రము, కాలజ్ఞానము, తర్కము, న్యాయము, బ్రహ్మవిద్య, భూతవిద్యలు, దేవవిద్యలు, యుద్ధవిద్యలు, నక్షత్రవిద్య, సర్పాదివిద్యలు, కళలు ...ఈనామములనుధ్యానింపుము. ఎవరుఆనామాన్ని "పరబ్రహ్మము" గాధ్యానిస్తారోవారుఆనామముఎంతవరకూప్రయాణించగలదోఅంతవరకూచేరగలరు" అనిచెప్పేడు.

అప్పుడునారదుడు "ఈనామాలకంటేగొప్పదిఏమయినాఉన్నదా" అనిప్రశ్నించేడు.

అంతసనత్కుమారుడు "తప్పకనామముకంటేగొప్పదియున్నది" అనిపలికేడు.

అంతటనారదుడు "దయచేసిదానినినాకుతెలపండి" అనిప్రార్థించేడు

అంతటసనత్కుమారుడు "వాక్కు" నామముకంటెగొప్పదిఅనిపలికేడు.

**నేను:** ఎందుకని

**మామయ్య:** వాక్కువలననేఋక్, యజు, సామ, అథర్వవేదములును, ఇతిహాసపురాణములును, వ్యాకరణము, తర్కము, న్యాయము, బ్రహ్మవిద్యలు, యుద్ధవిద్యలు, నక్షత్రవిద్యలు, సర్పాదివిద్యలు, కళలు, స్వర్గాదిలోకములు, పంచభూతములు, దేవ, తిర్యక్, మనుష్య, స్థావరములు, సత్యము,అసత్యము, పథ్యము, అపథ్యము, సుఖము, దుఃఖము ...ఇలాఎన్నోవిషయాలుతెలుసుకునేందుకుసాధితమవుతుంది. కనుకవాక్కుపైధ్యానముచేసినవారువాక్కులుచేరగలవిషయములనులభింపచేసుకొనగలరు" అనిచెప్పేడుసనత్కుమారుడు.

అప్పుడునారదుడుఈవాక్కుకంటేగొప్పదిఏమయినాఉన్నదాఅనిఅడిగేడు

సనత్కుమారుడు "మనస్సు" వాక్కుకంటేగొప్పదిఅనిచెప్పేడు.

నారదుడు "అయితేదానిగురించిచెప్పుమ"నిఅడిగేడు.

సనత్కుమారుడు "మనస్సుపనిచేయకపోతేవాక్కుఉండదు, మనందేనినీసేర్చుకోవడంకూడాసాధ్యపడదు. మనస్సేవాక్కునునియంత్రణచేస్తుంది, మనమనస్సుకుతోచినదేకదావాగ్రూపములోవచ్చేది.

మనముఏదయినాపనిచేయడానికయినామనస్సేకారణము. కనుకమనస్సుగూర్చిధ్యానముచేయుము, అట్లుచేయువాడుమనస్సుచేరువరకుచేరగలడుఅనిచెప్పేడు.

అప్పుడునారదుడు "ఆమనస్సుకంటేగొప్పదేమైనాఉన్నదా" అనిఅడిగేడు.

సనత్కుమారుడు "సంకల్పము" మనస్సుకన్నగొప్పది. సంకల్పాన్ని అనుసరించేమనస్సుపనిచేస్తుంది. చిన్నపిల్లవాడుకూడాసంకల్పములేకపోతేపాలయినాత్రాగడు, పలుకయినాపలుకడు. కనుకసంకల్పముపైధ్యానముచేయుము. అట్లుచేసినవారుసంకల్పముచేరుమేరకుచేరగలరుఅనిచెప్పేడు.

అంతటనారదుడు "ఈసంకల్పముకంటేగొప్పదేమైనాఉన్నదా" అనిఅడిగేడు.

అప్పుడుసనత్కుమారుడు "చిత్తముసంకల్పముకన్నగొప్పది, చిత్తమువలనమనమువిషయములనుజ్ఞప్తిలోఉంచుకోవడం, ప్రవర్తించడంజరుగుతుంది, కనుకఈచిత్తముపైధ్యానముచేయుము, అట్లుచేసినవారుఆచిత్తముచేరువరకుచేరగలరు" అనిచెప్పేడు.

అంతటనారదుడుఆచిత్తముకంటేగొప్పదిఏమయినాఉన్నదాఅనిఅడిగేడు.

అప్పుడుసనత్కుమారుడు "ధ్యానము" చిత్తముకన్నగొప్పది. చిత్తాన్నినియంత్రించేది, చిత్తమువిధినిర్వహణమునకుఉపకరించేదీధ్యానము, కనుకధ్యానమునుధ్యానించుము. ఎవరుధ్యానమునందుధ్యానిస్తారోవారుఆధ్యానముచేరువరకుచేరగలరు" అనిచెప్పేడు.

నారదుడు "ఆధ్యానముకన్నగొప్పదిఏమయినాఉన్నదా" అనిఅడిగేడు.

సనత్కుమారుడు "విజ్ఞానము" ధ్యానముకన్నగొప్పది. ఎవరు, ఎప్పుడు, దేనిపై, ఎలాధ్యానించాలోతెలిసేదివిజ్ఞానమువలన. ఎవరువిజ్ఞానముపైధ్యానముచేస్తారోవారువిజ్ఞానముచేరువరకుచేరగలరు" అనిచెప్పేడు.

నారదుడుఆవిజ్ఞానముకన్నగొప్పదిఏదిఅనిప్రశ్నించేడు!

సనత్కుమారుడు "బలము" విజ్ఞానముకంటెగొప్పది. ఎందుకంటేక్రియాశీలతలేనివిజ్ఞానమునిరుపయోగము, అందుకోసంబలముకావాలి. ఆబలముపైధ్యానముచేయుము. అట్లుచేసినవారుఆబలముచేరువరకుచేరగలరుఅనిచెప్పేడు.

ఆబలముకన్నగొప్పదిఏదిఅనినారదుడుఅడిగేడు.

సనత్కుమారుడుఆబలముకావాలంటే "అన్నము" (ఆహారము) అవసరము. అందువలనఅన్నముపైధ్యానించుము. అట్లుధ్యానించువారుఅన్నముచేరువరకుచేరగలరుఅనిచెప్పేడు.

నారదుడుఆఅన్నముకన్నగొప్పదిఏదిఅనిప్రశ్నించేడు.

సనత్కుమారుడు "జలము" అన్నముకంటెగొప్పది, జలములులేకజీవనముండలేదు. కనుకఆజలమునుధ్యానించుము. అట్లుధ్యానించినవారుఆజలముచేరువరకుచేరగలరుఅనిపలికేడు.

నారదుడుఆజలముకంటెగొప్పదిఏదిఅనిఅడిగేడు.

సనత్కుమారుడు "తేజస్సు" జలముకంటెగొప్పది. ఆతేజస్సువలననేమనకునీరులభించును(సూర్యతేజస్సువలనవర్షములుకలుగునుకదా), కనుకతేజస్సునుధ్యానించుము. అట్లుతేజస్సునుధ్యానించువారుఆతేజస్సుచేరువరకుచేరగలరుఅనిచెప్పేడు.

నారదుడుఆతేజస్సుకంటెఏదిగొప్పదిఅనిఅడిగేడు.

సనత్కుమారుడు "ఆకాశము" తేజస్సుకన్నగొప్పది. తేజఃపదార్థములైనసూర్య, చంద్ర,నక్షత్ర, విద్యుదాదులస్థానము, ఆధారముఆకాశము. కనుకఆకాశమునుధ్యానించుము. ఆఆకాశముధ్యానించువారుఆఆకాశముచేరువరకుచేరగలరుఅనిపలికేడు

నారదుడుఆఆకాశముకన్నగొప్పదిఏదిఅనిఅడిగేడు.

సనత్కుమారుడు "స్మర" అనగాచేతనాపూర్వకమైనస్మృతిఆకాశముకన్నగొప్పది" అనిచెప్పేడు.

నారదుడు "అంతకంటెగొప్పదిఏది " అనిఅడిగేడు.

సనత్కుమారుడు "ఆశ" అంతకంటెగొప్పదిఅనిచెప్పేడు.

నారదుడుదానికంటెగొప్పదిఏదిఅనిఅడిగేడు.

సనత్కుమారుడు "ప్రాణము" ఆశకంటెగొప్పదిఅనిబదులిచ్చేడు.

ప్రాణములేనివారినివారుతల్లి, తండ్రులైనాఒకకర్రతోనిప్పులోతోసేస్తాముకదా!

కానిఈప్రాణమునుతెలిసికొని, ధ్యానించి, గ్రహించినట్టి "అతివాది" గొప్పవారు.

ఈవిషయమునువినినారదుడుఅట్టి "అతివాది" నేనుకాగోరుదును. అదిఎట్లుఅనిప్రశ్నించెను.

సనత్కుమారుడు "అందులకుసత్యముతెలిసికొనవలెను." అనిపలికెను

**"సయదిపితరమ్వామాతరమ్వాభ్రాతరమ్వాస్వసారమ్వాచార్యమ్వాబ్రాహ్మణమ్వాకించిత్భృశమివప్రత్యాహ**

**ధిక్త్వాస్త్వి అత్యేవైనమాహుఃపితృహావైత్వమసిభ్రాతృహావైత్వమసిస్వసృహావైత్వమస్యచార్యహా**

**వైత్వమసిబ్రాహ్మణహావైత్వమసీతి**

**అథయద్యపిఏనానుత్క్రాంతప్రాణాన్శూలేనసమాసమ్**

**వ్యతిషందహేత్నైవైనమ్బ్రూయఃపితృహాసీతినమాతృహాసీతి**

**నభ్రాతృహాసీతినస్వసృహాసీతినాచార్యహాసీతినబ్రాహ్మణహాసీతి**

**ప్రాణోహ్యేవైతానిసర్వాణిభవతిసవాఏషఏవమ్పశ్యన్నేవ**

**మన్వానఏవమ్విజానన్అతివాదీభవతితమ**

**చేత్బ్రూయుఃఅతివాద్యసీత్అతివాద్యస్మీతిబ్రూయాత్నాపహనువీత**

అనిఆపూర్తిమంత్రము. అంటేఇక్కడప్రాణముపోయినతరువాతతల్లినైనా, తండ్రినైనా, సోదరుడినిఅయినా, సోదరినైనా, ఆచార్యులనైనా, బ్రాహ్మణుడనైనానిప్పులోతోసివేస్తేఆతోసివేసినవాడినిహంతకుడనిఅనముకదా. ఇదిగ్రహించినిశ్చలముగానున్నవాడు "అతివాది" అనిసనత్కుమారుడుచెప్పేడు. నారదుడుతాను "అతివాది" కావాలంటేఎలాఅనిఅడిగితేదానికి "సత్యము" తెలుసుకోవాలి. అనిసనత్కుమారుడుబదులిచ్చేడన్నమాట.

అప్పుడునారదుడు "ఆసత్యముగురించితెలిసికొనగోరుదును" అనిపలికేడు.

సనత్కుమారుడు

**"యదావైవిజానాత్యథసత్యమ్వదతినావిజానాన్సత్యమ్వదతి**

**విజానన్ఏవసత్యమ్వదతివిజ్ఞానమ్తుఏవవిజిజ్ఞాసతవ్యమ్ఇతి**

**విజ్ఞానమ్భగవఃవిజిజ్ఞాసఇతి"**

అనిసత్యమునుఅర్థముచేసికొనినప్పుడేఅదిసాధ్యము" అనిపలికేడు.

అంతటనారదుడు "ఆసత్యమునుఅర్థముచేసికొనగోరెదను" అనిప్రార్థించేడు.

దానికిస్థిమితమైనమతితోవిచారణావిధానముఅవసరము." అనిచెప్పేడు.

నారదుడు "నేనుదానినితెలుసుకొనగోరెదను" అనిపలికెను.

సనత్కుమారుడు "అందులకుశ్రద్ధఅవసరము. శ్రద్ధలేకున్నఏదయినాఫలించదు" అనిపలికెను.

నారదుడు "ఆశ్రద్ధఅనగాతెలిసికొనగోరుచున్నాను" అనిపలికెను.

సనత్కుమారుడు " నిష్ఠలేకశ్రద్ధకలుగదు. కనుకఅందులకైనిష్ఠఅవసరము" అనిపలికేడు.

నారదుడు "స్వామీ, ఆనిష్ఠగురించితెలిసికొనగోరుదును" అనిపలికేడు.

సనత్కుమారుడు "ఈనిష్ఠతననుతానునియంత్రించుకొనితక్కినక్రియాకలాపాలకుదూరమై,
బాహ్యవిషయములనుండిమనస్సునువెనుకకుమరల్చుకొనియుండుటఅనగా "కృతి" వలనవస్తుంది.
(ఈప్రయత్నాన్నికృతిఅంటారన్నమాట). " అనిపలికేడు.

నారదుడుదీనినినేనెట్లుపొందగలను" అనిఅడిగేడు.

సనత్కుమారుడు "అందుకు "సుఖము" పొందియుండాలి. "సుఖము" లేకున్నఈస్థితిసంభవముకాదు" అనిపలికేడు.

నారదుడు "దానినినేనెట్లుపొందగలను" అనిఅడిగేడు.

సనత్కుమారుడు "సుఖముఅనంతమైనది, గొప్పది, సంపూర్ణమైనది, అందువలననీవుఆ "సంపూర్ణత"
అంటేతెలుసుకోవాలి" అనిఅన్నాడు.

నారదుడు "స్వామీ, దానిగురించితెలియజేయండి. ఆ "సంపూర్ణత" అంటేఏమిటోవివరించండి" అనికోరేడు.

సనత్కుమారుడు

**యత్రనాన్యత్పశ్యతినాన్యత్శృణోతినాన్యత్విజానాతిసభూమా**

**అథయత్రఅన్యత్పశ్యతిఅన్యత్శృణోతిఅన్యత్విజానాతితదల్పమ్యఃవైభూమాతదమృతమ్అథయదల్పమ్తన్మర్త్యమ్సభగవఃక**
**స్మిన్ప్రతిష్ఠితఇతిస్వేమహిమ్నియదివానమహిమ్నీతి**

**గోఅశ్వమిహమహిమేత్యాచక్షతేహస్తిహిరణ్యమ్దాసభార్యమ్**

**క్షేత్రాణిఆయతనానీతినాహమేవమ్**

**బ్రవీమిఇతి**

**హోవాచఅన్యోహయన్యస్మిన్ప్రతిష్ఠితఇతి ||**

ఎక్కడవేఱొక్కటిచూడడం, వినడం, తెలుసుకొనడంలేకుండాఉంటుందోఅదిఅన్నిటికన్నగొప్పదిఅయిన "భూమ".
అట్లుకాకఎక్కడవేఱొకటిచూడడం, వినడం, తెలుసుకొనడంఅవుతుందోఅది "అల్పము".

ఆ "భూమ" అనునదిఅమృతము, అట్లుకాకఏదినాశముకలదోఅదిఅల్పము.

అంతటనారదుడు "ఆభూమఎక్కడప్రతిష్ఠితమైయున్నది" అనిఅడిగెను.

సనత్కుమారుడు "అదితనయొక్కమహిమయందేప్రతిష్ఠితమైయున్నది.
అనగాతనమహిమయేఆధారభూతమైయుండునది. దానికిపేఱొకటిఆధారముకాదు.

ఈవిశ్వమునందుగోవులు, అశ్వములు, గజములు, బంగారము, సేవకులు, పరిచారవర్గము, భవనములు,
అనేకములైనసంపదలు, అందమైనగృహములుమున్నగునవిఆధారముగాభావింతురు. కానిఈ "భూమ"
కుఇవిఏవియునుఆధారముకావు. అదినిరపేక్షమైనది, సర్వస్వతంత్రమైనది.

ఇదియేసమస్తమునకుఆధారభూతమైనది.

ఆధారమగుటవలనఇదిఅన్నిటికీక్రిందనుమాత్రమేఉండదు.

**"సఏవఅధస్తాత్సఉపరిష్టాత్సపశ్చాత్సపురస్తాత్సదక్షిణతఃసఉత్తరతఃసఏవేదసర్వమ్ఇత్యథాతఃఅహంకారాదేశ**

**ఏవాహమ్ఏవఅధస్తాత్అహమ్ఉపరిష్టాత్అహమ్దక్షిణతఃఅహమ్ఉత్తరతఃఅహమ్ఏవేదసర్వమితి।।**

ఆ "భూమ" అధోభాగముననుు, ఊర్ధ్వముననుు, ముందుభాగముననుు, వెనుకభాగముననుు, దక్షిణముననుు,
ఉత్తరముననుఅంతటనూకలదు.

అనగాఈ "అహమ్" అధోభాగముననుు, ఊర్ధ్వభాగముననుు, వెనుకనుు, ముందుభాగముననుు, దక్షిణముననుు,
ఉత్తరముననుఅంతయునుఅయిఉన్నది.

**అథఅతఆత్మాదేశఏవఆత్మైవఅధస్తాత్ఆత్మఉపరిష్టాత్ఆత్మాపశ్చాత్ఆత్మాపురస్తాత్ఆత్మాదక్షిణతఃఆత్మాఉత్తరతఃఆత్మైవేద**

**సర్వమ్ఇతిసవాఏషఏవమ్పశ్యన్నేవమ్మన్వానఏవమ్**

**విజానన్ఆత్మరతిఆత్మక్రీడఆత్మామిథునఆత్మానందఃసస్వరాట్భవతితస్యసర్వేషులోకేషుకామచారఃభవతి**

**అథయఃఅన్యథాతోవిదుఃఅన్యరాజానఃతేక్షయ్యలోకాభవంతి**

**తేషాసర్వేషులోకేషుఅకామచారోభవతి।।**

ఆఆత్మక్రిందనుు, ఊర్ధ్వముననుు, ముందువెనుకలనుు, ఉత్తర, దక్షిణములనుఇట్లుఎల్లెడలయున్నట్లుతెలిసికొనుము.

ఇట్లుతెలిసికొని, తన్మననముచేసి, తద్విజ్ఞానముకలిగినవాడుఆత్మక్రీడను, ఆత్మమైథునమును, ఆత్మానందమునుపొంది
" స్వరాట్" అగును. అతడుసమస్తలోకములయందుతనఇష్టప్రకారముసంచారముచేయగలడు.

ఇట్లుతలంచనివారుపరతంత్రులై, మర్త్యలోకములయందుఅనగాక్షీణించులోకములయందుండెదరు.
వారుతక్కినలోకములయందుతమఇష్టప్రకారముసంచారముచేయలేరు.

**తస్యహవాఏతస్యైవమ్పశ్యతఏవమ్మన్వానస్యైవమ్విజానత**

**ఆత్మతఃప్రాణఆత్మతఆశాత్మతఃస్మరఆత్మతఆకాశఆత్మతఃతేజఆత్మతఆపఆత్మత**

**ఆవిర్భావతిరోభావఆత్మతఃఅన్నమ్ఆత్మతఃబలమాత్మతః**

**విజ్ఞానమాత్మతఃధ్యానమాత్మతఃచిత్తమాత్మతః**

**సంకల్పఆత్మతఃమనఆత్మతఃవాగాత్మతఃనామమ్ఆత్మతఃమంత్రా**

**ఆత్మతఃకర్మణిఆత్మతఏవేదసర్వమితి।।**

అట్టివానికిసమస్తమూతనకుతానుగాచూడబడుతుంది, మననముచేయబడుతుంది, తెలియబడుతుంది. ఆత్మనుండియేప్రాణమును, ఆత్మనుండియేఆశయును, ఆత్మనుండియేస్మరయును, ఆత్మనుండియేఆకాశమును, ఆత్మనుండియేతేజస్సును, ఆత్మనుండియేజలమును, ఆత్మనుండియేఅన్నమును, ఆత్మనుండియేబలమును, ఆత్మనుండియేవిజ్ఞానమును, ఆత్మనుండియేధ్యానమును, ఆత్మనుండియేచిత్తమును, ఆత్మనుండియేసంకల్పమును, ఆత్మనుండియేమనస్సును, ఆత్మనుండియేవాక్కుయు, ఆత్మనుండియేనామమును, ఆత్మనుండియేమంత్రమును, ఆత్మనుండియేకర్మమునుఆవిర్భావ, తిరోభావములుసంభవించును. ఆత్మనుండియేసమస్తమూఅనితెలియునది.

**"తదేషశ్లోకఃనపశ్యఃమృత్యుమ్పశ్యతినరోగమ్నోతదుఃఖతా**

**సర్వాహపశ్యఃపశ్యతిసర్వమాప్నోతిసర్వశాఇతి**

**సఏకధాభవతి, త్రిధాభవతిపంచధా**

**సప్తధానవధాచైవపునఃచఏకాదశఃస్మృతః**

**శతమ్చదశచఏకశ్చసహస్రణిచ**

**వింశతిఃఆహారశుద్ధౌసత్త్వశుద్ధౌధృవాస్మృతిః**

**స్మృతిలంభేసర్వగ్రంధీనామ్విప్రమోక్షఃతస్మై**

**మృదితకషాయాయతమసఃపారమ్దర్శయతి**

**భగవాన్సనత్కుమారఃతస్కందఇతిఆచక్షతే తస్కందఇతిఆచక్షతే।।**

ఈవిధంగాఈ "భూమవిద్య" మంత్రములఉపసంహారముచెప్పబడుచున్నది.

అట్టివాడు (భౌతిక, దైవిక, ఆత్మసంబంధములైన) బాధలనులేకయుండిమరణము, రోగము, దుఃఖముమొదలైనవాటికిదూరమైసమస్తవస్తుజ్ఞానముకల్గిసదాసర్వమునుపొందును.

అతడుఒక్కడై, ముగ్గురై, ఐదుగురై, ఏడుగురై, తొమ్మిదిమందియైపదనొకండుగానయి, నూర్గురై, అంతకుపదింతలై, సహస్రములై, అంతకుఇఱువదిరెట్లయియుండగలడు.

(ఇంద్రియగ్రాహ్యమైన) ఆహారముయొక్కశుద్ధివలనసత్త్వశుద్ధికల్గును.
సత్త్వశుద్ధిఅనగారజస్తమోగుణదూరమైసత్త్వమయమైనమనస్సుకల్గిసత్త్వబద్ధమైనఆలోచనలుకల్గియుండుట.
అట్టిసత్త్వశుద్ధివలన "ధృవాస్మృతి"
అనగామనముఇంతకుముందుఅనుకొనినట్లుతైలధారవలెనిరంతరాయమైనధ్యానస్థితిసంభవించును. అట్టిస్థితివలన "భిద్యతేహృదయగ్రంధిః" అనినట్లుసర్వగ్రంధులనుండిఅనగాముడులునుతెగివడి, విషయ, రాగవిరక్తుడైనవాడుఈతమోమయమైనప్రకృతినుండిబయల్వెడలిముక్తాత్ముడగును.

మహిమాన్వితుడైనసనత్కుమారుడునారదునికిఈవిధముగాఅమృతోపమానమగువాక్కులనునారదునికిఉపదేశించెను.

**నేను:** కొంచెంఅర్ధమయీ, అర్ధమవనట్లుఉన్నదిమామయ్యా! ఈఉపనిషద్భాగముసంగ్రహముగాఒకసారిచెబితే, మూలముఅక్కరలేదు, తాత్పర్యముమాత్రముసంగ్రహముగాచెబితేమఱికొంచెంఅర్ధమవుతుందేమో.

**మామయ్య:** ఎక్కడనీకుఅర్ధముకాలేదు

**నేను:** నారదుడుసనత్కుమారుడిని "దుఃఖాన్ని" దాటేఉపాయముచెప్పుమనికదాఅడిగేడు.

**మామయ్య:** అవును, " శోకస్యపారమ్తారయత్వితి" అనిశోకాన్నిదాటడమెలాగోచెప్పుమనిఅడిగేడు.

**నేను:** దానికిసనత్కుమారుడు
"నీకేమిటితెలియునోముందుచెప్పుఅనిఅడిగిఆతరువాతఒకదానితరువాతఒకటిగొప్పదిఅనిచెప్పుకుంటూవచ్చిమొత్తంకలగుండుపరచేప్రయత్నముచేసినట్లనిపిస్తోంది, తిన్నగాసమాధానముచెప్పకుండా.
చివరకుఆసమాధానముమాఅమ్మచెప్పినట్లు "సాపాటుసమంగాచేయాలి" అనిచెప్పినట్లుమాత్రముఅర్ధమయింది.
అంతేనా!

**మామయ్య:** "బ్రహ్మవిద్య" అంటేఅంతసులభంగాతీసిపారేయకూడదు.
నారదుడుసనత్కుమారుడినిఉపదేశించమన్నప్పుడు, నీకుఏమితెలియునోముందుచెప్పుమన్నాడు.
మంచిఆచార్యునిలక్షణమిది. శిష్యునిస్థితి, గతులు, లక్ష్యము, గమ్యముతెలియకుండాతనకుతెలిసినదంతాచెప్పడంపద్ధతికాదు.

అప్పుడునారదుడుతనకుతెలిసినవిద్యలన్నీవల్లెవేసేడు. వీటిలో, నువ్వుగ్రహించేఉంటావు, ఆధ్యాత్మిక, ఆముష్మికవిద్యలేకాక, లౌకికవ్యవహారాలకుకావలసినకళలూ, శస్త్రవిద్యలూ, గణిత, తర్క,

మీమాంసాదిశాస్త్రాలూ....అన్నీ ఉన్నాయి. వీటినే "విద్య", "అవిద్య" అనిముండకోపనిషత్లోమనముచదువుకున్నాము. అంటేమనశాస్త్రాలలోలేనివిషయములేదన్న మాట.

ఇంకమనమందరమూపోటీపడివిష్ణుసహస్రనామముచదివేసి "విముక్తదుఃఖాఃసుఖినోభవంతు" అనిఎందుకుదుఃఖాలన్నీ పోవడంలేదోఅనిఅనుకుంటాముకదా, అలాగేనారదుడుకీసంశయమువచ్చింది, ఇవన్నీ తెలిసినాదుఃఖముపోవడంలేదు, అసలుదుఃఖముపోవాలంటేఏమిచేయాలిఅని. అందుకేసనత్కుమారుడినిఅడిగేడు.

అప్పుడుసనత్కుమారుడుఊరికేపేర్లుతెలిసినంతమాత్రానఅంటే "శబ్దజ్ఞానము" ఉంటేసరిపోదు, ముందుఆనామాలమీద "ధ్యానము" చేయాలిఅనిచెప్పేడు.
అంటేమీనాన్నా వాళ్ళూపాఠంచెప్పినప్పుడుతెలిసినవిషయాన్ని నీచేతచెప్పించిఅంటేఉదాహరణకుగురుత్వాకర్షణశక్తిగురించిచెప్పాలంటేదానినిర్వచనముముందుచెప్పకుండానీకుతెలిసినపండుక్రిందపడడాన్ని ముందుచెప్పినట్లు, తరువాతఅసలువిషయాన్ని చెప్పినట్లు, ముందుగాతెలిసినవిషయాలనుండిఅంటేనామము, వాక్కుఅంటూప్రారంభించితరువాతసోపానపద్ధతిలోఒక్కొక్కటిక్రమంగాచెబుతూదానిగొప్పదనాన్ని ఉపదేశించేడన్న మాట. లేకపోతేఅసలువిషయముగొప్పదనముతెలియకపోవడమేకాకఅవగాహనకూడాకష్టము.

**నేను:** కానిఇలాప్రాణముదాకాఒకదానికంటేఒకటిగొప్పదిఅనిచెప్పినవాడు,
ప్రాణముతరువాతమఱిఅంతకంటేగొప్పదిఅనిచెప్పకుండా, దానికిదికావాలి,
దీనినితెలుసుకోవాలిఅంటూదారిమార్చేసేడుకదా, అంతేకాక "ప్రాణోహపితాప్రాణోహమాతా" అనిచెప్పడంవలన "ప్రాణము" నకుచైతన్యమున్నట్లుకూడాచెప్పబడినది.
అంతేకాకప్రాణములేకుండినఅట్టివానినిఏట్టిహింసకుగురిచేసినాతప్పుకాదనిచెప్పడంవలనప్రాణముఅంటేఆతరువాతచెప్పబడిన "ఆత్మ" అంటేజీవుడేఅనిఅర్థమవుతోంది.

**అమ్మ:** "ప్రాణము" అంటేప్రాణము, అపానము...అంటూమనముచెప్పుకొనేపంచప్రాణాలలోఒకటికాదా, అలాగయితేఅదీజీవుడూఒకటిఎలాగవుతారు!

**నేను:** అలాకాదమ్మా, చెట్టుకుపంచప్రాణాలుఉండవుకదా, అయినాబ్రతికిఉన్న చెట్టునునరికితేఅదిహింస, ఎండుకట్టెనుగొడ్డలితోకొడితేఅదిహింసకాదుఅనిఅంటాముకదా, అంటేప్రాణముఅంటేజీవముఉండడం, అంటేజీవాత్మ అనినాఉద్దేశ్యము.

అందువలనతరువాతచెప్పబడిన "భూమ" అంటేకూడాఈప్రాణము" అనిచెప్పబడిన "ఆత్మ" అంటే "జీవాత్మ" .అందుకే "ఏషతువాఅతివదతి" అనిఆప్రాణోపాసకునేఅతివాదిగాచెప్పి, "యఃసత్యేనఅతివదతి" అనుచోటసత్యవచనమునుప్రాణోపాసనకుఅంగముగాచెప్పి, సత్యవచనమునకుఅంగిగను, అంతకుముందుచెప్పినప్రాణయాధాత్మ్యజ్ఞానమును "యధావైవిజానాతిఅథసత్యమ్వదతి"

**అథయఇహాత్మానమ్అనువిద్యవ్రజంతిఏతశ్చసత్యాకామాతేషాఃసర్వేషులోకేషుకామచారఃభవతి"**

(ఈదహరాకాశమునుతెలియనివారికి) ఈలోకమునకర్మలచేపొందబడినఫలములుకాని,
పైలోకములయందుపుణ్యములుకానిక్షీణించును(నశించును).
ఇట్లుఈదహరాకాశమునుకానిసత్యమైనకామములనుకానితెలియకమరణించువారుఅకామచారులగుదురు.
అనగాస్వతంత్రముగాఅన్నిలోకములయందునుసంచరించలేనివారుఅగుదురు.

అట్లుకాకదహరాకాశమును,
సత్యమైనకామములనుతెలిసికొనిమరణించినవారుకామచారులుఅనగాఏలోకమునందైననుతాముస్వతంత్రముగాసంచరించగలిగినవారుఅగుదురు.

**మామయ్య**: ఇప్పుడుమనముచెప్పుకున్నది 8 వఅధ్యాయములోప్రథమఖండము.
ప్రస్తుతముఅధికరణానికిమనకుముఖ్యముగాఅవసరమైనవాక్యాలుకూడాఇవే.

**నాన్నగారు**: బాగుంది, హృదయాంతరాళములోనున్నదహరాకాశముగురించిచెప్పి,
శరీరమునకువృద్ధాప్యముగానిమరణముగానిసంభవించినాదీనికినాశనముండదనిదీనిగురించితెలుసుకొనినవారుకామచారులుఅవుతారనిచెప్పేరన్నమాట.
ఇంతకుముందుఅధికరణములోకూడాకామచారులుఅనివచ్చిందిముక్తాత్మలకుగురించిచెప్పినప్పుడు.
ఈఉపనిషదధ్యాయములోమనముతెలుసుకొనవలసినదిఇంతేనా, ఇంకేమయినాఉన్నదా?

**మామయ్య**: ఈఅధ్యాయములోఎన్నోముఖ్యమైనమంత్రాలుఉన్నాయి. కాని,
ఆమంత్రాలన్నీమనముఈఅధికరణమునేర్చుకొనడానికిఅంతఅవసరములేదు.

**అమ్మ**: ఆమిగిలినవివరాలుకూడాకొంచెంక్లుప్తంగాచెప్పగలరామామయ్యా!

**మామయ్య**: మంత్రాలుఅన్నీకాదుకాని, క్లుప్తంగాముఖ్యమైనవిషయాలనుచెప్పుకుందాము.

తరువాతఖండములోఅట్టివాడుసత్యకామత్వాదిగుణాలుఎలాకలిగిఉంటాడో, వానికికావలసినవిఎలాసిద్ధిస్తాయోవివరిస్తారు.

తరువాతఈవిషయముతెలియనివారుమహానిధినితెలియకదానిమీదనేసంచరించువారివలెతమలోనేయున్న ఆదహరాకాశమునుతెలియకభగవత్స్వరూపతిరోధానకరిఅయినమాయచేకప్పబడియున్న వారువారుబ్రహ్మలోకమునుపొందరుఅని చెబుతారు.

(...హిరణ్యనిధిమ్నిహితమక్షేత్రజ్ఞాఉపర్యుపరిసంచరంతఃనవిందేయుః.....ఏతమ్బ్రహ్మలోకమ్నవిందంతిఅనృతేనహిప్రత్యూఢాః).

తరువాతవచ్చేవిషయాలు....

ఇట్లుహృదయమునందలిదహరాకాశముతెలిసినఆత్మఅనుదినమునూగాఢనిద్రావస్థలోస్వర్గలోకప్రాప్తినిపొందితిరిగివచ్చుచుండును. (..తస్మాత్హృదయమ్అహరహర్వాఏవమ్విత్స్వర్గమ్లోకమ్ఏతి).

ఈఆత్మఈశరీరమునుండిలేచిపరంజ్యోతినిచేరితననిజమైనస్వరూపమునుపొందును. దీనినిఆత్మఅనిపిలిచెదరు. ఇదిఅమృతము, అభయము, బ్రహ్మము, దీనికిసత్యముఅనియునామముకలదు.

**(ఏషఆత్మాసంప్రసాదఃఅస్మాత్శరీరాత్సముత్థాయపరమ్జ్యోతిఃఉపసంపద్యస్వేనరూపేణఅభినిష్పద్యతేఏషఆత్మేతిహోవాచఏతదమృతమభయమేతత్బ్రహ్మేతితస్యహవాఏతస్యబ్రహ్మణఃనామసత్యమితి)**

సత్యమ్నందు "సత్", "తి", "యమ్" అనిమూడుఅక్షరములుకలవు. సత్అనగాఅమృతత్వము. తిఅనగామృతత్వము. యమ్అనగావాటినిరెంటినీబంధించిఉంచునది.
దీనినితెలిసినవారుగాఢనిద్రయందుప్రతిదినముస్వర్గమునకువెళ్ళుచుందురు.

**(తానిహవాఏతానిత్రీణిఅక్షరాణిసతీయమితి**

**తత్యత్సత్తత్అమృతమ్అథయత్తితన్మర్త్యమ్అథయత్యమ్తేనఉభేయచ్ఛతియదనేనఉభేయచ్ఛతితస్మాత్యమ్అహరహర్వాఏవమ్విత్స్వర్గమ్లోకమ్ఏతి)**

ఈఆత్మసేతువువలెలోకములనువానిక్షేమమునకైధరించియుండును.
ఈసేతువుఅహోరాత్రములవలనఅధిగమించబడదు, అనగాకాలముచేతనియమితమైనదికాదు. దానికివృద్ధాప్యము, నాశనము, దుఃఖము, సుకృతదుష్కృతములుఉండవు. అన్నిపాపములునుదానినుండినివర్తించబడును.
ఈబ్రహ్మలోకముఅపహతపాప్మత్వముకలది.

**(అథయఆత్మాససేతుఃధృతిరేషామ్లోకానామ్అసంభేదాయనైత.**

**సేతుమ్అహోరాత్రేతరతోనజరానమృత్యుఃనశోకఃనసుకృతమ్నదుష్కృతమ్సర్వేపాప్మానఃఅతఃనివర్తంతేఅపహతపాప్మాహ్యేషబ్రహ్మలోకః)**

ఆబ్రహ్మలోకముబ్రహ్మచర్యమునాచరించుటచేతపొందువారుకామచారులైసమస్తలోకములయందుస్వేచ్ఛగాసంచరించగలవారగుదురు.

**(తద్యఏవైతమ్బ్రహ్మలోకమ్బ్రహ్మచర్యేణఅనువిందంతి**

**తేషామ్ఏవైషబ్రహ్మలోకఃతేషామ్సర్వేషులోకేషుకామచారఃభవతి. )**

అట్టిబ్రహ్మచర్యమేయజ్ఞమును,
ఇష్టమునుఅయితదవలంబనచేతబ్రహ్మనుతెలుసుకొనినవారికిబ్రహ్మలోకముపొందుదురు.

మానవుడుస్వప్నములురాకుండాగాఢముగానిద్రించినప్పుడుఆత్మ (పురీత) నాడియందుచేరియుండును.
అప్పుడుపాపములుదానినిస్పృశించలేవు. అదితేజస్సుతోనిండియుండును.

**(తద్యత్రైతత్సుప్తఃసమస్తఃసంప్రసన్నఃస్వప్నమ్నవిజానాత్యాసుతదానాడీషుసుప్తఃభవతితమ్నకశ్చనపాప్మాస్పృశతి**

**తేజసాహితదాసంపన్నఃభవతి).**

హృదయముయొక్క 101 నాడులుకలవు.
శిరస్సునందలిమూర్ధన్యనాడినుండిప్రాణోత్క్రమణముజరిగినయెడలఅమృతత్వముపొందబడును.
తక్కిననాడులుప్రాణోత్క్రమణముజరుగుటకునాళములుగాపనిచేయునుగానిఅమృతత్వమునకుకాదు.

**(..శతమ్చైకాచహృదయస్యనాడ్యఃతాసామ్మూర్ధానమ్అభినిఃసృతైకా**

**తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి**

**విష్వఙ్గన్యాఃఉత్క్రమణేభవంతిఉత్క్రమణేభవంతి...)**

ఆఆత్మఅపహతపాప్మ, విజరః, విమృత్యుః, విశోకః, విజిఘత్సః, అపిపాసః, సత్యకామః,
సత్యసంకల్పఃఅనుగుణాష్టకముకలిగియుండును. అదిఅన్వేషించబడదగినది. తెలుసుకొనబడవలసినది.
అదిసమస్తలోకములను, కామములనుపొందును/ తెలిసియుండును.

**(యఆత్మాఅపహతపాప్మావిజరఃవిమృత్యుఃవిశోకఃవిజిఘత్సఃఅపిపాసఃసత్యకామఃసత్యసంకల్పఃసఃఅన్వేష్టవ్యఃసఃవిజిజ్ఞాసితవ్యఃసఃసర్వాశ్చలోకానాప్నోతి, సర్వాశ్చకామానయస్తమాత్మానమ్అనువిద్యవిజానాతీతిహ**

**విజానాతీతిప్రజాపతిఃఉవాచ)**

ఈసందర్భములోఇంద్రునికీ, విరోచనునికీచెందినఒకఐతిహ్యాన్నిఇక్కడఉట్టంకిస్తున్నారు.

దేవతలప్రతినిధిఅయినఇంద్రుడు, అసురులప్రతినిధిఅయినవిరోచనుడుప్రజాపతివద్దకువెళ్ళి 32
ఏళ్ళుబ్రహ్మచర్యదీక్షతోఉన్నారట. ప్రజాపతివారినిఎందుకుఇలాదీక్షవహించిఉన్నారనిఅడిగేడు.

వారుతాముఆత్మపాపరహితుడుగను, ముదిమిలేనివాడును, నాశరహితుడును, దుఃఖరహితుడును, ఆకలిదప్పులులేనివాడును, అట్టిఆత్మకనుగొనదగినవాడును, ఉపాసింపదగినవాడును, ఎవడట్టిఆత్మనుతెలిసికొనిఉపాసించుచున్నాడోవాడుసమస్తలోకములనుపొందుచున్నాడనియు, వానికోర్కెలుతీరుచున్నవనీవినిఅట్టిఆత్మనుతెలియగోరివచ్చిఆశ్రయించినట్లుచెప్పేరట.

అంతటప్రజాపతి "కంటిలోచూడబడినవాడేఆఆత్మఅనిచెప్పేడు. నీటిలోప్రతిబింబమునుచూచుకొనినఆఆత్మతెలియును" అనగావారుఅట్లుచేసివచ్చేరు. ప్రజాపతి "ఏమిచూచితిరి ?" అనిఅడుగగారోమములు, నఖములుపర్యంతముమొత్తముచూచితిమిఅనివారుచెప్పేరు.

అంతటప్రజాపతిమంచిభూషణములతో, దుస్తులతోఅలంకరించుకొనిమరలనీటియందుప్రతిబింబముచూచుకొనమనిచెప్పేడు. వారునుఅట్లేచేసి, ప్రతిబింబములుకూడమంచిదుస్తులతోమంచిగానున్నవిషయమువిన్నవించేరు. అంతటప్రజాపతిఅదియేఆత్మఅనిచెప్పేడు. వారుసంతుష్టులైవెనుకకువెళ్ళగాప్రజాపతివారికిఆత్మఅనగాఏమియోతెలియలేదు, అట్టివారుచివరకునశించెదరుఅనిపలికెను.

కాని, పిదపఇంద్రుడు "మంచిదుస్తులతోధరించినపుడుమంచిగాకనబడినది, లోపములున్నప్పుడుఅనగాగుడ్డితనము, కుంటితనముయుండినఅట్లేకనబడునుకదా, అట్టిచోఇదిసరికాదు", అనిఆలోచించిమరలప్రజాపతివద్దకుపోయి "నేనుఆత్మగురించిఇంకనుతెలుసుకొనగోరుతున్నాను" అనిపలికెను.

ప్రజాపతిఇంద్రునికిమఱియొక 32 సంవత్సరములుతనవద్దదీక్షవహించియుండుమనిపలికెను. అటుపిమ్మటప్రజాపతి "స్వప్నములోనున్నతస్థితినందియుండువాడుఆత్మ" అనిపలికెను. ఇంద్రుడుఅట్లేఅనిపలికివెనుకకుమరలెను.

కాని, మార్గములోఇంద్రుడు "ఈస్వప్నమునందుశరీరముమరణించినామరణముసంభవించదు, కానిఈస్వప్నావస్థలోకూడదుఃఖము, బాధమొదలగునవితెలియుచుండునుకనుకఇదియుక్తముగాలేదు" అనిఆలోచించిమరలప్రజాపతివద్దకుపోయితనసందేహమునువిన్నవించుకొనెను. అంతటప్రజాపతిమఱియొక 32 వత్సరములుతనవద్దదీక్షవహించియుండవలసినదిగాఇంద్రునిఆదేశించెను.

అటుపిమ్మట, ప్రజాపతి "మనిషిస్వప్నములులేకగాఢముగానిద్రించినప్పుడుఆస్థితిలోఆఆత్మనుఅమృతము, అభయము, బ్రహ్మఅనితెలిసికొంటావు" అనిచెప్పేడు.

ఇంద్రుడుఅట్లేఅనివెనుకకువెడలుతూమార్గములో "గాఢనిద్రలోతననుతానుతెలుసుకొనుటగాని, తక్కినప్రాణులతెలుసుకొనుటకానిజరగనప్పుడుఇదెట్లుభోగ్యమైనదిఅగును" అనిఆలోచించిమరలప్రజాపతివద్దకువచ్చితనసందేహమువిన్నవించుకొనెను.

అంతటప్రజాపతిమఱియొక 5 ఏళ్ళుదీక్షవహించిఇంద్రునితనవద్దయుండుమనెను.
అనగాఇంద్రుడుప్రజాపతివద్దబ్రహ్మచర్యదీక్షతో 101 ఏళ్ళుఉన్నాడన్నమాట. అప్పుడుప్రజాపతి
"ఆత్మశరీరముకంటెవేరయినది, శరీరమునకుసుఖ, దుఃఖములుఉన్ననుఆత్మకుఅవిఉండవు,
రథముఒకజంతువునకుకట్టబడినట్లు, ఈశరీరముకూడకట్టబడియున్నది. శరీరముతోతాదాత్మ్యతలేనప్పుడుఈసుఖ,
దుఃఖములుస్పృశించలేవు.

ఈకనబడుచున్నకన్ను, చెవిమొదలైనవిఅన్నియుకేవలముచూచుటకు,
వినుటకుపనిముట్లుఅనగాసాధనములుమాత్రమే. ఈకన్నుసాధనముగకలవాడుచూచుచున్నవాడుఆత్మ.

ఇట్లుఆత్మనుతెలిసికొనువాడుసమస్తలోకములనుపొందగలవాడై, కామములనుఅనుభవించగలడు.

మనముచీకటినుండిఈప్రకృతిలోనికివచ్చెదము. మరలఇందునుండిచీకటిలోకివెళ్ళిపోయెదము.

అట్లుకాకఅశ్వముతనరోమములధూళివిదల్చుకొనినట్లు
,చంద్రుడురాహువునుండిబయటపడినట్లుఈశరీరమునుండిబయటపడిశాశ్వతమైనబ్రహ్మపురమునుపొందవలెను.
(బ్రహ్మలోకమ్అభిసంభవామిఇతిబ్రహ్మలోకమ్అభిసంభవామీతి).

ఇట్లుఆకాశముఅనిచెప్పబడినదినామ, రూపనిర్వాహకముచేయునది. అదిలోనసుండునది, బ్రహ్మము, అమృతము,
అదియేఆత్మ.

**(ఆకాశఃవైనామనామరూపయోఃనిర్వహితాతేయదంతరాతద్బ్రహ్మతదమృతసఆత్మా)**

ఈవిజ్ఞానమునుచతుర్ముఖబ్రహ్మప్రజాపతికి, ప్రజాపతిమనువునకు, మనువుమానవులకుతెలియచేసేడు.
ఎవరువేదములనుశాస్త్రబద్ధముగాగురువునకుశుశ్రూషచేస్తూమిగిలినసమయములలోఆయనవద్దనేర్చుకొని,
అటుపిమ్మటగృహస్థజీవితమునుశాస్త్రవిహితముగా, శుచిఅయినప్రదేశములలోవేదాధ్యయనముచేస్తూ ,
ఇతరులనుకూడాఉద్ధరిస్తూ, ఇంద్రియనిగ్రహముకలిగి,
ఇతరులనునొప్పించకుండాతీర్థములయందునివసిస్తూజీవితాంతమూధార్మికముగాప్రవర్తించుచున్నారోవారుమరణానంతరముబ్రహ్మలోకమునుపొందుదురు. తిరిగిఈలోకములకురారు. ఈలోకములకుతిరిగిరారు.

**(...తద్దైతత్బ్రహ్మప్రజాపతయేఉవాచప్రజాపతిఃమనవేమనుఃప్రజాభ్యఃఆచార్యకులాత్వేదమ్అధీత్య,
యథావిధానమ్గురోఃకర్మాతిశేషేణఅభిసమావృత్యకుటుంబేశుచౌదేశేస్వాధ్యాయమ్అధీయానఃధర్మికాన్విదధదాత్మనిసర్వేంద్రియాణిసంప్రతిష్ఠాప్యాహిసంసర్వభూతానిఅన్యత్రతీర్థేభ్యఃసఖల్వేవమ్వర్తయన్యావదాయుషమ్బ్రహ్మలోకమ్అభిసంపద్యతే
నచపునరావర్తతేనచపునరావర్తతే)**

**నాన్నగారు**: బావా, నువ్వుక్లుప్తంగాచెప్పడంవలనకాబోలు, కొంతఅర్థమయి, కొంతఅర్థమవనట్లుఉన్నట్లుగాఉన్నది.
ముందుదహరాకాశముగురించితెలుసుకోవాలని, అట్లుతెలుసుకోవడంవలనకామచారులుఅవుతారనిచెప్పేరు.
తరువాతఅట్టివానిలక్షణాలనుచెప్పేరు.
"మనలోనేఉన్న అంతగొప్పదహరాకాశమునుమనముతెలుసుకోలేకపోవడంనిధిమీదకూర్చునిఆనిధినితెలుసుకొనలేకపోయినట్లు" అన్నారు.
అలాతెలుసుకోలేకపోవడానికికారణముభగవత్స్వరూపతిరోధానకారిణిఅయినఈవిచిత్రమైనప్రకృతితత్త్వముఅనిచెప్పేరు.
ఇలాతెలిసినజీవాత్మప్రతిదినముసుషుప్తిఅవస్థలోపరమాత్మనుపొందుతూతిరిగివెనుకకువస్తూంటుందిఅనిచెప్పేరు,
ఆసుషుప్తిస్థితిలోఈప్రకృతిప్రభావముఉండదుకదా.
అట్టిజీవాత్మతనశరీరమువిడిచినతరువాతపరంజ్యోతినిపొందుతుందిఅనిచెప్పేరు.
పరబ్రహ్మచిదచిత్తులనుకలిపిఉంచిసంరక్షిస్తూఉంటుందని "సత్యమ్" అన్నపదానికిఅర్థంచెప్పేరు.
ఇదిసేతువువలెలోకములనుధరించిరక్షిస్తుందనిచెప్పేరు. దానికిసుఖ, దుఃఖాలుగాని, సుకృత,
దుష్కృతాలుకానిఉండవుఅనిచెప్పేరు.
ప్రాణోత్క్రమణముమూర్ధన్యనాడిద్వారాజరిగినప్పుడుజీవాత్మకుఅమృతత్వముసంప్రాప్తించగలదనిచెప్పేరు.

తరువాతప్రజాపతివద్దకుఇంద్రుడు, విరోచనుడుఅమృతత్వమునందుజీవాత్మగురించితెలుసుకొనుటకువెళ్ళినప్పుడు,
ముందుశరీరమేఅట్టిఆత్మఅనీ, తరువాతకలలోకనబడునదేఆత్మఅనీ,
అటుపిమ్మటగాఢనిద్రలోతెలియునదేఆత్మఅనీప్రజాపతిముందుచెప్పిపిదపఇంద్రుడికిఆత్మశరీరముకన్నభిన్నమయినదనిచెబుతూఆవివరాలుప్రజాపతిబోధించేడు.

శరీరమునుండివిడివడిమఱిఈలోకములలోకితిరిగిరాకుండాబ్రహ్మలోకమునుపొందడానికిజీవితాంతమునూగురుశుశ్రూష, వేదాధ్యయనము, ధార్మికజీవనము, ఇంద్రియనిగ్రహము,
సహప్రాణిసంరక్షణమూమొదలైనపనులుచేస్తూఉండాలిఅనిచెప్పేరు.

కానిఇక్కడకూడాఆత్మశబ్దముకొన్నిచోట్లఇబ్బందిపెడుతోంది. ఒకచోటజీవాత్మ,
మరొకచోటపరమాత్మఅనిఅర్థంవస్తున్నట్లున్నది. అదికొంచెంవివరించగలవా?

అంతేకాకచివరిమంత్రముకంటెముందుమంత్రముచూసేవా ...ఆకాశఃవైనామ ...తత్బ్రహ్మతదమృతసఆత్మా"
అంటూఇక్కడఆకాశము, బ్రహ్మ, ఆత్మఒక్కటేఅనికదాచెబుతున్నారు.
మనకుతెలిసినంతమట్టుకుఈమూడింటిలోఒకటిఅచిత్తు, ఱెండవదిఈశ్వరుడు, మూడవదిచిత్తుఅవుతాయికదా.
అంటేపరస్పరభిన్నమైనవి. ఇవిఒకటేఎలాఅవుతాయి?

**మామయ్య**: నువ్వుచెప్పినట్లు " ఆత్మ" పదముఈవాక్యాలలోకొంచెంఇబ్బందిపెట్టడంనిజమే.
మనలాంటిసామాన్యులసంగతిపక్కనబెట్టిశంకరభగవత్పాదులవంటిమహానుభావులకూఈఇబ్బందితప్పలేదు. ఈ "ఆత్మ" పదముకొన్నిచోట్లపరమాత్మను,

మఱికొన్నిచోట్లజీవాత్మనుచెప్పడంవలనఆఱెండూఒక్కటేఅనేకొందరికిఅభిప్రాయంకలిగింది. ఆఅభిప్రాయము
"ఎలాసరికాదు" అన్నవిషయముచాలావిపులంగాజిజ్ఞాసాధికరణములోభగవద్రామానుజులుఉపపాదించేరు.
అందువలనమనముపరమాత్మ, జీవాత్మలభేదాన్ని,
వాటిఅపృథక్సంబంధాన్నిపూర్తిగాజీర్ణించుకోకపోతేమళ్ళీమళ్ళీఈసంశయాలలోపడిపోయేఅవకాశముఉంటుంది.
"ఆత్మశబ్దఃపరమాత్మన్యేవముఖ్యవృత్తః" అనిమనముఇంతకుముందేద్యుభ్వాద్యధికరణములోచదువుకున్నాము.
అందువలనఆత్మఅంటేపరమాత్మఅనేఅర్థముచేసుకోవాలి. కాని,
జీవాత్మపరమాత్మతోఎల్లప్పుడూకలిసేఉండడంవలనసత్యకామ,
సత్యసంకల్పాదిగుణాష్టకముతోనున్నజీవాత్మనుకూడాఆత్మఅనేవ్యవహరిస్తారుకొన్నివాక్యాలలో.
అంతేకాకఅద్వైతసిద్ధాంతపుప్రభావమువలనకాబోలుమనలోచాలామందికిఆత్మఅంటేజీవాత్మయేఅనిఅనుకోవడంసామా
న్యమైపోయినది. కాని, శ్రీభాష్యముఅధ్యయనముచేసినప్పుడుఈవిషయాన్నిమనమనస్సులలోఉంచుకోవాలి.

ఇంకమనమిప్పుడుచెప్పుకున్నవాక్యాలలోచూస్తేమొదట్లో "ఏషఆత్మాఅపహతపాప్మావిజరఃవిమృత్యుః ...
తమేవఉపజీవంతి" అన్నప్పుడుఆత్మఅంటేపరబ్రహ్మమే.
ఈవివరాలుసూత్రభాష్యములోనికివెళ్ళినప్పుడుఇంకాబాగాతెలుస్తుందనుకో. అందువలననే,
"ఇహాత్మానమ్అనువిద్యవ్రజంతి.....కామచారఃభవతి" అని "దానిని" అంటే "పరమాత్మను"
తెలిసికొనిమరణించినవారుఅంటేశరీరమువిడిచిన "జీవాత్మలు" కామచారులుఅగుదురుఅనిచెప్పేరు.

కాని, తరువాతవచ్చినమంత్రాలలోఅంటే "అహరహర్వాఏవమ్...,
"ఏషఆత్మాసంప్రసాదఃఅస్మాత్శరీరాత్సముత్థాయపరమ్జ్యోతిఃఉపసంపద్యస్వేనరూపేణఅభినిష్పద్యతే", ఏషఆత్మేతిహోవాచ
...ఏతస్యబ్రహ్మణఃనామసత్యమ్ఇతి"
అన్నప్పుడుశరీరమునుండిలేచిస్వస్వరూపమునుపొందిఅంటేగుణాష్టకయోగమునుకలిగిజీవాత్మపరంజ్యోతినిచేరడంఅని
అర్థంచేసుకోవాలి. ఆసందర్భములోజీవాత్మఈపాంచభౌతికమైనశరీరమువదలిగుణాష్టకయోగముతోసత్యకామ,
సత్యసంకల్పాదిగుణములనుకలిగియుంటుందికదా. దానినిఆత్మఅనేవ్యవహరిస్తున్నారు.
ఆస్థితిలోభగవద్గీతలోశ్రీకృష్ణభగవానుడు
"ఇదమ్జ్ఞానమ్ఉపాశ్రిత్యమమసాధర్మ్యమాగతాఃసర్గేపినోపజాయంతేప్రలయేనవ్యథంతిచ"
అనివారునాతోసమానమైనధర్మములుకలిగి, జనన, మరణాలులేకుండాఉందురనిచెప్పినట్లు ,
జగత్కారణత్వాదిగుణములుతప్పమిగిలినధర్మములలోపరబ్రహ్మతోజీవాత్మలుసమత్వముకలిగియుంటారుకదా.

నిద్రావస్థకూడాఒకరకమైనప్రళయమేకనుకఆస్థితిలోకూడాజీవాత్మపరమాత్మనుచేరిమరలజాగ్రదవస్థలోతిరిగివస్తుందన్న
విషయముకూడాఆయామంత్రాలలోచెప్పబడినది.

అటుపిమ్మట "సత్యమ్" అన్న పదానికివివరణఇస్తూఅమృతత్వాన్నీ,
మృతత్వాన్ని కలిపియుంచిసంరక్షించునదిఅనిపరబ్రహ్మ గురించిచెప్పేరు. ఈసందర్భములో భగవద్గీతలో 2
వఅధ్యాయములో చెప్పిన "గతాసూన్అగతాసూన్" అనిశరీరాలను,
ఆత్మలనుగురించిశ్రీకృష్ణభగవానుడుచెప్పినవిషయముగుర్తుకుతెచ్చుకో.
చిదచిత్తులనుకలిపియుంచిసంరక్షించునదిపరమాత్మయేకదా!

తరువాతమంత్రాలలో "యఆత్మా ససేతుః.." అనిలోకములనుధరించి,
సంరక్షించునదిఅనిచెప్పినప్పుడుఆత్మ అనిచెప్పబడినదిపరమాత్మయే. జగద్ధారణ,
సంరక్షణాదులుపరమాత్మకేకదాసాధ్యము.

ఈవిషయముతరువాతసూత్రభాష్యములో ఇంకాబాగావివరిస్తారు.

అక్కడచెప్పబడినబ్రహ్మలోకమునకుఅర్థముబ్రహ్మ అనెడులోకముఅనిఅర్థముచేసుకుంటేఆబ్రహ్మచర్యమునుసరించిపర
బ్రహ్మమునుతెలిసికొనిఆయననుపొందినవారుకామచారులవుతారుఅనిచెప్పేరన్న మాట.
బ్రహ్మచర్యముఅంటేవట్టియజ్ఞోపవీతధారణకాదనుకో.
పరబ్రహ్మమునందుచరించడంఅన్న విషయముగురించిఇంతకుముందుకూడాచెప్పుకున్నాము.

తరువాతమంత్రాలలో "యఆత్మా అపహతపాప్మా విజరః ..." అనిచెప్పబడినదికూడాపరమాత్మయే.

దానినిపొందువిధానముతెలుసుకొనడానికేఇంద్రుడు, విరోచనుడుప్రజాపతినిఆశ్రయించేరు.
ప్రజాపతిక్రమంగాజీవునియొక్కజాగ్రత్, స్వప్న, సుషుప్తిఅవస్థలనుముందుఉపదేశించిఇంద్రుడుసంతుష్టుడుకానందున,
తదుపరితురీయావస్థనుఉపదేశించేడు. ఈఅన్ని అవస్థలలోనూకూడాపరమాత్మజీవాత్మతోకలిసేఉన్నా,
శరీరసంబధానుబంధాలుతెలిసియున్నప్పుడుపరమాత్మానుభవముకుదరదు.
శరీరముతోఅనుబంధముపోయినతరువాతపరమాత్మానుభవమునకుఅవకాశముంటుంది.
మానసికంగాశరీరానుబంధమువిడచియుండుఅవస్థతురీయావస్థ.
అటుతరువాతసంపూర్ణముగచంద్రుడురాహువుముఖమునుండిబయల్వెడలినట్లుబయల్వెడలిబ్రహ్మపురమునుపొందిన
ప్పుడేనిరాటంకమైనపరబ్రహ్మానుభవముసాధ్యమవుతుందిఅనిచెప్పేరు. "నోపజనమ్స్మరన్నిదమ్శరీరమ్" అని
"ఆస్థితిలోకర్మ నిమిత్తమగుశరీరమునుఆతడుస్మరింపడు" అనివివరించేరు.

"యథాప్రయోగ్యఆచరణేయుక్తఏవమ్అస్మిన్ఛరీరేప్రాణఃయుక్తః"
అనిఒకజంతువురథమునకుదానినినడుపుటకుకలిసియున్నట్లుఈజీవాత్మ కర్మనిమిత్తమైప్రాణముతోశరీరమునకుకలిపి
ఉంచబడుతాడుఅనిచెప్పేరు.

ఆజంతువురథమునుండివిడివడడంవలనస్వేచ్ఛనందినట్లుజీవాత్మకూడాకర్మనిమిత్తమైనశరీరమునుండివిడివడడమువలనస్వేచ్ఛాచారుడవుతాడన్నమాట.

అయితే, శరీరముతోఉన్నప్పుడుఎలాఉండాలిఅన్నదానినివివరిస్తూ, వేద, శాస్త్రవిహితమైనజీవనము, పరిపూర్ణఇంద్రియనిగ్రహముతోసాగిస్తూసాటిప్రాణులకుఇబ్బందికలుగకుండావాటిపురోగతికితోడ్పడుతూ, సహజీవనముచేస్తూఉన్నవారుబ్రహ్మలోకమునుచేరిమళీఈలోకమునకుతిరిగిరారుఅనిచెప్పేరు. ఈలోకానికిరారుఅంటేరాలేరుఅనికాదు, సత్యసంకల్పాదిగుణాలున్నఆముక్తాత్మలకుఈలోకాలకురావడంఅసాధ్యముకాదు, కానిఈజనన, మరణచక్రమునందుకర్మానుభవానికివారుతిరిగిరారుఅనిఅర్ధము. ఈవిషయమేశ్రీకృష్ణభగవానుడు "సర్గేపినోపజాయంతేప్రలయేనవ్యధంతిచ" అనిచెప్పేడుకదాభగవద్గీతలో.

చివరిమంత్రాలలోభగవద్గీతలో "ఇదమ్వివస్వతేయోగమ్ప్రోక్తవాన్అహమ్అవ్యయమ్.." అంటూపరంపరాగతముగాఈవిజ్ఞానముఒకరిద్వారామరొకరికిసంప్రాప్తించిందిఅనిచెప్పబడినట్లు, ఇక్కడకూడాఈజ్ఞానముపరంపరాగతముగామానవులకుప్రాప్తించినదిఅనిచెప్పేరు.

**నేను**:

ఈపరమాత్మమనహృదయాంతరాళములోఉంటాడుఅంటేపరమాత్మజీవాత్మలోఉంటాడనికదాఇంతకుముందువిజ్ఞానమయకోశము, ఆనందమయకోశముగురించిచదువుకున్నప్పుడుచదువుకున్నాము. జీవుడుకూడాఅక్కడేఉంటాడా.

**మామయ్య**: ఈవివరాలుముందుముందుఇంకావిశదంగాతెలుస్తాయి. కాని, ఇప్పటికి, బృహదారణ్యకోపనిషత్తులోఅంతర్యామిబ్రాహ్మణములోచదువుకున్నట్లు "యఆత్మనితిష్ఠన్ఆత్మనఃఅంతరోయమాత్మానవేద.." అనిపరమాత్మఆజీవాత్మలోఉండినియమిస్తూఆజీవాత్మకుతెలియకుండాదానిలోఉంటాడుకదా. అత్యంతసూక్ష్మాణుపరిమాణుడైనఆజీవాత్మలోనున్నఆపరమాత్మనుధ్యానముచేయడానికిఒకఆలంబనకావాలికదా. తైత్తిరీయఉపనిషత్ఈవిషయాన్నివివరించింది.

**"నారాయణమ్మహాజ్ఞేయమ్విశ్వాత్మానమ్పరాయణమ్**

.........

**యచ్చకించిజ్జగత్సర్వమ్దృశ్యతేశ్రూయతేపివాఅంతర్బహిశ్చతత్సర్వమ్వ్యాప్యనారాయణస్థితః"**

దీనికిక్లుప్తంగాతాత్పర్యము "ఆనారాయణుడుతెలుసుకొనబడవలసినగొప్పవాడు,
విశ్వమునందంతటనుఆత్మగాఉన్నవాడు, ఆవిశ్వమునుఆత్మగాకలిగినవాడు, ఆవిశ్వమునకుగతి,
గమ్యముఅయినవాడు,

.....కనబడెడి, వినబడెడిసమస్తజగత్తునకుబయట, లోపలకూడవ్యాపించియున్నవాడు. "

ఆనారాయణుడుఅంతటాఉంటేమఱిఆయననుధ్యానించడంఎలాఅంటే

**"పద్మకోశప్రతీకాశగ్ంహృదయఞ్చాప్యధోముఖమ్అధోనిష్ట్యావితస్త్యాంతేనాభ్యామ్ఉపరితిష్ఠతి**

**జ్వాలమాలాకులమ్భాతివిశ్వస్యాయతనమ్మహత్**

**సంతతగ్ంశిలాభిస్తులంబత్యాకోశసన్నిభమ్తస్యాంతేసుషిరగ్ంసూక్ష్మన్తస్మిన్సర్వమ్ప్రతిష్ఠితమ్**

**తస్యమధ్యేమహానగ్నిఃవిశ్వార్చిఃవిశ్వతోముఖఃసోగ్రభుగ్విభజన్తిష్ఠన్ఆహారమజరఃకవిఃతిర్యగూర్ధ్వమధశ్శాయీరశ్మయఃతస్య సంతతా**

**సంతాపయతిస్వన్దేహమాపాదతలమస్తకఃతస్యమధ్యేవహ్నిశిఖాఅణీయోర్ధ్వావ్యవస్థితః**

**నీలతోయదమధ్యస్థావిద్యుల్లేఖేవభాస్వరా**

**నీవారశూకవత్తన్వీపీతాభాస్వత్యణూపమా**

**తస్యాశ్శిఖాయామ్మధ్యేపరమాత్మావ్యవస్థితః "** అనిఆపరబ్రహ్మానుధ్యానించడానికిఆయనచిరునామాచెప్పింది.

దీనికిక్లుప్తంగాతాత్పర్యము

"గొంతునుండిజానెడుదూరములోదిగువగా, హృదయమునకుక్రిందభాగమున,
నాభికిపైభాగమునతిరగబడియున్నతామరమొగ్గవలెయుండి, ప్రకాశిస్తూ, ప్రజ్వలిస్తూఉంటుందట.
అదేసమస్తవిశ్వమునకూఆధారమైగొప్పదైఉంటుంది. ఆపద్మకోశమునాడులద్వారాకలపబడిఉంటుంది.
దానికిమధ్యలోసూక్ష్మమైనరంధ్రముంటుంది. ఈసమస్తమూదానియందేప్రతిష్ఠితమైఉంటుంది.

దానిమధ్యలోగొప్పఅగ్నిజ్వాలఅన్నిప్రక్కలకుఅంటేక్రిందకు, పైకిఅంతటాప్రసరిస్తూఉంటుంది.
అదేసమస్తఆహారములనూస్వీకరించిఅంతటాప్రసారముచేస్తుంది. అదిఅజరము, సమస్తజ్ఞానములనుకలది.
దానిజ్వాలలుఅంతటావ్యాపించి, శరీరమునువెచ్చగాఉంచుతుంది. అంటేశరీరముజీవించిఉండడానికిమూలముఅదే.
దానిమధ్యఅణుపరిమాణములోఅగ్నిఉంటుంది. నీలమేఘముమధ్యలోమెఱుపుతీగవలెఅదిప్రకాశిస్తూఉంటుంది.
ధాన్యముమొనవలెఅణుమాత్రమైబంగారమువలెప్రకాశమానమైయున్నఆఅగ్నిశిఖమధ్యపరమాత్మవేంచేసియుంటాడు. "

ఇలాగేకఠోపనిషత్లో "అంగుష్ఠమాత్రఃపురుషోజ్యోతిరివాధూమకః" అనీ ""హృదయేసన్నివిష్టః" అనీఅంగుష్ఠపరిమాణములోఉన్నట్లుగాదర్శించింది. ఈవివరాలుఇంకాతరువాతతెలుసుకుందాముకాని, మనముఇప్పుడుఉపనిషత్తులుపూర్తిగాసేవించడంలేదుకనుక,

ఈవిధంగాహృదయాంతరాళములోవేంచేసియున్నపరమాత్మవిషయమేదహరాకాశముఅంటూఈఛాందోగ్యోపనిషత్మంత్రాల లోచెబుతున్నారనితెలుసుకుంటేఇప్పటికిసరిపోతుంది.

**నేను**: "వచపునరావర్తతేనచపునరావర్తతే" అనిరెండుసార్లుఎందుకు, ఖచ్చితముగావెనుకకురారుఅనినొక్కివక్కాణించడమా!

**మామయ్య**: అంతేకాదు, ఈపదాలుఈఉపనిషత్చివరిపదాలు. శ్రీభాష్యములోకూడాచివరిసూత్రము "అనావృత్తిఃశబ్దాత్అనావృత్తిఃశబ్దాత్" అనిరెండుసార్లువస్తుంది. అంటేఉపనిషత్లోచెప్పబడినట్లుఆముక్తాత్మలువెనుకకురారుఅనియేఅర్థము. ఇలాచివరివాక్యాలురెండుసార్లుచెప్పడంశాస్త్రసంప్రదాయము.

**నాన్నగారు**: పరమాత్మచిరునామాబాగాచెప్పేవుకానీ, నారెండవప్రశ్నకుసమాధానముచెప్పలేదు.

**మామయ్య**: నేనుచెప్పేదేముంది, ఈఅధికరణముభగవద్బాదరాయణులు, రామానుజులూఅందిచ్చినదిఆసంశయముతీర్చడానికే. ఈఅధికరణములోమనముచదువుకొనేదిఅదే.

**అమ్మ**: అయితేచెప్పండిమామయ్యా, ఈఅధికరణములోఎన్నిసూత్రాలున్నాయి.

**మామయ్య**: ఈఅధికరణములో 10 సూత్రాలుఉన్నాయమ్మా.

**నేను**: అమ్మో, అన్నిసూత్రాలే.

**మామయ్య**: భయపడకు. అభయముఅంటూపరమాత్మవిషయముతెలుసుకొనడానికిభయమెందుకు?

**అమ్మ**: మొదటిసూత్రముచెప్పండిమామయ్యా!

**మామయ్య**:

## "దహరఉత్తరేభ్యః...1-3-13"

అంటే

ఉత్తరేభ్యః: ఉత్తరవాక్యములలోఅనగాతరువాతవచ్చెడువాక్యములలోచెప్పబడిన (కారణములచేత)

దహర: దహరశబ్దవాచ్యుడు (పరమాత్మయే)

అనగా

తరువాతవచ్చేవాక్యాలలోచెప్పబడినదానినిబట్టిఇక్కడదహరశబ్దవాచ్యుడుపరమాత్మయే.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: "ఈఉపనిషద్వాక్యాలలో "అథయదిదమస్మిన్బ్రహ్మపురేదహరమ్పుండరీకమ్వేశ్మ

దహరోఽస్మిన్అంతరఆకాశఃతస్మిన్యదంతఃతదన్వేష్టవ్యమ్తద్వావవిజిజ్ఞాసితవ్యమ్"
అన్నప్పుడుదహరాకాశముఅంటేపంచభూతములలోఒకటయినభూతాకాశమా, లేకజీవుడా,
కాకపరమాత్మయాఅనిత్రికోణికసంశయము" కలుగుతుందికదా!

**నేను**: మనకుమామూలుగాఆకాశముఅంటేభూతాకాశమేకదాప్రసిద్ధి. "అన్వేష్టితవ్యమ్"
అంటేఆకాశముకనుగొనవలసినదిఅయినవేరొకదానికిఆధారమనికూడాఅనిపిస్తోంది.

**మామయ్య**: అలాకాదు. ఇక్కడదహరాకాశముఅంటేపరమాత్మయే. తరువాత "ఏషఆత్మాఅపహతపాప్మా ...."
అంటూచెబుతున్నారుకదా, భూతాకాశానికిఈవిశేషణాలుఏవీవర్తించవు.
నిరుపాధికమైనఅపహతపాప్మత్వాదిగుణాలువర్తించేదిపరమాత్మకే. అంతేకాకుండాతరువాతమంత్రాలలో
"అథయఇహాత్మానమ్అనువిద్యవ్రజంతిఏతాంశ్చసత్యాన్కామాన్తేషామ్సర్వేషులోకేషుకామచారోభవతి" అని

"ఎవరుఈఆత్మనుతెలుసుకొనిశరీరమునువదులుతున్నారోఈతనికల్యాణగుణములనుతెలుసుకొనుచున్నారోవారికిసర్వ
లోకములయందుస్వేచ్ఛాసంచారముకలదు" అనువాక్యముమొదలుకొని
"యమ్యామమ్యాయతేసోఽస్యసంకల్పాదేవసముత్తిష్ఠతితేనసంపన్నోమహీయతే" అని
"అతడుదేనినికోరుచున్నాడోఅదిఅతనిసంకల్పమువలననేఆవిర్భవించుచున్నది,
దానితోకూడియున్నవాడైఅతడుగౌరవింపబడుచున్నాడు"
అనువాక్యమువరకునుదహరాకాశమునుపాసించువానికికలుగునదిగాచెప్పబడిననిరుపాధికమైనసత్యకామత్వముమొ
దలైనకల్యాణగుణములుపరమాత్మకేవర్తిస్తాయికనుకఅట్లుచెప్పబడినదహరాకాశముపరమాత్మయేఅనితెలుస్తోంది.

**నేను**: ఆవాక్యాలలోనే "యావాన్వాఅయమాకాశఃతావానేషఃఅంతర్హృదయేఆకాశః" అని
"ఈఆకాశమెంతగొప్పదోహృదయాకాశముఅంతగొప్పది" అనికదాచెప్పేరు.
అంటేఆదహరాకాశముఈకనబడేఆకాశముఅనేకదా!
అంతేకాకహృదయములోఆకాశముఅంటేఅచ్చటఅవకాశాన్నిబట్టిపరిమితమైనపరిమాణముకలదైఉండాలి,

అలాంటప్పుడు "జ్యాయాన్పృథివ్యాజ్యాయానంతరిక్షాత్" అన్నట్లుద్యావా,
పృథివ్యాదులకుఅన్నిటికీఅదిఆధారమవడంసాధ్యముకాదుకదా. శ్రీమద్రామాయణములోయుద్ధకాండము
"గగనమ్గగనాకారమ్సాగరమ్సాగరోపమమ్రామరావణయోర్యుద్ధమ్రామరావణయోరివ"
అనిఅన్నట్లుఅత్యంతవిశాలమైనగగనాకాశమునిరుపమానమైదానికదేసాటిఅనికదాచెబుతారు.
ఇలాభూతాకాశానికిసమానమైనదిమళ్ళీభూతాకాశమేకనుకదహరాకాశముఅనిచెప్పబడుచున్నదిగగనాకాశమేఅవాలికా
నిపరిమితపరిమాణముగలవేరొకహృదయాకాశముకాదుకదా!
అందువలనఇక్కడచెప్పబడుతున్నదిభూతాకాశమేఅయిఉండాలేమో.

**మామయ్య**: ఉపమాన, ఉపమేయాలకుఅన్నిగుణాలలోనుసామ్యతఉండాలనిలేదు.
సూర్యుడుబాణములాపోతున్నాడుఅంటేఅర్థముబాణమువలెవేగముగాపోతున్నాడుఅనిమాత్రమేఅర్థము,
అంతేకానిసూర్యునిరూపము, పరిమాణముఇత్యాదులుబాణమువలెనున్నాయనిఅర్థముకాదు.
అలాగేఇక్కడదహరాకాశముభూతాకాశమువలెగొప్పదిఅన్నప్పుడుఆగొప్పదనముఅన్నవిషయమేపరిగణనలోనికితీసుకో
వాలితప్పవైశాల్యాదిమిగిలినవిషయాలనుపరిగణించనక్కరలేదు.

**నేను**: "ఏషఆత్మాఅపహతపాప్మా.." అనువాక్యముదహరాకాశముచెబుతున్నదనిఎలాచెబుతాము.
"దహరోఽస్మిన్అంతరఆకాశస్తస్మిన్యదంతదన్వేష్టవ్యమ్" అనగా "దానిలోపలసూక్ష్మాకాశముఉన్నది,
దానియందేదికలదోఅదికనుగొనదగినదిఅన్నప్పుడుదహరాకాశములోపలనుండునది,
దానికంటెవేరైనదిఅదికనుగొనబడదగినది" అనికదాఅర్థము.

**మామయ్య**: ఇక్కడదహరాకాశమును, తదంతర్వర్తిఅయినవస్తువునువిభజించేచెబుతున్నారు,
"అథయదిదమస్మిన్బ్రహ్మపురేదహరమ్పుండరీకమ్వేశ్మదహరోఽస్మిన్ ...యదంతఃతదన్వేష్టవ్యమ్" అనేవాక్యములో
"బ్రహ్మపుర"
అనుశబ్దముచేతఉపాస్యుడుగాసన్నిహితుడగుపరబ్రహ్మముయొక్కపురమునుగఉపాసకునిశరీరమునుచెప్పి,
అట్టిశరీరముయొక్కమధ్యనుండునదియు, దానికిఅవయవభూతమైనదనియు, తామరపూవుఆకారముకలదిఅనియు,
స్వల్పపరిమాణముకలదియుఅయినహృదయప్రదేశమునపరమాత్మయొక్కగృహముగావర్ణించి, సర్వజ్ఞుడును,
సర్వశక్తుడును, ఆశ్రితవాత్సల్యైకజలధియు, ఆఉపాసకునిఅనుగ్రహించడానికివానిహృదయమునుగృహముగగైకొని,
సూక్ష్మమై, ధ్యేయమగువానినిఇక్కడదహరాకాశశబ్దముచేతతెలుపుతున్నారు.
వానియందుండెడిఅపహతపాప్మత్వదికమును, స్వాభావికనిరస్తనిఖిలహేయత్వ, సత్యకామత్వాదికమును,
స్వాభావికఅనవధికాతిశయకల్యాణగుణజాతమును, ధ్యానింపవలసినదిగా "తదన్వేష్టవ్యమ్"
అనిఅదికనుగొనవలసినదిఅనిచెప్పేరు. ఇక్కడ "తత్" అంటేదహరాకాశమును, దానికిగలగుణసమూహమునుకూడ.
అంటేఆరెండింటినీకలిపియేఅనుసంధించాలన్నమాట.

"యదిదమస్మిన్బ్రహ్మపురేదహరమ్పుండరీకమ్వేశ్మ"

అన్నప్పుడుఆసూక్ష్మమైనకమలమువంటిగృహమునదహరాకాశముఏదియున్నదోదానిగుణసమూహముఏదియోఆటెండింటినీకనుగొనవలెనుఅనేఅర్థము.

**నేను**: ఆటెండింటినీఅనిఎక్కడాలేదే, మీరెలాచెబుతున్నారు?

**మామయ్య**: "యావాన్వాఅయమాకాశఃతావానంతర్హృదయఆకాశః" అనేవాక్యములోదహరాకాశముగొప్పదనిచెప్పేరు.

"ఉభేఅస్మిన్ద్యావాపృథివీఅంతరేవసమాహితేఉభవగ్నిశ్చవాయుశ్చసూర్యచంద్రమసౌవుభేవిద్యున్నక్షత్రాణి" అనుచు
"పృథివ్యంతరిక్షములుటెండును, అగ్నివాయువులుటెండును, సూర్యచంద్రులిద్దరును,
విద్యున్నక్షత్రములునుఈదహరాకాశములోచేరియుండును" అనికదాచెప్పేరు. ఇక్కడ "అస్మిన్" అంటే
"దహరాకాశమునందు" అనిఅర్థము. ఇదిజగత్తుకంతటికీఆధారముఅని
"యచ్చాస్యేహాస్తియచ్చనాస్తిసర్వమ్తదస్మిన్సమాహితమ్" అనగాఈలోకమునఏదిఉన్నదో,
ఏదిలేదోఅదంతయునూకూడఈదహరాకాశమునందేఉన్నదిఅన్నవిషయము "అస్మిన్" పదమువలనతెలుస్తోంది.
అంటేదీనిలోఉపాసకునికిఈలోకములోభోగ్యపదార్థములుఏవిఉన్నాయో,
ఏయేమనోరథములులేవోఅవన్నీకూడాఉండేదిఈదహరాకాశములోనేఅన్నమాట.
ఈదహరాకాశమేసూర్యచంద్రాదులకుఆధారభూతమైనదికూడా. అట్టిదిపరమాత్మయేకదా!

అంతేకాకఈదహరాకాశమునిరతిశయభోగ్యవస్తువులనిన్నీ,
అదిశరీరముయొక్కఒకఅవయవమైనహృదయమునఉండేదిఅయినాశరీరమునకునాశనముకలిగినప్పుడుదీనికివికారములుండవు,
వృద్ధాప్యములోవివిధములైనఅవయవాలన్నీరసహీనములైకృశించిపోయినాకూడాఅతిసూక్ష్మమైనదీనిలోమార్పుఉండదు అనీదానినిత్యత్వాన్నిచెప్పేరు.

"తతఏతత్సత్యమ్బ్రహ్మపురమ్" అనిచెప్పడంవలనఈదహరాకాశము "సత్యము" అనగావికారరహితమైనది,
నిఖిలజగత్తునకుఆధారభూతమైనదిఅనితెలుస్తోంది.

"అస్మిన్కామాఃసమాహితాః" అనువాక్యమునఅస్మిన్అనగాదహరాకాశమునందు,
కామాఃఅనగామనోహరములగుకల్యాణగుణములు,
అనగాఈదహరాకాశమునసమస్తకల్యాణగుణములతోకూడియున్నదిఅనికదాఅర్థము. ఆకల్యాణగుణములుఏమిఅనినచో

"ఏషఆత్మాఅపహతపాప్మా ...సత్యసంకల్పః" అనిగుణాష్టకాన్నివివరించేరు.
అట్టిపరమాత్మనుతెలుసుకొనకతక్కినభోగాలకోసంకర్మలనుచేయువారుపొందేఫలమునాశనమవుతుందని,
వారుసత్యసంకల్పత్వముపొందరనీ, "యథాహ్యేవేహప్రజాఅన్వావిశన్తిఅనిప్రారంభించి
"తేషామ్సర్వేషులోకేషుఅకామచారోభవతి" అనువాక్యముదాకాతెల్పి

"అథయఇహఆత్మానమ్అనువిద్యవ్రజంతిఏతాంశ్చసత్యాన్కామాంస్తేషామ్సర్వేషులోకేషుకామచారోభవతి"

ఇత్యాదివాక్యమునదహరాకాశమనబడుపరమాత్మనువానికిగలమనోహరములగుఅపహతపాప్మత్వాదిగుణములనుఉపాసించువారికిపరమాత్మఅనుగ్రహముచేఅన్నికోర్కెలునుఈడేరిసత్యసంకల్పులై, కామచారులుఅగుదురుఅనిచెప్పేరు.

అందువలనఇక్కడదహరాకాశమనుపరమాత్మను,
ఆయనయొక్కఅపహతపాప్మత్వాదికామ్యగుణసముదాయమునుకనుగొనవలసినదనిచెబుతున్నారు.

అందువలనఇక్కడదహరాకాశముఅంటేపరమాత్మఅనేఅర్థముచేసుకోవాలి.

**అమ్మ**: మఱిదహరాకాశముఅంటేపరమాత్మఅనినప్పుడుజీవాత్మఎక్కడఉంటాడు?

**మామయ్య**: ఆవివరాలకుతరువాతసూత్రముచూడాలి!

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్య?

**మామయ్య**:

## "గతిశబ్దాభ్యామ్తథాహిదృష్టమ్లింగమ్చ.....1-3-14"

అంటే

గతిశబ్దాభ్యామ్: (ప్రజలుప్రతిరోజూసుషుప్తియందుదహరమును) చేరుతున్నట్లుచెప్పియుండుటచేత

శ్రుతియందుబ్రహ్మలోకశబ్దప్రయోగముండుటవలన (దహరశబ్దవాచ్యుడుపరబ్రహ్మయే)

తథాహి: అటులనే

దృష్టమ్: (మిగిలినశ్రుతులయందు) కనబడుచున్నది

లింగమ్చ: ప్రతిదినముపోవుటదహరాకాశముపరబ్రహ్మమగుటకుచిహ్నమైయున్నది.

అనగా

ప్రజలుప్రతిరోజుగాఢనిద్రయందుదహరాకాశమనబడుదానినిచేరుచున్నట్లుఈశ్రుతివాక్యములలోచెప్పియుండుటచేత,
శ్రుతియందుఆవిషయమైబ్రహ్మలోకశబ్దముఉండుటచేతదహరశబ్దవాచ్యుడుపరబ్రహ్మమనితెలుస్తోంది.
అన్యశ్రుతులలోకూడసుషుప్తిఅవస్థలోజీవాత్మ,
పరమాత్మనుచేరుచున్నట్లుచెప్పబడియుండుటవలనకూడదహరశబ్దవాచ్యుడుపరమాత్మయేఅనితెలుస్తోంది.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: మనముచెప్పుకున్నవాటిలోఈమంత్రముచూడు.

"తద్యథాహిరణ్యనిధిమ్నిహితమక్షేత్రజ్ఞాఃఉపర్యుపరిసంచరంతోనవిందేయుఃఏవమ్ఏవేమాస్సర్వాఃప్రజాఅహరహఃగచ్ఛంత్యఏతమ్బ్రహ్మలోకమ్నవిందంతిఅనృతేనహిప్రత్యూఢాః"

అంటేబంగారపునిధికలదనితెలియకప్రతిదినముదానిపైనడచుచున్నదానినికనుగొననట్లు, ప్రజలుప్రతిరోజుపరబ్రహ్మమును (చేరుతున్నా) అజ్ఞానావృతులగుటచేతెలియకుండాఉన్నారు.

జీవాత్మపరమాత్మదగ్గరేఉంటుందనడానికిఇక్కడరెండురకాలుగాచెప్పవచ్చు.

సుషుప్తిసమయములోప్రజలందరూపరబ్రహ్మమునుపొందుచున్నట్లుశ్రుతిచెబుతుంది.

"ఏవమేవఖలుసోమ్యేమాస్సర్వాఃప్రజాస్సతిసంపద్యనవిదుస్సతిసంపత్స్యామహఇతిసతఆగమ్యనవిదుస్సతఆగచ్ఛామహఇతి" అనగాఓసోమ్యుడా! ఈప్రజలందరునూప్రతిరోజును, పరమాత్మనుపొందుచున్నదనిఅట్లుతెలియరు. మఱియుపరమాత్మనుండివచ్చుచునేఅదికూడాతెలుసుకోలేరు.

నిద్రావస్థకూడాఒకవిధమైనప్రళయమనీ, ఆసమయములోజీవాత్మ, పరమాత్మనుచేరి, మరలమెలకువవచ్చినప్పుడువెనుకకువచ్చుననిశాస్త్రముచెబుతుంది.
మనముఇప్పుడుచెప్పుకున్నఛాందోగ్యోపనిషత్శ్రుతివాక్యాలలోకూడాప్రజలుబంగారపునిధిపైసంచరిస్తూదానినితెలియనట్లుబ్రహ్మలోకమునుతెలియకున్నారుఅనిచెబుతూసుషుప్తికాలమునదహరాకాశముననుందురన్నవిషయముచెబుతున్నారు. అందువలనదహరాకాశముఅంటేబ్రహ్మ..

**నేను**: బ్రహ్మలోకముఅనికదా, అంటేబ్రహ్మయొక్కలోకము. రాజభవనముఅన్నట్లు. దానినిపరబ్రహ్మఅనిఎలాచెబుతారు, పరబ్రహ్మఉండేలోకముఅనుకోవాలికదా!

**మామయ్య**: వ్యాకరణముప్రకారముకర్మధారయసమాసము,
తత్పురుషసమాసమురెండూసంభవమైతేకర్మధారయసమాసాన్నేపరిగణనలోకితీసుకోవాలి. "నిషాదస్థపతి" అన్నామనుకో. నిషాదుడుఅయినస్థపతిఅనిఅర్థముచేసుకోవాలి. అలాంటప్పుడునిషాదుడు, స్థపతిపదాలురెండూకూడాఒకేవ్యక్తినిచెబుతాయి.
ఇంతకుముందుమనముసమానాధికరణముగురించితెలుసుకున్నాముకదా. నల్లకలువఅంటేనల్ల (దనము), కలువరెండూపదాలూఒకేవస్తువునుతెలుపుతాయి. దీనినేసమానాధికరణసమాసముఅనికూడాఅంటారు. ఇక్కడకూడా "బ్రహ్మలోకము" అన్నప్పుడుబ్రహ్మయొక్కలోకము (బ్రహ్మణఃలోకః) అనిషష్ఠీతత్పురుషముకూడాసాధ్యమైనా, ముందుచెప్పుకొనినట్లుసమానాధికరణసమాసముప్రకారమువ్యుత్పత్తిచెప్పుకోవాలి. అప్పుడుబ్రహ్మ,

లోకముఅనేపదాలుటెండూకూడాపరబ్రహ్మనేచెబుతాయి. అంటేదీనివ్యుత్పత్తి "బ్రహ్మఏవలోకః " అనిచెప్పుకోవాలన్నమాట. అంటే "బ్రహ్మలోక" అనేపదానికి "పరబ్రహ్మ" అనేఅర్థము.

"అహరహర్గాఏవమ్విత్స్వర్గమ్లోకమేతి" అనిఇదితెలిసినవారుప్రతిరోజూసుషుప్త్యవస్థలోపరబ్రహ్మనుపొంది, వెనుకకువస్తూంటారుఅనిఈవిషయమేఇందాకటిశ్రుతివాక్యాలలోచెప్పబడినది. అందువలనజీవాత్మపొందేదహరాకాశముఅన్నాపరబ్రహ్మముఅన్నాఒకటేకదా!

**అమ్మ**: ఈవిషయముమరొకరకంగాకూడాచెప్పేరన్నారుమామయ్యా!

**మామయ్య**:

ఇంతకుముందుచెప్పుకున్నదిబంగారపునిధిదగ్గరేసంచరిస్తూదానినితెలియనట్లుజీవాత్మఅజ్ఞానమువలనతెలుసుకోలేకపోతున్నాడనికదా! మనముఇంతకుముందుఅనుకున్నట్లుజీవాత్మ, పరమాత్మతోఎప్పుడూకలిసేఉంటాడుకదా. విజ్ఞానమయ, ఆనందమయకోశాలుజీవాత్మ, పరమాత్మలఉనికినేకదాచెప్పేది.
బృహదారణ్యకములోఅంతర్యామిబ్రాహ్మణములో
"యఆత్మనితిష్ఠన్ఆత్మనఃఅంతరోయమాత్మానవేదయస్యాత్మాశరీరమ్యఆత్మానమంతరోయమయతి"
అనుచుఎవడుజీవాత్మయందున్నవాడైజీవాత్మలోపలనుండిజీవాత్మచేతెలియబడకజీవాత్మనుతనకుశరీరముగాకల్గియుండిలోననుండిజీవాత్మనునియమించుచున్నాడోఅనియు, "అదృష్టోద్రష్టాఅశ్రుతఃశ్రోతా"
అనిజీవాత్మచేతెలియబడకదానినితెలిసినవాడు,
వినబడకవినువాడుఅనియుచెప్పేఇతరశ్రుతులవలనపరమాత్మజీవాత్మనుచేరియేయుండుననితెలుస్తోంది.
అంటేమామూలుగాకూడాజీవాత్మపరమాత్మతోనేఉంటాడనికదా.
దహరాకాశముచేనియమింపబడుసకలజీవులునుదానినిఎఱుగకయున్నారుఅనిప్రకృతశ్రుతివాక్యములోచెప్పబడినట్లుజీవులుపరమాత్మచేనియమింపబడిఆపరమాత్మనుఎఱుగకయున్నారనిఅంతర్యామిబ్రాహ్మణముచెబుతోందికదా.
దానినిబట్టికూడదహరాకాశముఅంటేపరబ్రహ్మమేనననిసూచితమవుతోంది.

**అమ్మ**: బాగుంది, నిధిమీదకూర్చుని,
ఆనిధితెలియనట్లుగానేకదామనముపరమాత్మనుమనతోనేఉంచుకొనిదానినితెలియకుండాఉన్నాము.
అంతేకాకగాఢనిద్రావస్థలోమనకుతెలియకుండామనముదానినిచేరి, తిరిగివస్తున్నాముకూడానన్నమాట.
అయినాఆయనగురించితెలియకుండాఉన్నదురదృష్టవంతులముకదా!

**మామయ్య**: అందుచేతఇక్కడదహరాకాశముఅనిచెప్పబడినదిపరబ్రహ్మమే.

**నేను**: పరమాత్మమనలనురక్షించడంఅదీచేస్తాడుకదా, మఱిఈదహరాకాశము...

**మామయ్య**: ఆవివరాలుతరువాతసూత్రములోచెబుతున్నారు.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## ధృతేశ్చమహిమ్నోఽస్యాస్మిన్నుపలబ్ధేః....1-3-15"

అంటే

అస్య: పరబ్రహ్మముయొక్క

ధృతేః: ధారణమనెడు

మహిమ్నః: మహిమ

అస్మిన్: ఈదహరాకాశముననున్నట్లు

ఉపలబ్ధేఃచ: తెలియవచ్చుటవలనకూడ(ఇక్కడదహరాకాశముఅనిచెప్పబడినదిపరబ్రహ్మమే).

అనగా

పరబ్రహ్మముయొక్కసర్వలోకధారకత్వమనుగొప్పదనముఈదహరాకాశమునకుకలదనిశ్రుతివాక్యములవలనతెలియవచ్చుటచేతదహరాకాశముఅనిఇచ్చటచెప్పబడినదిపరబ్రహ్మమే.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: ఇంతకుముందుచెప్పుకున్నఉపనిషత్వాక్యాలలో "అథయఆత్మా" అనిదహరాకాశమునుచెప్పేరు.
తరువాత "ససేతుఃవిధృతిఃతేషాంలోకానామ్అసంభేదాయ" అనుచు "అతడుసేతువు,
ఈలోకములుక్షేమముగానుండుటకైలోకములనుధరించియుంటాడు" అన్నవిషయముచెప్పేరు.
అంటేజగదాధారకత్వముఅనుధర్మముఈదహరాకాశానికిఉన్నట్లుతెలుస్తోంది. బృహదారణ్యకోపనిషత్తులో
"ఏషసర్వేశ్వరఏషసర్వభూతాధిపతిఃఏషభూతపాలఏషసేతుఃవిధరణఏషాంలోకానామ్అబంధాయ"
అనుచుపరబ్రహ్మముసర్వేశ్వరుడు, భూతపాలుడు, సర్వభూతాధిపతి,
ఈలోకములసంరక్షణకొఱకుసేతువువలెవాటినిధరించియుండును." అనియు,
"ఏతస్యవాఅక్షరస్యప్రశాసనేగార్గిసూర్యచంద్రామసౌవిధృతౌతిష్ఠతః"
అనిఈపరబ్రహ్మముయొక్కప్రశాసనమువలననేసూర్యచంద్రులువిశేషముగాధరింపబడియున్నారు"
అనియుచెప్పబడినవాక్యములవలనసర్వలోకములనుధరించియుండెడిమహిమపరబ్రహ్మానికికలదనిఇతరశ్రుతులవలన
తెలుస్తోంది.

ముండకోపనిషత్తులోకూడా "**అమృతస్యైషసేతుః**"
అనిపరబ్రహ్మమునుసేతువుతోపోల్చిచెప్పినట్లుమనముద్యుభ్వాద్యధికరణములోచదువుకున్నాము.

అందువలనపరమాత్మయొక్కసర్వలోకధారకత్వమనుమహిమదహరాకాశమునకుచెప్పబడుటచేతఇక్కడచెప్పబడినద హరాకాశముపరబ్రహ్మమే.

**నేను**: "అసంభేదాయ" అంటేఏమిటి?

**మామయ్య**: "సంభేదము" అంటే "ఇడుము", "ఇబ్బంది" అనిఅర్థము. "అసంభేదాయ"
అంటేఇబ్బందులులేకుండాఅన్నమాట. లోకసంరక్షణఅంతాక్రమముతప్పకుండాచేస్తూఉంటాడుకదాపరమాత్మ.
అప్పుడెప్పుడోకృత్రిమఉపగ్రహముభూమిమీదపడవచ్చనిఎంతోహడావిడిఅయింది. అసంఖ్యాకములైనగ్రహాలూ,
నక్షత్రాలూఅన్నీఒకక్రమంలోఈవిశాలవిశ్వములోభ్రమిస్తూఉన్నాయంటేపరమాత్మసంకల్పముకాకమరేమిటి?

**నేను**: మఱిఆకాశముఅంటేభూతాకాశమనేకదాప్రసిద్ధి!

**మామయ్య**: కాదు, ఆకాశశబ్దముపరమాత్మనుతెల్పునదిగానేప్రసిద్ధిచెందినది.
ఆవిషయమేచెబుతున్నారుతరువాతిసూత్రములో.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా?

**మామయ్య**:

## "ప్రసిద్ధేశ్చ.....1-3-16"

అంటే

ప్రసిద్ధేఃచ: ప్రసిద్ధివలనకూడ

అనగా

ఆకాశశబ్దముపరబ్రహ్మమునుతెలుపునదిగాప్రసిద్ధినొందినదికనుకఇక్కడకూడాదహరాకాశముఅనగాపరమాత్మయే!

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**:మనముఇంతకుముందు "ఆకాశాధికరణము" చదువుకున్నాము. అందులోఛాందోగ్యోపనిషత్తులో
"సర్వాణిహవాఇమానిభూతానిఆకాశాదేవసముపద్యంతేఆకాశమ్ప్రత్యస్తమ్యంతిఆకాశోహ్యేవైభ్యోజ్యాయానాకాశఃపరాయణమ్" అన్నమంత్రాలలోఆకాశముఅంటేపరమాత్మయేఅనిమనముచదువుకున్నాము.

"ఆకాశతే" అనగాతనకుతానుప్రకాశించునదిఅనీ, "ఆకాశయతి" అంటేఅన్నిటినీప్రకాశింపచేయునదిఅనీఈరెండువ్యుత్పత్తిఅర్థాలూపరమాత్మకేవర్తిస్తాయికదా.

భూతాకాశానికిస్వయంప్రకాశశక్తిలేదు, చైతన్యములేనందునసమస్తభూతములసృష్టికిఅదికారణముకాలేదుకనుక "ఆకాశాదేవసముపద్యంతే .." అన్నప్పుడుఆకాశముఅన్నపదముభూతాకాశానికివర్తించదుకూడ.

"కోహ్యేవాన్యాత్కఃప్రాణ్యాత్యదేషఆకాశఆనందోనస్యాత్" అనితైత్తిరీయఉపనిషత్చెబుతుంది. అంటే "ఈఆనందమయమగుఆకాశములేకపోతేఎవడుజీవించగలడు, ఎవడునిలువగలడుఅని. సమస్తజీవులనుధరించి, సంరక్షించేదిపరమాత్మయేకనుకఇక్కడకూడాఆకాశశబ్దముపరమాత్మనేచెబుతుంది.

అంతేకాకమనమంత్రాలలోఅపహతపాప్మత్వాదిగుణాలుచెప్పబడ్డాయికదా, ఈగుణాలుభూతాకాశానికివర్తించవు. అందువలనఇక్కడదహరాకాశముగాచెప్పబడినదిపరమాత్మయే.

**అమ్మ**: అవును, మనకందరకూఆకాశముఅంటేఈకనపడేఆకాశమేప్రసిద్ధిగాతెలుసును, కానిమనమనుకోవడంకాకఉపనిషత్తులలో "ఆకాశము" అంటేఏదిప్రసిద్ధమోఅలాగేకదాఅర్థముచేసుకోవాలి.

**నాన్నగారు**: దహరాకాశముఅంటేభూతాకాశముకాదనిఒప్పుకుందామనుకో. కాని, జీవాత్మకాదనిఎలాచెబుతున్నారు?

**మామయ్య**: దానికితరువాతసూత్రముచూడాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "ఇతరపరామర్శాత్సఇతిచేన్నాసంభవాత్....1-3-17"

అంటే

ఇతరపరామర్శాత్: వాక్యశేషముజీవునిపరామర్శించుటచేత(దహరాకాశమనబడునది)

స: జీవుడు

ఇతిచేత్: అనిఅన్నచో

న: అయుక్తము(ఏలనన)

అసంభవాత్: అసంభవమగుటవలన

అనగా

వాక్యశేషమునజీవుడేపరామర్శింపబడుటచేత, దహరాకాశముజీవుడేఅనిఅన్నచోఅదిఅయుక్తము. ఏలననదహరాకాశముజీవుడగుటఅసంభవము.

**అమ్మ**: వాక్యశేషముఅంటేఏమిటిమామయ్యా!

**మామయ్య**: "పికమువసంతకాలమునమామిడిచిగురుతినుచుమధురముగాకూయుచున్నది" అన్నామనుకో, ఏమిటిఅర్థమయింది.

**అమ్మ**: పికముఅంటేఏపక్షియోనాకుసమంగాతెలియదుకాని, వసంతకాలములోమామిడిచిగురుతినిమధురంగాకూస్తున్నదికనుకఅది "కోకిల" అయిఉంటుంది. అంతేనా!

**మామయ్య**: అంటే "పికము" అంటేనీకుపూర్తిగాతెలియకపోయినా, మిగిలినవాక్యార్థాన్నిబట్టిదానిఅర్థంగ్రహించేవుకదా, అంటేవాక్యశేషాన్నిబట్టి "పికము" అంటేఏమిటోగ్రహించేవుఅన్నమాట. వాక్యశేషాన్నిబట్టిసందేహముతీరుతోందికదా!

**అమ్మ**: అర్థమయింది.
అంటేమిగిలినవాక్యములోజీవుడినిగురించిచెబుతున్నారుకనుకదహరాకాశముఅంటేజీవుడుకావడముసంభవముకాదని చెబుతున్నారు, కానిమిగిలినవాక్యములోజీవునిగురించిఎక్కడచెప్పేరు?

**మామయ్య**: మరొకసారిఆమంత్రాలుచూడు.

"అథయఏషసంప్రసాదఃఅస్మాత్శరీరాత్సముత్థాయపరంజ్యోతిఃఉపసంపద్యస్వేనరూపేణఅభినిష్పద్యతేఏషఆత్మేతిహోవాచఏతదమృతమభయమేతత్బ్రహ్మేతి".

అంటే "ఈజీవుడుబయల్వెడలిపరంజ్యోతిస్సునుపొంది, స్వస్వరూపఆవిర్భావముకలిగినవాడగుచున్నాడు. ఇతడుఆత్మ, ఇదియేఅమృతమును, అభయమును, బ్రహ్మమును" అనువాక్యశేషముజీవునిగురించికదాచెబుతున్నది.
ఈజీవుడుశరీరమునువదలిపరంజ్యోతిస్సునుపొందుతున్నాడుఅంటేదహరాకాశముకంటేవేరయినవాడుకదా, అందువలనదహరాకాశముఅంటేజీవుడనిఅర్థముకుదరదు.

అంతేకాకఅపహతపాప్మత్వాదిగుణములుజీవునకుఉండుటఅసంభవముకదా!

**నేను**: మఱిఅపహతపాప్మత్వాదిగుణములుజీవునికున్నట్లుగాకూడాచెబుతున్నారుకదా!

**మామయ్య**: ఆవివరాలకుతరువాతసూత్రముచెబుతున్నారు.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

### మామయ్య:

## "ఉత్తరాచ్చేత్ఆవిర్భూతస్వరూపస్తు.....1-3-18"

అంటే

ఉత్తరాచ్చేత్: ఉత్తర(తరువాత) వాక్యమున (జీవుడుఅపహతపాప్మత్వాదిగుణములుకలవాడుగ) తెలియవచ్చుచున్నాడనినచో

ఆవిర్భూతస్వరూపఃతు: (అచట) స్వస్వరూపావిర్భావముగలజీవునిగురించిమాత్రమే (చెప్పబడెను)

అనగా

తరువాతదగుప్రజాపతిపలికినవాక్యములోజీవునకుఅపహతపాప్మత్వాదిగుణములుకలవనిచెప్పబడినదికనుకప్రకృతము నఅట్టిగుణములుగలిగినదిగచెప్పబడుచున్న "దహరాకాశము" జీవుడేఅనినచోఅదిఅయుక్తము. ఏలననఅచటస్వస్వరూపఆవిర్భావముగలజీవుడుమాత్రమేఅట్టిగుణములుగలవానిగచెప్పబడుచున్నాడు.

**అమ్మ:** కొంచెంవివరించండిమామయ్యా!

### మామయ్య:

రామంఅడిగినదిఅపహతపాప్మత్వాదిగుణాలుజీవాత్మకుకూడాఉంటాయికనుకదహరాకాశముఅంటేజీవాత్మఎందుకుకాకూడదుఅనికదా!

ఎందుకంటేఇంద్రుడుప్రజాపతిదగ్గరకువచ్చినదే
"యఆత్మాఅపహతపాప్మావిజరఃవిమృత్యుఃవిశోకఃవిజిఘత్సఃఅపిపాసఃసత్యకామఃసత్యసంకల్పఃసఃఅన్వేష్టవ్యఃసఃవిజిజ్ఞాసితవ్యఃసఃసర్వాంశ్చకామానయస్తమాత్మానమ్అనువిద్యవిజానాతి" అనగా
"అపహతపాప్మత్వాదిగుణములుకలఆత్మకనుగొనదగినవాడు, ఉపాసింపవలసినవాడు,
ఎవడట్టిఆత్మనుతెలుసుకొనిఉపాసించుచున్నాడోవాడుసర్వలోకములు, గుణములుపొందుచున్నాడు"
అనికర్ణాకర్ణిగావినిఅట్టిఆత్మనుతెలియగోరిప్రజాపతివద్దకుపోయిఅతనినిఆశ్రయించేడు.
ఇక్కడఆత్మఅంటేపరబ్రహ్మఅనిఅర్థంచేసుకోవాలి.

అప్పుడుప్రజాపతిఇట్టివిషయముతెలుసుకొనుయోగ్యతఇంద్రునికికలదా, లేదాఅనిపరిశీలించగోరి, జాగ్రత్, స్వప్న, సుషుప్త్యవస్థలుకలవాడును, శరీరవంతుడునుఅయినఆత్మనుగురించిక్రమముగాఇంద్రునికిఉపదేశించేడు.
ఇంద్రునికిదానివలనసంతుష్టికలుగనట్లుతెలుసుకొనిపరిశుద్ధాత్మస్వరూపమునుగూర్చి
"మఘవన్మర్త్యమ్వాఇదమ్శరీరమాత్తమ్మృత్యునాతదస్యాశరీరస్యఆత్మనోఽధిష్ఠానమ్" అనగా "ఓఇంద్రుడా!
ఈశరీరమునశించునది, మృత్యువుచేవ్యాప్తమైనది, ఇట్టిశరీరముజీవాత్మకుఅధిష్ఠానము,

అనగాఅశరీరమగుజీవాత్మదీనినిఅధిష్ఠించియుండునది, ఆత్మశరీరముకంటెవేరయినది, ఇదిఅమృతముఅనిచెప్పి "నహవైసశరీరస్యసతఃప్రియాప్రియయోఃఅపహతిరస్తి, అశరీరమ్వావసంతమ్నప్రియాప్రియేస్పృశతః" అనుచూ "శరీరసంబంధముకలవానినికష్టసుఖములుఎన్నడునువిడనాడవనియూ, శరీరసంబంధములేకున్నకష్ట, సుఖములెప్పుడుకలగవనియూ" చెప్పేడు. "కర్మసంబంధమైనశరీరముతోకూడియున్నవానికికర్మానుగుణముగాసుఖ, దుఃఖములుతప్పవనీ, ఆశరీరమువిడినప్పుడేవీటినుండివిముక్తికలుగుతుందని " తెలిపి "ఏవమేవైషసంప్రసాదఃఅస్మాత్శరీరాత్సముత్థాయ...అభినిష్పద్యతే" అనుచు "ఈశరీరరాహిత్యుడైనతరువాతజీవాత్మకుస్వస్వరూపఆవిర్భావముకలుగుటయు", "సఉత్తమపురుషఃసతత్రపర్యేతిజక్షత్ ...నఉపజనమ్స్మరన్నిదమ్శరీరమ్" అనుచు "పరమాత్మఉత్తమపురుషుడు, ముక్తాత్మలౌకికభోగములకుఆలంబనమైనఈప్రేతశరీరాన్నిస్మరింపడు" అనిచెప్పేడు. "ఆముక్తాత్మపరంజ్యోతిస్సునుపొంది, యథేష్టముగాబ్రహ్మలోకముననునుభవించెడువిషయాన్ని" చెప్పి, "సయథాప్రయోగ్యఆచరణేయుక్తఏవమస్మిన్శరీరేప్రాణోయుక్తః" అనగాజీవుడుబండికికట్టినఎద్దువలెఈసంసారదశయందుకర్మనిమిత్తమగుశరీరసంబంధముతోయుంటాడని, "అథయత్రైతదాకాశమనువిషణ్ణమ్సచాక్షుషఃపురుషఃదర్శనాయచక్షురథయోవేదేదమ్జిఘ్రాణీతిసఆత్మాశ్రవణాయశ్రోత్రమథ యోవేదేదమ్మన్వానీతిసఆత్మామనోఽస్యదైవమ్చక్షుః" అనగా "ఎవనియందుచక్షుస్సుసాధనముగనుండినదైరూపాదులనుప్రకాశింపచేయుచున్నదో, అట్టివాడుచాక్షుషపురుషుడు, అనగాచక్షుస్సుసాధనముగగలపురుషుడు, చూచుటకుసాధనభూతమైనదిచక్షుస్సు, ఎవడుదీనినివాసనచూచుచున్నాననితెల్సుకొనుచున్నాడోఅతడుఆత్మ, వాసనచూచుటకుసాధనముఘ్రాణము, అటులనేఎవడుదీనినిచెప్పుచున్నాననితెలిసికొనుచున్నాడోఅతడుఆత్మ, చెప్పుటకుసాధనమువాక్కు, ఎవడుదీనినివినుచున్నాననితెలుసుకొనుచున్నాడోఅతడుఆత్మ, వినుటకుసాధనముశ్రోత్రము. ఎవడుదీనినిచింతించుచున్నాననితెలుసుకొనుచున్నాడోఅతడుఆత్మ. చింతిచుటకుసాధనముమనస్సు. అనుచుఈతనిదివ్యచక్షుస్సుఅనువాక్యమున "చక్షురాదులుసాధనములనియు, రూపాదులుతెలియవలసినవస్తువులనియు, ఆత్మవానినితెలుసుకొనునది" అనియూకావున "ఆత్మశరీరేంద్రియములకన్నభిన్నమయినది" అనికదాచెప్పేడు.

"సవాఏషఏతేనదివ్యేనచక్షుషామనసైతాన్కామాన్పశ్యన్రమతేయఏతేబ్రహ్మలోకే" అనగా "బ్రహ్మలోకముననుండువారు, ఈదివ్యచక్షుస్సగుమనస్సుతోకల్యాణగుణాలనుచూచిఆనందించుచున్నారను" వాక్యములో "అట్టివానికేకర్మనిమిత్తమైనశరీరేంద్రియసంబంధముపోయినప్పుడుదివ్యమైనస్వాభావికజ్ఞానముచేతసర్వమునుతెలియ వచ్చునని" చెప్పి "తమ్వాఏతమ్దేవాఆత్మానమ్ఉపాసతేతస్మాత్తేషామ్సర్వేచలోకాఆప్తాస్సర్వేకామాః" అనుచు "జ్ఞానులుఇట్టిఆత్మను (పరమాత్మను) ఉపాసించుచున్నారు, వారన్నిలోకములను, కల్యాణగుణములనుపొందినవారగుదురు, దానినిఆత్మగా(పరమాత్మగా) జ్ఞానులుతెలుసుకొనుచున్నారు" అనియుచెప్పేరు.

తదుపరి, "సర్వాంశ్చలోకానాప్నోతిసర్వాంశ్చకామానయస్తమాత్మానమ్అనువిద్యవిజానాతి" అనిఎవడట్టిఆత్మను (పరమాత్మను) ఉపాసించుచున్నాడో, వాడుసమస్తలోకములనుపొందుచున్నాడు, సమస్తకల్యాణగుణములనుఈడేరినవాడగుచున్నాడు, అనుటచేతఇట్టిఆత్మను (పరమాత్మను) ఉపాసించువాడుబ్రహ్మానుభవమునుపొందుననికదాప్రజాపతిచెప్పేడు.
ఈవాక్యాలలోఅపహతపాప్మత్వాదిగుణాలుమఱిజీవాత్మకుకూడాఉన్నట్లుగాచెబుతున్నారుకనుక "దహరాకాశము" అంటేజీవాత్మఎందుకుకాకూడదుఅనిరామంసందేహము.

**అమ్మ:** వాడికంటేవాడిసందేహాన్నిమీరేబాగాచెప్పినట్లున్నారు. వాడయితేఇంతస్పష్టముగాచెప్పలేకపోవుదుడు.

మఱిదీనికిసమాధానమురామానుజులుఏమనిచెప్పేరు?

**మామయ్య:** ఇక్కడజీవాత్మయొక్కరెండుస్థితులుఅర్థంచేసుకోవాలి. మొదటిది, కర్మరూపమైనఅవిద్యచేతశరీరముతోనున్నస్థితి. ఈస్థితిలోబండికికట్టబడినఎద్దుపరిస్థితి.

రెండవది, కర్మబంధముపోయి, శరీరమునుండిబయల్వెడలిపరంజ్యోతిస్సునుచేరి, అద్భుతమైనస్వస్వరూపమునుపొందినస్థితి.
పైవాక్యములలోఅపహతపాప్మత్వాదిగుణాలుచెప్పబడుచున్నదిఈరెండవస్థితిఅయినముక్తావస్థగురించి. ఈస్థితిలోజీవాత్మఅష్టగుణఆవిర్భావముపొందుతాడు. కాని, పరబ్రహ్మకుచెప్పబడినసేతుత్వము, సత్యత్వము, సర్వలోకవిధరణత్వముమొదలైనవిజీవాత్మకుఅప్పుడుకూడాచెప్పబడలేదు. "సినోతి" అన్నధాతువునుండివచ్చిన "సేతువు" అన్నపదముపరమాత్మఅమృతత్వాన్నికలుగచేయడానికివంతెనవంటివాడనికదాఅర్థము, అంటేఈపదముమోక్షప్రదానత్వాన్నిసూచిస్తుంది. "సర్వలోకధారణత్వము" కూడాపరమాత్మకేవర్తిస్తుంది.

అలాగే "సత్య" శబ్దము "అస్-భువి" అనుధాతువునుండి "సత్" శబ్దమునకు, "ఇణ్గతౌ" ధాతువుయొక్కప్రత్యయాంతమైనరూపమునుండి "య" కారముకలిసిఏర్పడినది. దీనికిఅర్థము "సన్తమర్థమ్ఆపయతిప్రత్యాపయతిగమయతీతిసత్యమ్" అనగాఉన్నటువంటివస్తువునుఅనగాచేతనాచేతనపదార్థజాతమునుప్రవర్తింపజేయునది". యఃఆత్మనితిష్ఠన్...అనియు, "యఃపృథివ్యామ్తిష్ఠన్..." అనియుఅంతర్యామిబ్రాహ్మణములోచెప్పినట్లుచేతనాచేతనములలోనుండి, వాటినినియమించి, ప్రవర్తింపజేయునదిపరబ్రహ్మమేకదా. పైమంత్రాలలోచెప్పినట్లు "సత్" అమృతత్వాన్ని, "తి" మృతత్వాన్నిచెబుతూఆరెంటినీకలిపిఉంచునది "సత్యమ్" అనిచెప్పినప్పుడుకూడా, ఈచిత్పదార్థమైనజీవాత్మను, అచిత్పదార్థమైనశరీరమునుకలిపిఉంచునదిఅంతర్యామిఅయినపరమాత్మయేకదా. "సత్యమ్చఅనృతమ్చసత్యమభవత్" ఇత్యాదిశ్రుతివాక్యాలుఈవిషయాన్నేసూచిస్తాయి.

తరువాతనాల్గవఅధ్యాయములోజగత్సృష్టి, ధారణత్వాదిగుణములుముక్తాత్మకుఉండవన్నవివరాలు "జగద్వ్యాపారవర్జమ్(4-4-17)" అనేబ్రహ్మసూత్రముదగ్గరఇంకావిశదంగాచూడవచ్చును.

ఏతావతా, ముక్తాత్మకుఅపహతపాప్మత్వాదిగుణాలున్నా కూడా "దహరాకాశము" అనిఇక్కడచెప్పబడినదిపరమాత్మయేతప్పజీవాత్మకాదుఅన్నవిషయముస్పష్టమవుతోంది.

**నేను**: మఱి, అపహతపాప్మత్వాదిగుణాలుజీవాత్మకుకూడాచెప్పిఆత్మఅంటూప్రస్తావించేరెందుకో. ఇందువలననేకదాఈగందరగోళముఅంతా.

**మామయ్య**: ఆవివరాలకుతరువాతసూత్రముచదువుకోవాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "అన్యార్థశ్చపరామర్శః...1-3-19"

అంటే

పరామర్శః: (ప్రజాపతివాక్యములోజీవుని) పరామర్శించుట( ప్రస్తావించుట)

అన్యార్థశ్చ: వేఱొకప్రయోజనముకొఱకును(అయిఉన్నది).

అనగా

ప్రజాపతివాక్యమునజీవునివిషయముపరామర్శించడానికివేఱొకప్రయోజనముకలదు.

**నేను**: ఆప్రయోజనముఏమిటి?

**మామయ్య**: ఇంద్రుడుపరబ్రహ్మకుఅపహతపాప్మత్వాదిగుణాలుఉంటాయని, దానినిధ్యానించడంవలనసకలలోకాలను, కామములనుపొందగలమనివినిప్రజాపతినిఆశ్రయించేడు.
కానిఇంద్రునికిఆప్రయోజనముయొక్కవివరాలుపూర్తిగాతెలియదు. ప్రజాపతిదహరోపాసనగురించితెలిపి, దానికిప్రయోజనముగాపొందబడుముక్తాత్మస్వరూపాన్ని కూడాఉపదేశించేడు.

ముక్తాత్మకుదహరాకాశముగాచెప్పబడినపరమాత్మగుణములైనఅపహతపాప్మత్వముమొదలైనఅష్టగుణములుఆవిర్భవిస్తాయిఅనిప్రజాపతిఉపదేశించేడు.

ప్రజాపతివాక్యములలోముక్తాత్మస్వరూపమునుతెలిసికొనియుండడందహరోపాసనకుకావలసినదిఅనియూ,
పరమాత్మనుపొందగోరుజీవాత్మకుస్వస్వరూపముఅవశ్యముగాతెలియవలెననియూఅర్థమవుతోంది.
ముక్తాత్మయొక్కఈస్వస్వరూపమేఅపహతపాప్మత్వాదిఅష్టగుణఆవిర్భావము.
అట్లుముక్తాత్మకల్యాణగుణయుక్తుడైపరమాత్మనుఅనుభవింపగలడు.
జీవుడుతనస్వరూపమునుయథార్థముగాతెలిసికొనుటకూడబ్రహ్మోపాసనాఫలముతోచేరినదియే.
మఱిఆఫలముచెప్పకుండాఉపదేశముపూర్తికాదుకదా. అందుకే "సర్వాంశ్చలోకానామాప్నోతిసర్వాంశ్చకామాన్" అనిముక్తాత్మసమస్తలోకములను, కామములనుఅనుభవించుననిచెప్పేడు. ఇక్కడకామములుఅంటే "కామ్యంతఇతికామాః" అనువ్యుత్పత్తినిబట్టికల్యాణగుణములుఅనిఅర్థముచేసుకోవాలి". "నతత్రపర్యేతిజక్షన్క్రీడన్" అని "ముక్తాత్మపరమాత్మయందుసంచరించుచూ, భుజించుచూ, క్రీడించుచుండునని" దహరవిద్యాఫలాన్నిప్రజాపతిఉపదేశించేడు.

అయితే "ఈముక్తాత్మపరమాత్మతోసర్వసమానముగాఅయిపోతాడా" అన్నసందేహనివృత్తికైప్రజాపతిజగద్విధరణత్వముమొదలైనగుణములుపరమాత్మకేపరిమితమనివిశదీకరించేడు.

ఇంకనీప్రశ్నకుసూటిగాసమాధానముచెప్పాలంటే, దహరవిద్యోపాసనమునకుఫలాన్నిచెప్పడానికి, ముక్తాత్మపరమాత్మలాగేఅపహతపాప్మత్వాదిగుణాలుపొందుతాడనిచెప్పేరన్నమాట.
మనముకూడాదేనివలనమంచిఉద్యోగము, స్థితివస్తుందంటేఆచదువుచదువుకొనేప్రయత్నముచేస్తాముకదా.
మరిప్రయోజనముచెప్పకపోతేఎలా?
అందుకనిదహరవిద్యోపాసనవలనజీవాత్మపరమాత్మఅంతగొప్పవాడవుతాడనిచెప్పడానికిప్రజాపతిఅలాచెప్పేడు.

**నేను**: "దహరాకాశము" హృదయముదగ్గరఉంటుందిఅనికదా,
అలాగయినప్పుడుదానిపరిమాణముఎంతఉంటుందికనుక,
దానినిఅఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడైనపరబ్రహ్మముఅనిఎలాచెబుతాము. అసలుబ్రహ్మఅంటేనేఅన్నిటికన్నపెద్దది, గొప్పది...అంటూఅర్థంచెప్పుకుంటాముకద!

**మామయ్య**: దానికోసంతరువాతసూత్రముచూడాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా?

**మామయ్య**:

## "అల్పశ్రుతేరితిచేత్తదుక్తమ్...1-3-20"

అంటే

అల్పశ్రుతేః: దహరాకాశమునుస్వల్పస్థానముననుండుదానినిగశ్రుతిచెప్పుచుండుటచేత

ఇతిచేత్: అనిఅనినచో

తత్ఉక్తమ్: అది (ఇంతకుముందు) చెప్పబడినది.

అనగా

దహరాకాశముస్వల్పస్థానముకలదిగశ్రుతియందుచెప్పియుండుటచేఅదిపరమాత్మకాదన్నచోదానినిగూర్చిఇంతకుముం దుచెప్పబడినది.

**అమ్మ:**

అపరిచ్ఛిన్నమైనపరమాత్మనుఅత్యంతపరిమితమైనదహరాకాశముఅనిచెప్పడముకుదరదంటేఆవివరణఇంతకుముందు చెప్పబడినదిఅంటే, ఎక్కడచెప్పేరుమామయ్యా!

**మామయ్య:** "సర్వత్రప్రసిద్ధ్యధికరణము" గుర్తున్నదా!

మనోమయాదివిశిష్టుడుగప్రసిద్ధముగాపరమాత్మయేచెప్పబడినట్లుగాచదువుకున్నాము. దానిలోఒకసూత్రమున్నది, "అర్భకౌకస్త్వాత్తద్వ్యపదేశాచ్చన్నేతిచేత్ననిచాయత్వాదేవమ్వ్యోమవచ్చ" అని.

ఆసూత్రమువద్ద "జ్యాయానంతరిక్షాత్ " మొదలైనశ్రుతులయందుపరబ్రహ్మబృహత్వము, అపరిఛిన్నతచెప్పబడినదికదా, అలాంటప్పుడుదానినిఅల్పపరిమాణముఅనిఅనడంఎలాకుదురుతుందిఅన్నప్రశ్నకుసమాధానంగా, "ఉపాసనాసౌలభ్యముకోసంపరబ్రహ్మనుస్వల్పపరిమాణముగలవానిగాఉపనిషత్చెప్పింది" అనివివరించేరు.

"అణోరణీయాన్మహతోమహీయాన్" అనికదాకఠోపనిషత్చెబుతుంది. అంటే "అత్యల్పమైనదానికంటేఅల్పమైనపరిమాణముకలవాడు" అంతేకాక "మిక్కిలిగొప్పదానికంటేగొప్పదైనవాడు" అనికదాఅర్థము. ఈవిషయమేశ్వేతాశ్వతరఉపనిషత్, తైత్తిరీయఉపనిషత్కూడాచెబుతాయి. మనముఊహించలేనిబృహత్పరిమాణముతోఅపరిచ్ఛిన్నమైనదానినిధ్యానించడంఎలాకుదురుతుంది.

"సర్వభూతానాష్మృద్దేశేఅర్జునతిష్ఠతి" అనిశ్రీకృష్ణభగవానుడుపరమాత్మహృదయప్రదేశమునందుఉంటాడుఅనిభగవద్గీతలోచెప్పేడుకదా! కనుకఇచట "దహరాకాశము" అవిద్యాదిదోషగంధముఎంతమాత్రమునులేని, స్వాభావికముగాతనకుమించినజ్ఞాన, బల, ఐశ్వర్య, వీర్య, శక్తి, తేజస్సులుఇతరములందెచ్చటనులేక, తనయందేగలఅపరిమితఉదారగుణసంపన్నుడు, పురుషోత్తముడుఅయినపరమాత్మనేచెబుతుంది.

"ఘ్నంతితేప్వైనమ్విచ్ఛాదయంతి" అనిఇతనినిచంపుచునేయున్నవి, ఇతనినికప్పివేయుచున్నవిఅనువాక్యములవలనతెలియవచ్చుకర్మనిమిత్తమైనశరీరముకలవాడును, తదుపరి, ఆపరమాత్మఅనుగ్రహమువలన "పరంజ్యోతిస్సు"

అనబడుపరమాత్మనుపొందిఅప్పుడుస్వస్వరూపముప్రకటితమవడంవలన,
అపహతపాప్మత్వాదిఅష్టగుణకఆవిర్భావమైనవాడుఅయినజీవాత్మ "దహరాకాశము" గాచెప్పబడలేదు.

**నేను**: మఱిఅల్పపరిమాణమువలనపరమాత్మగుణాలలోను, మహత్తులోనుసంకోచముఉంటుందా!

**మామయ్య**: ఉండదు. ఆపరమాత్మనుమనమనుభవించడానికిమనకుగలఅర్థిత్వ,
సామర్థ్యాలలోభేదాలుఉండవచ్చుననుకో.

**నేను**: అలాకాకుండాఈముక్తాత్మ, పరమాత్మఒక్కటేఅంటే, అప్పుడుదహరాకాశముపరమాత్మ,
ముక్తాత్మకూడాఅయిపోతుందికదా!

**మామయ్య**: ఆవివరాలుతరువాతిసూత్రములోచూడాలి.

**అమ్మ**: ఆసూత్రముఏమిటిమామయ్యా!

**మామయ్య**:

## "అనుకృతేఃతస్య.....1-3-21"

అంటే

తస్య: దహరాకాశముయొక్క

అనుకృతేఃచ: సామ్యముజీవునికికల్గుననిచెప్పబడుటవలన (దహరాకాశముజీవుడుకాదు)

అనగా

జీవుడుముక్తావస్థపరమాత్మతోసామ్యమునుకలిగియుండుననిచెప్పబడుటవలనదహరాకాశముజీవుడుకాదు.

**అమ్మ**: మామయ్యా! అసలుమావాడుఅడిగినప్రశ్న,
దానికిఈసూత్రమువలనదొరకేసమాధానముఅంతూపూర్తిగాఅర్థముకాలేదు. కొంచెంవివరించరా!

**మామయ్య**: ఏమీలేదమ్మా,
దహరాకాశముఅంటేపరమాత్మయేకానిజీవాత్మకాదుఅనికదామనముఇంతకుముందునిరూపించేము.
రామంఅనేదిఆజీవాత్మా, పరమాత్మాఒక్కటేఅయితేదహరాకాశముఅన్నదిజీవాత్మయేఅవుతుందికదాఅని.

**మామయ్య**: ఆప్రళయసమయంలోఈచిదచిత్తులన్నీసూక్ష్మరూపములోపరమాత్మతోఉంటాయనిచెప్పుకున్నాముకదా, అలాగేశబ్దములనగావేదముకూడాపరమాత్మతోనేఉంటుంది. అందువలననేలయముఅవుతుందిఅనిఅంటాముకానినాశముఅనికాదు. ఇంకఆప్రళయానంతరముపరమాత్మపూర్వమువలెజగత్తునుసృష్టింపబూని "బహుస్యామ్" అని "అనేకములుగాఅగుదును" అనిసంకల్పించితనయందుశక్తిమాత్రావశేషములుగాలీనమైయుండుభోగ్య, భోక్తృపదార్థజాతమునుఅంటేఅచిత్తును,చిత్తునువిభజించి, మహదాదులుగబ్రహ్మాండమునుఅంతటినీ, చతుర్ముఖబ్రహ్మనూపూర్వమున్నట్లేసృజియించివెనుకటివిశేషములతోకూడియున్నవేదములనుబయల్పరచిచతుర్ముఖబ్రహ్మకుఉపదేశించిపూర్వమువలెఅతనినిదేవాద్యాకారముగలజీవులనుసృష్టించుజగత్సృష్టికార్యమునందునియమిస్తాడు. దీనినే "ఆనుపూర్వి" అనిపూర్వమున్నట్లేఅనిచెబుతుందిశాస్త్రము. పరమాత్మతానుఆచతుర్ముఖబ్రహ్మకుఅంతరాత్మయైఉంటాడు. అంటేఆసమస్తజ్ఞానగుణకుడు, స్వరూపుడుఅయినపరమాత్మయేమళ్ళీసృష్టికార్యమంతాచేస్తాడులేదాచేయిస్తాడు. ఆయనకుతెలియకపోవడంఉండదుకదా. అందువలనమళ్ళీపూర్వములాగేఅన్నిలోకాలూ, ఇంద్రాదిదేవతలూఅన్నీసంభవముఅవుతాయి. పరమాత్మఅందిచ్చినవేదమునేచతుర్ముఖబ్రహ్మఅదేక్రమ, విశేషాలతోస్మరించి, పఠిస్తూ, పాటిస్తూఉండడమువలనవేదములుఅపౌరుషేయాలు, అంటేఒకజీవునిచేతకల్పించబడినవికాదు, పరమాత్మఉచ్ఛ్వాస, నిశ్వాసాలలాంటివి. అందువలనఅవినిత్యములే.

శ్వేతాశ్వతరఉపనిషత్ (6-18) "యోబ్రహ్మాణమ్విదధాతిపూర్వమ్యోవైవేదాంశ్చప్రహిణోతితస్మై" అనగా "ఎవడుచతుర్ముఖబ్రహ్మనుసృజియించిఅతనికివేదములనుఉపదేశించుచున్నాడో" అనుచుపరమాత్మయేశ్రుతిప్రదాతగాచెబుతుందికదా. పరమాత్మతోటేఎప్పుడూఉండేశ్రుతులనునిత్యములుకావుఅనిఅనలేముకదా. మనుస్మృతికూడా "ఆసీదిదమ్తమోభూతమ్ (మను 1-5)" మొదలుకొని " సోऽభిధ్యాయశరీరాత్స్వాత్సిసృక్షురివివిధాఃప్రజాః

అపఏవససర్జాదౌతాసువీర్యముపాసృజత్

తదండమభవద్దైమమ్సహస్రాంశుసమప్రభమ్

తస్మిన్యజ్ఞేస్వయమ్బ్రహ్మాసర్వలోకపితామహః"

అనగాపరమాత్మసంకల్పించితనశరీరమునుండినానావిధములైనప్రజలనుస్పజింపదలచిముందుగాజలమునుసృజించెను. ఆజలమునవీర్యమునుంచెను. అదిసువర్ణవర్ణముతోసూర్యప్రభకలబ్రహ్మాండమాయెను. ఆఅండమునసర్వలోకపితామహుడగుచతుర్ముఖబ్రహ్మజన్మించెను." అనిచెబుతుంది

ఇంకపురాణములవాక్యాలుచూద్దాము.

"తత్రసుప్తస్యదేవస్యనాభౌపద్మమజాయత. తస్మిన్పద్మేమహాభాగవేదవేదాంతపారగః

బ్రహ్మోత్పన్నఃసతేనోక్తఃప్రజాస్సృజమహామతే"

అనగా "యోగనిద్రలోనున్నపరమాత్మయొక్కనాభియందొకపద్మముపుట్టెను. ఆపద్మమునవేదవేదాంతపారగుడగుచతుర్ముఖుడుజన్మించెను. అంతటపరమాత్మఅతనికిప్రజలనుసృజింపుమనిపలికెను"

"పరోనారాయణోదేవఃతస్మాజ్జాతఃచతుర్ముఖః" అనగా "పరమాత్మఅయిననారాయణునివలనచతుర్ముఖబ్రహ్మపుట్టెను. "

"ఆదిసర్గమ్అహమ్వక్ష్యే" అనగా "మొదటిసృష్టిగురించిచెప్పుచున్నాను" అనిప్రారంభించి

"సృష్ట్వానారమ్తోయమస్తిస్థితోహమ్యేనస్యాన్మేనామనారాయణేతి

కల్పేకల్పేతత్రశయామిభూయఃసుప్తస్యమేనాభిజమ్స్యాద్యథాబ్జమ్

ఏవమ్భూతస్యమేదేవినాభిపద్మేచతుర్ముఖఃఉత్పన్నస్సమయాచోక్తఃప్రజాస్సృజమహామతే"

అనగా

నారమనబడుఉదకమునుసృజించినేనందులోనుండుటచేతకూడానాకునారాయణుడనుపేరుకల్గినది. నేనుప్రతికల్పమునందుఅందుశయనించుచున్నాను. యోగనిద్రయందుఉన్నప్పుడునానాభికమలమునచతుర్ముఖబ్రహ్మపుట్టెను. ప్రజలనుసృజింపమనిఆచతుర్ముఖబ్రహ్మకుచెప్పితిని"

ఇట్టిపురాణవాక్యములుఅన్నీప్రాకృతికప్రళయసమయమునసమస్తముపరమాత్మయందుండునని, పరమాత్మసంకల్పానుసారమేమళ్ళీసృష్టికార్యముజరుగుననీచెబుతాయి. అందుచేతవేదమునాశనముఅవడమూజరుగదు. చతుర్ముఖబ్రహ్మమారడమువలనసృష్టికార్యమునకుఇబ్బందీలేదు, ఎందుకంటేఅంతాజరిపించేదిఅవ్యయుడు, సమస్తజ్ఞానసంపన్నుడుఅయినపరమాత్మయేకదా!

**నేను**: తత్త్వత్రయములోఈమూలప్రకృతిపరిణామక్రమాన్ని, అంటేఅచిత్పదార్థముక్రమంగాఅవిభక్తతమస్సు, విభక్తతమస్సు, అక్షరము, అవ్యక్తము, గుణసామ్యస్థితి, తరువాతగుణవైషమ్యము, మూలప్రకృతి, తరువాతమహదహంకారాలూ, ఆఅహంకారమునుండివైకారికము, తైజసము, భూతాది, వీటినుండిమనశరీరాలూ, ఇంద్రియాలూ, మనస్సూ, అలాగేమొత్తం 14 లోకాలూ....ఇలావిశ్వముఅంతాఎలాతయారయిందోచెబుతారుకదా. ఇలాపురాణాలు, శాస్త్రాలూవేరువేరుగాచెప్పినప్పుడుఎలాఅర్థంచేసుకోవాలి?

**మామయ్య**: "అనుక్తమ్అన్యతోగ్రాహ్యమ్"అనిశ్రుతికివిరుద్ధంగాలేనప్పుడుమిగిలినఇతిహాస, పురాణాలవిషయముఅంగీకరించవచ్చును. తప్పులేదు. తత్త్వత్రయములోఆవిషయాలుఅన్నీచెప్పినది "అచిత్ప్రకరణము" లో. ఎందుకంటేఅక్కడచెప్పబడినది "అచిత్తు" గురించి, అందువలనపిళ్ళైలోకాచార్యులవారువివరంగాచెప్పేరు. ఇక్కడఆవివరాలన్నీఅక్కరలేదుకదా, ఆనుపూర్వంగాపరమాత్మసృష్టికార్యమునిర్వహింపజేస్తాడుఅన్నదేఇక్కడమనకుకావలసినది.

**నేను**: మీరిందాకాచెప్పిన "నిత్యప్రళయము" అంటేఈజీవులకుసంభవించేమరణాలనీ, "ఆత్యంతికప్రళయము" అంటేపరమపదముపొందడమనీకదాఅర్థము.

**మామయ్య**: అవును.

**నాన్నగారు:**కాని, కొన్నిబ్రహ్మవిద్యలలోఉపాస్యులుదేవతలు, ఉపాసనాఫలముదేవతాస్థానముఅనివిన్నాను. ఉదాహరణమునకు, మధువిద్యనుతీసుకో, దానిలోఉపాస్యుడుఆదిత్యుడు. ఉపాసనచేయడంవలనఫలముతరువాతవసువుగానో, రుద్రుడుగానో, ఆదిత్యుడుగానో, మరుత్తుగానోఅవడం. ఇదెలాఉంటుందంటేఒకకలెక్టరుగారు, తానుకలెక్టరుఅవడానికికలెక్టరునేప్రార్థించినట్లుంటుంది. అప్పటికేకలెక్టరుగాఉన్నవాడుకలెక్టరుఅవడానికిప్రార్థించడానికిఅవసరమూఉండదు, అంతేకాకఅలాచేయడంహాస్యాస్పదముకాదూ! అదిపదవతరగతిఉత్తీర్ణుడైనవాడు, పదవతరగతిఉత్తీర్ణుడవడానికిపదవతరగతిఉత్తీర్ణుడైనవాడినిప్రార్థించినట్లుంటుంది.

**మామయ్య**: ఆవివరాలకుతరువాతఅధికరణముచూడాలి.

**అమ్మ**: తరువాతిఅధికరణముఏమిటిమామయ్యా!

# 8.మధ్వధికరణము:

**మామయ్య**: మధ్వధికరణముఅని, దీనిలోపూర్వపక్షానికిరెండుసూత్రాలు, సిద్ధాంతముచెప్పడానికిఒకసూత్రముఉన్నాయి.

**అమ్మ**: మామూలుగా, ఇప్పటివరకూ, ఒకేసూత్రానికి, పూర్వపక్షముచెప్పి, తరువాతదానికేసిద్ధాంతముచెబుతారుకదా. అలాకాకుండా, ఈఅధికరణములోపూర్వపక్షానికిరెండుసూత్రాలూ, వాటిని, ఖండించిసిద్ధాంతాన్నిబలపరచడానికిఒకసూత్రమువేఱుగానుఉన్నాయన్నమాట. అదెందుకుఅలాగ!

**మామయ్య**: బావఇందాకాఅన్నట్లు, జైమినిమహర్షికూడాఅలాగేఅభిప్రాయపడ్డారట, అంటేదేవతలకుమధువిద్యలాంటిబ్రహ్మవిద్యలయందుఅధికారములేదని. అలాఆయనఅభిప్రాయాన్నిరెండుసూత్రాలలోముందుచెప్పి, తరువాతజైమినిమహర్షిగురువుగారైనవ్యాసులవారుతమఅభిప్రాయాన్నిమూడవసూత్రములోచెప్పేరు.

**అమ్మ**: ఈమధువిద్యఎందులోఉంది.

**మామయ్య**: చాలాబ్రహ్మవిద్యలలాగేఇదికూడాఛాందోగ్యోపనిషత్లోదే. మూడవఅధ్యాయములోవస్తుంది. నిజానికిఈప్రస్తావననాలుగువేదాలలోనుఉంది. ఆవిషయముఛాందోగ్యోపనిషత్లోమూడవఅధ్యాయములోపొందుపరచబడినదన్నమాట.

**అమ్మ**: ఏవిషయము?

**మామయ్య**: "అసౌవాఆదిత్యోదేవమధు" అంటూఆదిత్యుడుదేవతలకుమధువు. కిరణములుఆతేనెటీగలగ్రుడ్లు, ఆపట్టులోనుండునీటిఆవిరి, సూర్యునితాపమువలనఏర్పడిననీటికణాలుఅంటూఆదిత్యునిదేవతలయొక్క "మధువు" అనగాఅత్యంతభోగ్యమైనదానిగాఈఛాందోగ్యోపనిషత్మొదటిఖండములోచెప్పబడినది.

అలాగేఆఆదిత్యునికిరణములను, ఆయనవివిధభాగాలను, వాటివిశేషాలనూఅద్భుతంగావర్ణిస్తూతరువాతఖండాలుకూడాకొనసాగుతాయి.

ఆఐదవఖండములో

"తద్యత్ప్రథమమ్అమృతమ్తద్వసవఉపజీవంతిఅగ్నినాముఖేననవైదేవాఅశ్నంతినపిబంతిఏతదేవామృతమ్దృష్ట్వాతృప్యంతి
"

అనగా "మొదటపొందబడినఅమృతమైనమధువునుననుభవించుచూవసువులుఅగ్ని నిశిరస్సుపై (అనగాతపోऽగ్ని) గలిగినివసించెదరు. నిజమునకుఈదేవతలుమఱేమియుభుజింపరు, త్రాగరు, వారుకేవలముఈమధువునుచూచుటవలనతృప్తిపొందుచుందురు"

అని "ఆమధుపదార్థమునుచూచుటఅనగాఅనుభవించుటయేవారికినమ్మాళ్వారులన్నట్లుధారకము, పోషకముభోగ్యమునైఉంటుందని" చెబుతారు.

ఈఖండములోమూడవమంత్రములో

"సయఏతదేవమమృతమ్వేదవసూనామేవైకోభూత్వాగ్నినైవముఖేనఏతదేవామృతమ్దృష్ట్వాతృప్యతిసయఏతదేవరూపమ్అభిసంవిశంతిఏతస్మాత్రూపాదుదేతి"

అనుచుఎవరీఅమృతమునుఇట్లుపాసించుదురోవారు "వసువులు" అవుతారనితదుపాసనాఫలమునుచెబుతారు.

ఇలాగేతరువాతఖండాలలోఇలాఉపాసించినవారురుద్రులుగాఅవుతారనీ, ఆదిత్యులుగాఅవుతారనీఇలాచెబుతూసాగుతుందిఉపనిషత్తు.

**నేను**: వీరందరూఎవళ్ళు?

**మామయ్య**: మనముముప్పదిమూడుకోట్లదేవతలుఅనిఅంటూంటాముకదా, అంటేముప్పదిమూడుదేవతలవర్గములన్నమాట. ఈముప్పదిమూఋఅంటేఅష్టవసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు, ఇద్దరుఅశ్వినీదేవతలుఅనిచెబుతారు.
ఇక్కడవేఱ్వేఋగామధువునుఉపాసించినవారువేఱ్వేఋదేవతావర్గాలుఅవుతారుఅనిచెబుతున్నారన్నమాట.

**నేను**: ఓహో, అర్థమయింది, ఈమధువిద్యనుఅభ్యసించి, ఉపాసిస్తేఆయాదేవతలుఅవుతారన్నమాట. మఱి...

**మామయ్య**: మధువిద్యకూడాబ్రహ్మవిద్యఅనిమరచిపోకూడదు.
బ్రహ్మవిద్యఅన్నతరువాతబ్రహ్మగురించిఉపాసనఅవాలి, బ్రహ్మానందమేఫలముకావాలి.
అదిమరచిపోతేఇలాంటిచిక్కులేవస్తాయి.

**నేను**: కాని, మీరుచెప్పినదానినిబట్టిఇక్కడఆఱెండూవర్తించవు. ఉపాసించేదితేనెను,
సరేఆమధువుఅంటేఆదిత్యుడుఅనిమొదటమంత్రములోచెప్పేరుకనుకఆదిత్యుడినేఅనుకోండి, ఆయనాఒకదేవతే.
ఇంకఉపాసనకువసువో, రుద్రుడో, ఆదిత్యుడోఅవడంఅదేఏదోఒకదేవతఅవడంఅంటేఫలితమూదేవతారూపాన్నిపొందడం, అంతేకదా!

**మామయ్య**: ఆవిషయముతెలుసుకొనేందుకేమనముఅధికరణముచదువుకొనేది.

**అమ్మ**: చెప్పండిమామయ్యా! అందులోమొదటిసూత్రముఏమిటి?

**మామయ్య**:

## "మధ్వాధిష్వసంభవాదనధికారజ్జైమినిః...1-3-30"

అంటే

మధుఆదిషు: మధువిద్యమొదలగుబ్రహ్మవిద్యోపాసనములయందు,

అసంభవాత్: వస్వాదిదేవతలకుఉపాసనాయోగ్యతసంభవింపదు, కావున

అనధికారమ్: వారికిబ్రహ్మవిద్యాధికారములేదని

జైమినిః: జైమినిముని

(తలచుచున్నారు)

అనగా

మధువిద్యమొదలగుబ్రహ్మవిద్యలఉపాసనములయందువస్వాదిదేవతలకుఉపాసనాయోగ్యతసంభవింపదుకనుకదేవతలకుబ్రహ్మవిద్యాధికారములేదనిశ్రీజైమినిమునితలచుచున్నారు.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**:

మనంముందుఅనుకొన్నట్లుగావస్వాదులుమధువిద్యఉపాసనవలనతిరిగివస్వాదిపదవులనుసంపాదించుకుంటారుఅంటేఆబ్రహ్మవిద్యవ్యర్థమేకదా! ఈమధువిద్యయందు,
"ఋగ్వేదాదులలోప్రతిపాదింపబడునట్టికర్మమునుఅనుష్ఠించుటచేసంపాదింబడునదియును,
కిరణములద్వారాపొందబడునట్టిరసమునకుఆశ్రయమగుటచేమధువనిపిలువబడునట్టియునుఅయినఆదిత్యునియొక్కకిరణములువస్వాదులచేభుజింపబడునవిఅనినట్లుఉపాసింపవలసినవిఅనీ, అందులకుఫలమువస్వాదిపదవిఅనీ"
ఛాందోగ్యోపనిషత్చెబుతుందికదా.

ఈఆదిత్యుడుదేవతలకుమధువని ("**అసౌవాఆదిత్యోదేవమధు**") ప్రారంభించి
"మొదటపొందవలసినఅమృతమునువసువులుఅనుభవించుచున్నారని"
చెప్పి("**తద్యత్ప్రథమమ్అమృతమ్తద్వసవఉపజీవంతి**") అనిచెప్పి
"ఎవడీఅమృతమునుఇట్లుఉపాసించుచున్నాడోఅతడువసువులలోఒక్కడైఅగ్నిద్వారాఅమృతమునుచూచితృప్తుడవుతు

న్నాడు" ("సయఅతదేవమమృతమ్వేదవసూనామేవైకోభూత్వాఅగ్నినైనముఖేనైతదేవామృతమ్దృష్ట్వాతృప్యతి") అనిచెబుతున్నాయిఈమంత్రాలు. దీనినిబట్టి "మధ్వాదివిద్యలకుదేవతలకుఅధికారముఉండడానికిఅవకాశములేదుకనుకదేవతలకుబ్రహ్మవిద్యలకధికారములేదుకదా" అనిజైమినిమునిఉద్దేశ్యముఅనిచెబుతున్నారు.

**నేను:** అంతేకాక, దేవతలుతమఉజ్జీవనముకోసందేవతలకుకాకుండాపరమాత్మనుకదాఉపాసనముచేయవలసినది, ఒకమేనేజరుతనపదోన్నతికిమరొకమేనేజరుకుకాకఉన్నతాధికారికిఅదే CMD గారికికదాతనవినతిపత్రముసమర్పించవలసినది!

**మామయ్య:** ఆవిషయముతరువాతసూత్రములోచెబుతున్నారు..

**అమ్మ:** ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య:**

## "జ్యోతిషిభావాచ్చ...1-3-31"

అంటే

జ్యోతిషి: పరమాత్మవిషయమునందు

భావాత్: దేవతలకుఉపాసనముఉండుటవలన

చ: కూడ

(దేవతలకుబ్రహ్మవిద్యాధికారములేదు).

అనగా

పరమాత్మోపాసనముదేవతలకుఉన్నట్లు (శ్రుతులవలన) తెలియుటవలనకూడఈమధువిద్యాదిబ్రహ్మవిద్యలఉపాసనమునకుదేవతలకుఅధికారములేనట్లుతెలియుచున్నది.

**అమ్మ:** కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య:** బృహదారణ్యకోపనిషత్తు "తద్దేవాజ్యోతిషాజ్యోతిఃహోపాసతేఽమృతమ్" (బృ 6-4-16) అని "దేవతలుఆపరమాత్మనుజ్యోతిస్సులకుజ్యోతిస్సుగను, ఆయుస్సునుగను, అమృతమునుగనుఉపాసించుచున్నారు" అనిచెబుతుంది. ఈపరబ్రహ్మోపాసనముమనుష్యులకు, దేవతలకుఒక్కటేఅయినా,

దేవతలనుపరబ్రహ్మోపాసకులుగాప్రత్యేకించిచెప్పుటవలనదేవతలుపరబ్రహ్మోపాసకులేఅవాలికాని,
ఇతరదేవతేపాసకులుకారనితెలుస్తోందికదా. ఒకసైనికుడు, ఆసేనాసమూహనాయకునికి,
రాజుగారికిఇద్దరికీనమస్కారంచేయాలి.
కానిఒకసేనాసమూహనాయకుడురాజుగారికిమాత్రంనమస్కారంచేస్తేచాలుఅన్నట్లుగా.
అందువలనవస్వాదిదేవతలకుఈమధువిద్యాదులఉపాసనకుఅధికారములేదుఅంటారుజైమినిముని.

**అమ్మ**: బాగానేఉంది. మఱిదీనికిభగవద్రామానుజులుఏమిసమాధానముచెప్పేరో.

**మామయ్య**: దానికితరువాతసూత్రముచూడాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "భావమ్తుబాదరాయణో ఽస్తిహి...1-3-32"

అంటే

భావమ్: (వస్వాదిదేవతలకుమధువిద్యాదులఉపాసనవిషయంలోఅధికారముండుటయను)భావమును

బాదరాయణః: వ్యాసమహర్షి (తలచుచున్నాడు)

అస్తిహి: (అట్టిస్థితివారికి) కలదుకదా!

అనగా

వస్వాదిదేవతలకుమధువిద్యాదులఉపాసనకుఅధికారమున్నట్లువ్యాసులవారుతలచుచున్నారు.
అట్టిస్థితివారికికూడకలదుకదా!

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: ఇక్కడరెండుసందేహాలున్నాయికదమ్మా!

ఉపాసనచేయబడేదిదేవతయేనాలేకపరమాత్మయాఅన్నదిమొదటసందేహము.

"అసావాఆదిత్యోదేవమధు" అనికదావాక్యము. అంటేఈఆదిత్యుడుదేవతలకుమధువువలెభోగ్యమైనది,
అనిచెప్పిఆమధువుయొక్కఉపాసనగురించిచెప్పేరు.
ఒకవేళఆఆదిత్యుడేమరొకదేవతఅయితేదేవమధుఅనిదేవతలకుభోగ్యమైనవానిగాచెప్పడంఎందుకు,

అంటేఅక్కడచెబుతున్నదిమరొకదేవతకాకకారణరూపముగానున్నపరబ్రహ్మాన్ని అన్న మాట. సంధ్యావందనములో "**అసావాదిత్యోబ్రహ్మ**" అనిచెబుతాముకదా, అంటేఈకనబడేఆదిత్యుడేపరబ్రహ్మఅనిఅర్ధము. అందుకే "**ధ్యేయఃసదాసవితృమండలమధ్యవర్తీనారాయణ**" అనిసూర్యమండలాంతర్వర్తిఅయినఆదిత్యుడినిచూస్తూనారాయణుడినేమనంసంధ్యావందనంసమయంలోధ్యానిస్తాము. సంధ్యావందనముప్రారంభములోకూడా "**అపవిత్రఃపవిత్రోవా....యఃస్మరేత్పుండరీకాక్షమ్సబాహ్యాభ్యంతరఃశుచిఃపుండరీకాక్ష...**" అంటూసూర్యమండలాంతర్వర్తిఅయినపుండరీకాక్షుడైననారాయణునిఉద్దేశించిఆయననామస్మరణవలనబాహ్యాభ్యంతర శుచిత్వముకలుగుననిచెప్పి, ఆనామమునుమువ్మారుతలచుకొని, శిరస్సుపైజలములుప్రోక్షణచేసుకుంటాము. గాయత్రీమంత్రములోకూడా "**తత్సవితుర్వరేణియమ్భర్గోదేవస్యధీమహి**" అన్నప్పుడుధ్యానించబడేదిపరబ్రహ్మమైననారాయణుడే. ఈవిషయమే "**అథతతఊర్ధ్వఉదేతి**" (ఛా. ఉ. 3-11-1) మొదలైనమంత్రాలుకూడాఇక్కడచెబుతున్నాయి. ఒకవేళదేవతలలోఆదిత్యుడినేఉపాసనచేయాలనిఅంటేద్వాదశాదిత్యులలోఏవరినోచెప్పాలికదా. అలాసామాన్యనామవాచకమువాడితేసరిపోదు.

అందువలనఇక్కడఉపాస్యుడుపరమాత్మయేతప్పదేవతలలోఒకరైనఆదిత్యుడుకాదు.

ఇంకరెండవసందేహము, ఇట్లుకారణావస్థలోనున్నఆదిత్యాంతర్వర్తిగా, కార్యావస్థలోపరమపదమునందుండుపరబ్రహ్మముగా, ఇలారెండుఅవస్థలుగలపరమాత్మనుఉపాసించువాడుకల్పాంతమందుపొందునదివస్వాదిరూపమేనాఅని. ఈమధువిద్యకూడాబ్రహ్మవిద్యఅవడంవలన, దీనికిఫలమువేరొకటికాకపరబ్రహ్మానుభవమేఅయిఉండాలి. కాని, కొందరుతాములౌకికసుఖములననుభవించి, అటుపిమ్మటపరబ్రహ్మానుభవముపొందగోరవచ్చును. ఉదాహరణమునకుధృవుడుతనతండ్రిఅంకమునుఆశించగావానిపినతల్లి "నీకుతండ్రిఅంకముగానిరాజ్యముగానిపొందుటకుఅర్హతలేదు" అనిపొమ్మంటుంది. అప్పుడుధృవుడుతీవ్రమైనతపస్సుచేసిశ్రీమన్నారాయణునిప్రత్యక్షముచేసుకుంటేఅప్పుడుపరమాత్మధృవునికోరికమేరకు అత్యున్నతస్థానమునుఇవ్వడంతోబాటు, ధృవునికిఅతనితపస్సునకుకారణమైనఆయనతండ్రిరాజ్యాధికారముకూడాఇచ్చి, ఆరాజ్యపాలనమైనపిదపతానుఅత్యున్నతస్థానాన్నికూడాపొందవచ్చును" అనిచెబుతాడు.

అదేవిధంగాకొందరుకల్పాంతములోదేవసుఖములననుభవించిఅటుపిమ్మటపరమాత్మానుభవముపొందగోరవచ్చును. పరమాత్మానుభవముకాకదేవతాసుఖములనుఇష్టపడేవారున్నారాఅంటేఅటువంటికొందరైనాఉండవచ్చుకదా.

అందువలన, అట్టివారుకల్పాంతములోవస్వాదిరూపముపొంది, అదిముగిసినతరువాతపరబ్రహ్మానుపొందుతారన్నమాట.

"నహవాఆస్మాఉదేతిననిమ్రోచతిసకృద్ధివాహైవాస్మైభవతియఏతామేవమ్బ్రహ్మోపనిషదమ్వేద (ఛా.ఉ. 3-11-3)"
అనగాఎవడుఈమధువిద్యారూపమైనబ్రహ్మోపాసనమునుఅధిష్టించుచున్నావానికిసూర్యుడుఉదయించినను, అస్తమించిననుఒక్కటే.
అతనికెల్లప్పుడుపగలుగనేఉండునుఅనుశ్రుతివాక్యములోమధువిద్యబ్రహ్మోపాసనయందేచెప్పబడింది.
"నతత్రసూర్యోభాతి..." అనుశ్రుతివాక్యముగుర్తుందికదా,
ఇట్లుఆదిత్యాదులలెక్కలేకుండాఎల్లప్పుడూస్వయంప్రకాశకముగానుండుశతానీకకోటిసూర్యసమప్రభుడు, పరమపదనాథుడైనపరమాత్మయే. అంటేఈమధువిద్యాఫలముచివరకుపరబ్రహ్మప్రాప్తియేనన్నమాట.

అంటేవస్వాదిత్యరూపమగుఫలముబ్రహ్మప్రాప్తితోముగుస్తుందనితెలుసుకోవాలి.
వస్వాదులకుభోగ్యభూతమైనఆదిత్యాంశమునుగురించిచెప్పబడినఉపాసనముకూడాఅట్టిఅవస్థలోబ్రహ్మముగురించియేఅనిమననముగుర్తించాలి.

అందుకేబృహదారణ్యకోపనిషత్తులో "తద్దేవాజ్యోతిషాజ్యోతిః" అనిదేవతలుపరమాత్మనేఉపాసించుచున్నట్లుచెప్పినది.
"మధ్వాదిషు ...బ్రహ్మణఏవసర్వత్రనిచాయత్వాత్"
అనిమధ్వాదిబ్రహ్మవిద్యలలోఉపాసించబడునదిపరబ్రహ్మయేననివృత్తికారులైనభగవద్బోధాయనమహర్షికూడనిష్కర్షించేరు.

అందువలనఈమధ్వాదిబ్రహ్మవిద్యలలోఉపాస్యుడుపరబ్రహ్మయే, ఆఉపాసనాఫలముకూడపరబ్రహ్మప్రాప్తియే.
కనుకదేవతలకుఈబ్రహ్మవిద్యలవిషయంలోఅధికారముఉన్నది,
ఇంకఈవిద్యలకేఉన్నప్పుడుమిగిలినబ్రహ్మవిద్యలవిషయంలోసంశయముఅక్కరలేదుకదా!

**నేను**: ఇంతకుముందు "హృద్యపేక్షయాతుమనుష్యాధికారత్వాత్"
అనేసూత్రముదగ్గరమనుష్యులందరకూపరబ్రహ్మహృదయమువద్దవేంచేసియున్నట్లుచెప్పినప్పుడు,
వేదాంతశాస్త్రముమనుష్యులగురించికనుకవారికివేదాంతశాస్త్రోపదేశవిషయంలోఅధికారమున్నట్లుఅర్థమయింది.
అంటేఈబ్రహ్మవిద్యలవిషయంలోకూడాఅందరుమనుష్యులకూఅధికారముంటుందా! అంటేశూద్రాదులకుకూడా!

**మామయ్య**: ఈప్రశ్నఅప్పుడేఅడుగుతావనుకున్నాను, ఇదికొంచెంసున్నితమైనవిషయము,
ఈవిషయానికిమనముతరువాతఅధికరణముచూడాలి. అదిమరొకరోజుచూద్దామా, ఇప్పటికేఆలస్యమైపోయిందికదా!

**అమ్మ**: అలాగేమామయ్యా, ఈరోజుమేముప్రమితాధికరణాన్ని, దానికేఅనుబంధములైనదేవతాధికరణాన్ని, మధ్వధికరణాన్నితెలుసుకున్నాము.

"ప్రమితాధికరణము" లోహృదయమువద్దనుండేపరమాత్మఅంగుష్ఠమాత్రుడనిశ్రుతులవలనతెలుస్తోందని,
వేదాంతశాస్త్రముమనుష్యులకువర్తించడంచేత "అంగుష్ఠమాత్రఃపురుషః"
అనువిషయముమనుష్యులకువర్తిస్తుందికానిఉపాసనాసామర్థ్యములేనిపశు, పక్ష్యాదులకువర్తించదనీచెప్పారు.

ఈబ్రహ్మవిద్యాధికారముదేవతలకుకూడావర్తించుననివ్యాసులవారిఅభిప్రాయమనీ, ఎందుకంటేవారికికూడాఅర్థిత్వ,
సామర్థ్యాలుఉంటాయని, అనేకశ్రుతివాక్యాలుఆవిషయమేచెబుతాయనీ,
యజ్ఞాదికర్మలసందర్భములోఒకేదేవతకుఅనేకయజ్ఞములవద్దసిద్ధమగుటకుతగినసామర్థ్యముఉంటుందికనుకవారికిశరీరముఉండకపోవుటవలనవారికిబ్రహ్మవిద్యలయందుఅధికారముండదాఅన్నసంశయానికిసమాధానముగావారుశరీరముకలిగియుండి, అనేకశరీరములుకూడధరించగలరనీ,
శరీరముకలిగియుండుటవలనవారినిత్యత్వమునకుప్రమాదముకలుగునాఅన్నసంశయమునకుసమాధానముగాఒకదేవతాపదవినిఅధిష్ఠించినజీవునిఆయుఃప్రమాణముపూర్తిఅయి, ఆజీవుడుఆపదవినివిడచిపోయినను,
వేరొకజీవుడుఆపదవియందుఅట్టిశరీరముతోనేబ్రహ్మచేనియమించబడడంవలనఆయాదేవతలనిత్యత్వానికిభంగమువాటిల్లదనీ,
సృష్టియందువివిధశబ్దస్మరణమువలనవివిధపదార్థములుసృజింపబడడంచేతశబ్దముయున్నఎడలపదార్థములఅస్తిత్వముకూడసంభవమని, అందువలనశబ్దములనగావేదమువలెనేదేవతాద్యాదులుకూడనిత్యములుగాపరగణించాలనీ,
నైమిత్తికప్రళయసమయంలోకూడాభూర్భువస్సువలోకములులయముచెందినా,
తదనంతరముమళ్ళీయథాప్రకారముఉత్పన్నములవుతాయనీ,
ఈసమయములోకానిప్రాకృతికప్రళయసమయములోకానిఅవ్యయుడైనపరమాత్మచేసంరక్షింపబడుటచేతవేదములనిత్యత్వానికేమీభంగముకలుగదనీ,
ప్రాకృతికప్రళయానంతరముమళ్ళీపరమాత్మసంకల్పముచేతతదర్హుడైనవేరొకజీవుడుచతుర్ముఖబ్రహ్మగాపరమాత్మచేసృష్టింపబడిపరమాత్మచేవేదరాశినిపొంది, మరలయథాప్రకారము,
శ్రుత్యనుసారముగాసృష్ట్యాదివ్యాపారములుకొనసాగిస్తాడుకనుకవేదములకుగాని,
చతుర్ముఖాదిదేవతావర్గములకుగానినిత్యత్వభంగముండదనీ, శ్రుతి,
స్మృత్యాదులుఇదేవిధముగాచెప్పియుండుటవలనఈవిషయములోఏమియువిరోధములేదని,
దీనినిబట్టిదేవతలుమొదలగువారికిఅర్థిత్వ,
సామర్థ్యములుండుటసంభవమగుటచేతవారికినిబ్రహ్మవిద్యయందుఅధికారముకలదనిదేవతాధికరణములోతెలుసుకున్నాము.

మధువిద్యమొదలైనబ్రహ్మవిద్యలయందుఉపాస్యుడు "ఆదిత్యుడు" అనుమణియొకదేవతయా,
ఆబ్రహ్మవిద్యాఫలమువస్వాదిదేవతాస్థానమాఅన్నసంశయములకుసమాధానముగాఆవిద్యయొక్కఉపాస్యుడుకారణరూపములోనున్నఆదిత్యమండలాంతర్వర్తిఅయినపరమాత్మయేఅని,
ఆవిద్యలఅంతిమఫలముకూడపరబ్రహ్మప్రాప్తియేఅనిఅందువలనమధువిద్యమొదలగుబ్రహ్మవిద్యలయందుకూడదేవతల

కులర్థిత్వ, సామర్థ్యాలుఉండడానికిఏమీఅభ్యంతరములేదుకనుక, దేవతలకుబ్రహ్మవిద్యోపాసనయందుఅధికారముకలదని "మధ్వధికరణము" లోతెలిసినది.

**మామయ్య**: బాగాచెప్పేవమ్మా.

**అందరూ**:

**యోనిత్యమచ్యుతపదాంబుజయుగ్మరుక్మవ్యామోహతఃతదితరాణితృణాయమేనే....."**

---

## 9.అపశూద్రాధికరణం:

**నాన్నగారు**. దాసోహమ్బావా,

**మామయ్య**: దాసోహమ్, రండి, కులాసాగాఉన్నారా!

**అమ్మ**: సేవిస్తున్నాముమామయ్యా, ఈరోజుమీరుచెప్పేవిషయముఅదే "శూద్రులకుబ్రహ్మవిద్యాధికారము" గురించిమావాడుచాలాఆసక్తితోఉన్నాడు.

**మామయ్య**: ఏం, ఎందుకని,

**నేను**: నన్నుకొన్నాళ్ళనుండివేధించేకొన్నిప్రశ్నలకుసమాధానముదొరుకుతుందనిమామయ్యా, మనవర్ణవ్యవస్థమనజాతినిపక్షపాతముతోవిభజనచేసిందని, దానికికారణముమనశాస్త్రాలనిమాస్నేహితులుచాలామందిఅంటూంటారు....

**మామయ్య**: మీస్నేహితులసంగతిసరే, నువ్వేమనుకుంటున్నావు,

**నేను**: కొంతవరకూవారుచెప్పేదినిజమేననిపిస్తుంది, మనమనుష్యులలోభేదాలకుఈవర్ణవ్యవస్థేకదాకారణము.

**మామయ్య**: మనుష్యులలోనేకాదుసృష్టిలోనేభేదాలుఉన్నాయికదా. ఒకఆడమనిషి, మగమనిషిలేకుంటేసృష్టికార్యమేజరుగదు, అలాగేఒకమనిషికీమరొకమనిషికీతేడాసృష్టిలోఉంటూనేఉంటుంది.

**నేను**: సర్వమానవసమానత్వము, సౌభ్రాతృత్వముఎలాకుదురుతాయిఇలాతేడాలుఉంటే.

**మామయ్య**: నువ్వుచేతితోపనిచేయడానికిఅయిదువ్రేళ్ళూకావాలి. అలాగనిఅయిదువ్రేళ్ళూఒక్కలాఉంటాయనికాదు. వాటిలోఒకటిగొప్ప, ఒకటితక్కువఅనికూడాఅనుకోకూడదు. దేనిపనిదానిదేకదా. అన్నీఒక్కలాగేఉంటేనీచేతికిపనిచేయడంకష్టమైపోతుంది.

**నేను**: అంటేఈవర్ణవ్యవస్థకూడాసమాజములోఒక్కొక్కళ్ళూఒక్కొక్కపనిచేయడానికిఏర్పాటుచేయబడినదిఅంటారు, అంతేనా!

**మామయ్య**: నేనుఅనడంకాదు, శ్రీకృష్ణభగవానుడేఅన్నాడుభగవద్గీతలో. "చాతుర్వర్ణమ్మయాసృష్టమ్గుణకర్మవిభాగశః" అని. అంటేవారివారిగుణములనుబట్టిచేతలనుబట్టినాలుగువర్ణములుగాసృష్టిచేసేనుఅని.

**నేను**: సృష్టిఅంటేచేతనా, చేతనాలన్నిటిలోనూఈవర్ణవిభాగముఉన్నదా!

**మామయ్య**: ఉన్నదనేపెద్దలుచెబుతారు. ఉదాహరణకువేదాలలోకూడాసామవేదమునుబ్రాహ్మణవేదమనీ, యజుర్వేదమునుక్షత్రియవేదమనీ, ఋగ్వేదాన్నివైశ్యవేదమనీ, అధర్వవేదాన్నిశూద్రవేదమనీచెబుతారు. దానికిఅర్థముసామవేదాన్నిబ్రాహ్మణులు, అధర్వవేదాన్నిశూద్రులుఅధ్యయనముచేయాలనిఅర్థముకాదు. అదివాటివాటిగుణ, కర్మలబట్టిచేయబడినవిభాజనముమాత్రమే. వాటిలోఒకటిగొప్ప, ఒకటితక్కువఅనికూడాఅనుకోకూడదు.

**నేను**: అంటేమనష్యులలోకూడాబ్రాహ్మణులుమిగిలినవారికంటెగొప్పఅనిఅనుకోకూడదుఅంటారు, మఱిఅలాగయితేవేదాలుఅవీమిగిలినచదువకూడదుఅనిఅంటారు, అంటేబ్రాహ్మణులకుపెద్దపీటవేసినట్లుకాదా, ఇదిపక్షపాతముచూపడంకాదా!

**మామయ్య**: నువ్వుచెప్పినదిపూర్తిగాసరికాదు. వేదాలవిషయములోబ్రాహ్మణులకువేదములుఅధ్యయనముచేయుట, ఇంకొకరికిఅధ్యాపనముచేయుట, వేదవిహితమైనయజ్ఞముచేయుట, చేయించుట, శాస్త్రవిహితమైనదానముచేయుట, గ్రహించుటఅనుషట్కర్మలయందుఅధికారముంటుంది. క్షత్రియ, వైశ్యులకుయజ్ఞముచేయుట, అధ్యయనముచేయుట, దానముచేయుటఅనుకర్మలకేఅధికారముఉంటుంది. శూద్రులకుఈఅధికారములుఉండవుఅనిశాస్త్రము.

**నేను**: ఇదిపక్షపాతబుద్ధివలనకాదా, ఇదిసమాజంలోసమానత్వానికిగొడ్డలిపెట్టుకదా.

**మామయ్య**:
శాస్త్రముమనముఇంతకుముందుఅనుకున్నట్లుఒక్కొక్కరికీవారివారిగుణాలనుబట్టిఒక్కొక్కఅధికారమునుచెప్పింది

దేశపరిపాలన, రక్షణచేయడానికిక్షత్రియులకుఅధికారమున్నది. బ్రాహ్మణులకుకాదు. అలాగేధనార్జన, సంపదనునిర్వహించుటమొదలైనపనులకువైశ్యులకుఅధికారము. బ్రాహ్మణులుఆకార్యమువర్జ్యము.

అలాంటప్పుడుదానినీపక్షపాతమనేఅందామా. మనముఅలాఅర్థంచేసుకోకూడదు.
సమాజములోవేర్వేరువిధినిర్వహణలకువేర్వేరువర్గాలుఅవసరము. ఒకపరిశ్రమలోడిజైన్కిఒకరూ,
తయారుచేయడానికిమరొకరూ, అమ్మడానికివేటొకరూ, ధననిర్వహణకుఇంకొకరూఉన్నట్లన్న మాట.
వారికిఆయాపనులలోకౌశల్యము, సామర్థ్యముఅవసరము. ఈకౌశల్య, సామర్థ్యాలుఒక్కరోజులోఏర్పడేవికాదు, ఆహార,
వ్యవహారాలలోఎన్నోనియమాలనుకొన్నిఏళ్ళో, తరాలోపాటించడంవలనసంపాదించకోబడేవి.
ఒకఒలింపిక్స్లోపరుగుపందెమునకుపాల్గొనేక్రీడాకారుడికిఎన్నేళ్ళోక్రమబద్ధమైనఆహారము, దినచర్య,
బ్రహ్మచర్యములాంటినియమాలుపాటించవలసిఉంటుంది.
ఇన్నిపాటించినామనదేశంనుండిఒక్కఆటగాడూప్రథముడుగాగెలవలేకపోవచ్చు, ఏఆఫ్రికానుంచో,
అమెరికానుంచోక్రీడాకారుడుగెలవవచ్చు. ఎందువలన? ఆఆహార,
వ్యవహారాలలోనియమాలుకూడాఒకతరానివిసరిపోలేదన్నమాట.
అలాగేచదరంగంఆటకుఆఆఫ్రికానుండిక్రీడాకారుడుఎంతకష్టపడినాసెగ్గలేకపోవచ్చు. జెనెటిక్స్అంటారేమీరు,
దానిమీదకూడాఆధారపడిఉంటుందివారివిజయం.
చిన్నకుక్కలప్రదర్శనకేమూడుతరాలముందుదాకాకుక్కలయొక్కజాతినిచూస్తారు.
రేసులలోగుఱ్ఱంమీదపందెంకాయడానికిఏడుతరాలదానిపూర్వచరిత్రచూస్తారు.
మఱిఏచిన్నపనిలోనైనానైపుణ్యముకావాలంటేఅనుకున్నవెంటనేఅదిరాదుకదా!

**నేను**: అంటేఈవర్ణవ్యవస్థఅంతాసామాజికవికాసముకోసం, వైయక్తికసౌకర్యముకోసంఅంటారు. కాని,
దీనినిబ్రాహ్మణులలాంటిఅగ్రవర్ణాలవారుతమఔన్నత్యముకోసంశాస్త్రాలనుకల్పించివాటినిఉపయోగించుకుంటూపక్షపాతం
తోమిగిలినవర్ణాలవారినిదోపిడీచేసేరుఅంటారే!

**మామయ్య**: అగ్రవర్ణము, అధమవర్ణముఅనికల్పించినదిమనముకాదుఆంగ్లేయులు.

విభజించిపాలించడంవారికేచెల్లింది. అందుకోసంఈమనవర్ణవ్యవస్థనువాళ్ళువాళ్ళప్రయోజనంకోసంవాడుకున్నారు.
లార్డ్రిస్లీఅనేతెల్లదొరమనదేశానికి
19వశతాబ్దముప్రారంభంనుండిజనాభాగణాంకాలకోసంగణాంకాలకమీషనరుగావచ్చిఆయనగణాంకాలుతయారుచేసినప్పుడుకొన్నివేలరకాల castes ప్రవేశపెట్టి, వాటినిఆరోహణక్రమంలోతనఇష్టంవచ్చినట్లుఏర్పాటుచేసి,
మనందరినీఆచట్రంలోఇరికించేడు. "భారతీయులకువాళ్ళ caste ఏదోవాళ్ళకేతెలియదు, నేనేవాళ్ళ caste
నిర్ణయించేను" అనిచెప్పుకున్నాడామహానుభావుడు. దేశనాగరికులముకావాలంటేఏదోఒక caste
లోఉండాలికనుకమనమూఆచట్రములోబంధింపబడ్డాము. అలాబంధింపబడనివారిని "థగ్స్" అనీ "అనాగరికులు"
"ఆదిమానవులు"అనీనిర్ణయించేడాయన. అసలు caste పదమేమనదికాదు, పోర్చుగీసువారిది.
దానినిస్వతంత్రంతరువాతకూడామనవాళ్ళువారి, వారిప్రయోజనాలకోసంవాడుకుంటున్నారనుకో.
మనదేశంలోఉన్నవృత్తివిద్యలూ, ఎన్నోతరాలుగావచ్చినకౌశల్య, నైపుణ్యాలూనాశనంచేసి,

తమయంత్రాగారాలకుపనికల్పించడంకోసంకూడాచేసినఆంగ్లేయులకుతంత్రముఇది.
ఈవృత్తివిద్యలుచేసేవాళ్ళందరూతక్కువవర్ణాలవారనీ, చదువుకొనేవారేఅగ్రవర్ణాలవారనీమభ్యపెట్టి,
మనశాస్త్రవిషయాధ్యనాలన్నీపనికిరావనిమంటగలిపి,
వారికార్యాలయాలలోగుమాస్తాపనిచేయడానికితగినచదువులనుమనకునేర్పించిశాశ్వతంగామనలనుశారీరకంగానేకాక
మానసికంగాకూడాబానిసలనుచేసినవారుతెల్లదొరలు.
ఇంకామనమువారిమాయాజాలమునుండిబయటకురాలేకకొట్టుకుంటున్నాము. కాని,
ఆరంగుటద్దాలలోంచిచూస్తూమనవర్ణవ్యవస్థనుదోషపూరితముఅనడంసరికాదు.

**నేను**: మఱి, ఒకకులమువారుమరొకకులమువారినిదోపిడీచేసుకునేందుకుఈవ్యవస్థేకారణముఅంటారే.

**మామయ్య**: మానవునిలోస్వార్థముఉన్నంతకాలముఏవ్యవస్థనైనాతనస్వార్థానికివాడుకొనేప్రయత్నమేచేస్తాడు.
ఇదిఒకదేశానికీ, ప్రాంతానికీపరిమితముకాదు. ఈసమస్యమనముపాశ్చాత్యదేశాలలోకూడాచూస్తాము.
దానికికారణముమనఈమానవజన్మానికిపరమప్రయోజనాన్నిగుర్తించకపోవడం.
ఒకగుఱ్ఱముఒకగాడిదతోసంగమిస్తేసామాన్యంగాపుట్టినపిల్లఎక్కువకాలంబ్రతుకదు.
అంటేజంతువులలోసంకరకరణముసామాన్యముగాఫలించదు,
ఆయాజంతువులుకూడాప్రకృతినియమాలననుసరించేప్రవర్తిస్తాయి. కాని,
మానవునికిమాత్రంబుద్ధినిచ్చిపరమాత్మఆబుద్ధితోబాటుకొంతస్వాతంత్ర్యాన్నికూడాఇచ్చేడుసామాన్యప్రకృతినియమాలకు
లోబడకుండాప్రవర్తించడానికి. శాస్త్రానీప్రసాదించేడు. దానినివినియోగించుకొనిఉత్తమలోకాలనుపొందుతామా,
అధమలోకాలకేపోతామాఅన్నదిమనఇష్టము.
మనమిప్పుడుచర్చిస్తున్నదిశాస్త్రాలనుపాటించిఉజ్జీవించదలచుకున్నవారినిగురించికదా!

**నేను**: ఈవర్ణవ్యవస్థఎప్పటినుండోవస్తోందికదా, మనశాస్త్రాలలోచెప్పబడినదికూడ.
మఱిదానికికారణముతెల్లవారుఅనడంఏమిసబబు?

**మామయ్య**: నేనువర్ణవ్యవస్థఅంతకుముందులేదుఅనలేదు. కాని
"దానినితమస్వప్రయోజనాలకోసంవాడుకునేందుకుమనలోవిభజనకల్పించినదితెల్లవారు" అన్నాను.
ఎందుకంటేనువ్వుచెప్పినట్లేఎప్పటినుండోవర్ణవ్యవస్థఉన్నా,
దానివలనమనలోమనకువిభేదాలుఏర్పడిఉండిఉంటేఎప్పుడోమనలోమనకుసాంఘికయుద్ధాలు, దొమ్మీలుజరిగి,
అంటేపాశ్చాత్యదేశాలలోజరిగినట్లు civil wars
జరిగిఒకబలమైనవర్ణముమిగిలిపోయిమిగిలినవర్ణాలుకనుపించకుండాపోయిఉండేవి.
అమెరికాలోమొదట్లోఉండేస్థానికఆదిఅమెరికన్లు,
ఆస్ట్రేలియాలోఉండేస్థానికఆదిఆస్ట్రేలియన్లుఅలాగేదాదాపుఅంతరించిపోయారు.

అలాకాకుండావర్ణవ్యవస్థఇంకానిలచిఉన్నది,
దీనివలనఅంతచెప్పుకోవలసినదొమ్మియుద్ధాలుజరుగలేదంటేఆయావర్ణాలవారుపరస్పరంకలసిమెలసిఉన్నట్లేకదా.
అలాగని, పూర్తిగాపౌరవొచ్చాలులేవనికాదు, కానిసహజీవనానికిఇబ్బందిలేకుండాఉన్నట్లేకదా.

**నేను**: వర్ణమనేదిజన్మనుఅనుసరించికాకగుణ, కర్మలననుసరించియేఅంటారా!

**మామయ్య**: వర్ణముఅనేదిగుణ, కర్మలబట్టియే. జాతిఅనేదిజన్మతోవచ్చేది. కాని,
గుణాలుమనముఇంతకుముందుఅనుకున్నట్లుజన్యుసంబంధితముఅంటే genetics
మీదఆధారపడిఉంటుందిఅనిఇప్పటివిజ్ఞానముకూడాచెబుతుంది.
అందువలనఒకసంగీతకళాకారునిసంతానానికిసంగీతముసులభంగారావడానికిఅవకాశముంటుంది.
అంతేకాకతానుపుట్టిననుండిపెరిగినవాతావరణముతనపెద్దలుసంగీతసాధనచేస్తూండడం, దానిలోమెలకువలు,
స్వరప్రస్థానాలగురించిమాటలాడుకోవడం, సులభంగాఒంటబట్టడానికిసానుకూల్యతకలిగిస్తుంది.

ఇంతకుముందుఆఫ్రికన్క్రీడాకారునిఉదాహరణముచెప్పుకున్నాము, గుర్తుందికదా.

**నేను**: అలాకాకుండాఅందరూవేదమునేర్చుకుంటేఏమవుతుంది, వచ్చినవాళ్ళకువస్తుంది,
కానిఅందరికీఅవకాశమిచ్చినట్లవుతుందికదా.

**మామయ్య**: ఈవిషయముతరువాతకూడాచర్చిస్తాము.
కానిసామాన్యమైనపరగుపందేనికేబలిష్ఠుడైనఆఫ్రికన్క్రీడాకారుడితోసమానంగానిన్నో,
నన్నో తీసుకొనిఅభ్యాసముచేయమంటేమనశరీరాలుఓర్చుకోగలవా! మనమిప్పుడుమాటలాడుతున్నదిబ్రహ్మజ్ఞానము,
బ్రహ్మవిద్యలగురించి. అంటేసామాన్యమైనఆలోచనలకుఅందనివిషయము. అదిఅంతమందికీసాధ్యమవుతుందా,
నువ్వేచెప్పు. కాదు,
లేదునేర్చుకుంటానుఅంటేదానివలనమనశరీరాదులకుకలిగేకష్ట,నష్టాలుదానివలనతరువాతతరాలకు,
సమాజానికికలిగేఇక్కట్లుమనముఊహించలేముకదా.
ఉదాహరణకుమనముగాయత్రీమంత్రముచదివినప్పుడుభూఃభువఃఅంటూచదువుతూధ్యానించినప్పుడు
"**అంతరస్మిన్ఇమేలోకాఃఅంతర్విశ్వమిదమ్జగత్**" అనిఅన్నట్లుమనలోనున్నఆయాలోకాలస్పందనలు, కంపనలు,
మార్పులువాటిప్రభావాలుమనకుతెలియదు. ధ్యానమువలనమనమెదడులోమార్పులను,
న్యూరాన్లలోజరిగేకదలికలుగురించిరోజుకొక్కొక్కవిషయముకనుక్కుంటున్నారుఇప్పటికీశాస్త్రవేత్తలు,
కానిఆతిభౌతికమైనమనో, జ్ఞానమానవాంతరాతరాలలోఏంజరుగుతుందోమనకుతెలియదు.

శాస్త్రముతల్లిలాంటిదికద. అదిమనమంచికోసమేచెప్పినట్లువిశ్వసించిఆచరించడమేమంచిది. అలాకాకవేదాన్నినమ్మను,
నాకుతోచినదేనేనుచేస్తానుఅన్నవారుమఱివేదంనేర్చుకోవడంఎందుకు!

**నేను**: రామాయణములోశంబూకుడనేశూద్రుడుతపస్సుచేస్తేశ్రీరాముడుఆయననుచంపివేసేడుఅనిచెబుతారు, అలాచేయడంతప్పుకాదా.

**మామయ్య**: రామరాజ్యంలో "నచస్మవృద్ధాఃబాలానామ్ప్రేతకార్యాణికుర్వతే" అని "బాలురకువారిపెద్దలుపితృకార్యములుచేయలేదు" అనిఅక్రమమైనమరణములులేవనివర్ణించేడువాల్మీకి. కాని, రాముడురాజ్యమేలుతున్నప్పుడుఒకరోజుఒకవృద్ధుడుతనకుమారుడుచనిపోయినట్లుఆతనిమృతదేహమునుతీసుకొనివచ్చిశ్రీరామునికివిన్నవించేడు.
అలాజరగడానికికారణంఏమిటిఅనివిచారిస్తేతెలిసినదిశంబూకుడనేశూద్రుడుశాస్త్రనిషిద్ధముగాతీవ్రమైనతపస్సుచేస్తూఉండడం. దీనివలనరెండునష్టాలు. ఆశంబూకునితపస్సు, జీవితమువ్యర్థమైఫలితములేకపోవడంమొదటిది.
సమాజములోవ్యవస్థతారుమారుఅవడంరెండవది.
అందువలనతానుఆశంబూకునిశిరశ్ఛేదముచేయుటద్వారావానికిఉత్తమగతులనుపొందింపచేయడమేకాకుండాశ్రీరామచంద్రుడుతనరాజ్యములోప్రజలుశాస్త్రవిహితులైప్రవర్తించేటట్లుచేసి, సమాజవ్యవస్థచక్కబరచేడు.
అందుకేరామరాజ్యాన్నిమనముఇప్పటికీగుర్తుంచుకుంటాము.

అందుకేభగవద్గీతలోశ్రీకృష్ణుడు "స్వధర్మేనిధనఃశ్రేయఃపరధర్మోభయావహః" అంటూమనధర్మంలోప్రవర్తిస్తూమరణించడం, పరధర్మాన్నిఅవలంబించడంకంటేమంచిదిఅనిచెబుతాడు.

**నేను**: అలాకాకుండా...

**మామయ్య**:
వాదిరాజస్వామిమాటవినకుండాహయగ్రీవస్వామినిచూడడానికిప్రయత్నించికన్నుపోగొట్టుకున్నవ్యాపారికథవినిఉంటావుకదా. అర్జునుడుఅంతవాడికేవిశ్వరూపాన్నిచూపించడానికి "దివ్యమ్దదామితేచక్షుః" అనిదివ్యచక్షువులనుభగవానుడుప్రసాదించేడు, పార్థివచక్షువులతోచూడడంకుదరదని.
అందువలనమనశరీరాలతోఏపనైనాచేసేయగలముఅనిఅనుకోరాదు. శాస్త్రాన్నివిశ్వసించాలి. "సంశయాత్మావినశ్యతి" అనికదాభగవద్గీత.

మరొకవిషయంఇక్కడగుర్తుంచుకోవాలి. "చాతుర్వర్ణమ్మయాసృష్టమ్" అనిచెప్పినదిశ్రీకృష్ణభగవానుడే. అంటేఆవర్ణాలవారందరూఆయనసంతానమేనన్నమాట.
అలాంటప్పుడుఆయనకువారిమీదపక్షపాతబుద్ధిఎందుకుంటుంది. అందరినీతనదగ్గరకుచేర్చుకోవాలనేతపనతప్ప.
అందువలనఆయనఎక్కువతక్కువలుచూపిస్తాడనేభావనేతప్పు.
మనముఇంతకుముందుఅనుకున్నట్లుగామంచిశిక్షకుడుతనశిష్యులకుఒలింపిక్మెడల్అందించాలన్నట్లు, పరమపదముఅందరికీఅందించాలనేకదాఆయనప్రయత్నము. పరుగులోగెలవగలవాడికిదానినిమప్పి, దానికితగినఆహార, వ్యవహారాలనుచెప్పి, అలాగేచదరంగంలోగెలవగలవాడికిదానినిమప్పి, దానికితగినఆహార,

వ్యవహారాలుతెలియచెప్పినశిక్షకునిలాగమనలోఒక్కొక్కరికీఒక్కొక్కవిధానాన్ని, సాధనాన్ని, దానికితగినఆహార, వ్యవహారాలనుకూడాతానుఇచ్చినశాస్త్రంలోపొందుపరచేడాయన.
"భగవల్లాభమ్ఆచార్యనాలే..."అన్నట్లుఆవిషయాలుతెలుసుకుందుకుమనఆర్తినిఅనుసరించిఆచార్యుడినీఏర్పరుస్తాడు..

అయితేశాస్త్రంఎప్పుడైనాసామాన్యజనానీకానికితగినట్లుగాఉంటుంది.
కానికర్మసంబంధములేకఒకపరమప్రయోజనమునకైఉద్భవించేఅవతారపురుషులచరిత్రలుఆదృష్టితోచూస్తేమనకుఅర్థముకాదు. నమ్మాళ్వార్లాంటివాళ్ళుధ్యానానుభవాలనుఎలాపొందేరుఅంటేఆయనేమొదట్లో
"మయర్వఱమదినలమ్అరుళినన్" అనిచెప్పుకున్నట్లుపరమాత్మచేఅనుగ్రహముపొందినవారుఆయన, అట్టివారుఈవర్ణాశ్రమధర్మాలకుఅతీతులు.

**నేను:** అంటేశాస్త్రాధ్యయనముచేయడానికిఅర్హులుకారనికొందరినిపక్కనపెట్టేస్తే, వారుఆజన్మకుఉత్తమగతులకు, భగవంతునికిదూరమైపోయి, మిగిలినవాళ్ళకుదాస్యముచేస్తూబ్రతుకువెళ్ళబుచ్చడమేనా!

**మామయ్య:** నీకుఇంకాపూర్తిగాఅవగతముకాలేదుఅనుకుంటాను.

ఇక్కడశాస్త్రాధ్యయనముఅంటేఏమిటోఅర్థంచేసుకోవాలి. శాస్త్రాలుఅంటేవేదములనేకాదు, ఇతిహాస, పురాణాలు, ద్రావిడప్రబంధాలుమొదలైనవికూడా. ఇతిహాసములలోఅత్యంతముఖ్యమైన "శ్రీమద్రామాయణము"
పఠన్ద్విజోవాగృషభత్వమీయాత్స్యాత్క్షత్రియోభూమిపతిత్వమీయాత్వణిగ్జనఃపణ్యఫలత్వమీయాజ్జనస్యశూద్రోఽపిమహత్వమీయాత్"
అనినాలుగువర్ణాలవారికీరామాయణముచదువుకునేందుకుఅధికారమున్నదనేకాకదానివలనఅందువలనవారివారివృత్తి, ప్రవృత్తులలోవారికికలిగేఫలితాన్నికూడావివరించింది.
ఉపనిషత్సారమైనభగవద్గీతపంచమవేదమైనశ్రీమన్మహాభారతములోఉంది.
వేదాలనువిభజించినవేదవ్యాసుడుఆధర్మాలన్నీపొందుపరచివేదములుఅందుబాటులోలేనివారికిఅందించినదిమహాభారతము.

మహాభారతముఅందరికోసంరచించేననివ్యాసులవారేచెప్పేరు. "పెణ్ణైక్కుమ్పేదైక్కుమ్" అనిస్త్రీలకు, పామరులకుఅందుబాటులోఉండడానికిఅందించబడినవిద్రావిడప్రబంధాలు.

**నేను:** మఱివేదములుకొంతమందికిఎందుకుఅందుబాటులోలేకుండానిర్ణయించేరు. పక్షపాతబుద్ధివలననేనా!

**మామయ్య:** అలానిర్ణయించిందికూడామనలాంటివాళ్ళుకాదు, శాస్త్రమేఅలాచెప్పింది. శాస్త్రముకొంతభాగాన్నిగౌరవించి, మనకుఇష్టంగాలేనిభాగాన్నిగౌరవించకుండాపక్షపాతబుద్ధిఅంటేఎలా, ఆవుపాలుకావాలికనుకదానివెనుకభాగముకావాలి, కానిదానికొమ్ములున్నముందుభాగముఅక్కరలేదుఅంటేకుదరదుకదా. "తస్మాత్శాస్త్రమ్ప్రమాణమ్తే" అంటాడుశ్రీకృష్ణభగవానుడుభగవద్గీతలో. అందువలనశాస్త్రముఏదిచెప్పినామనమంచికోసమేచెబుతుంది.

కానిమనకుఏదిమంచిదో, ఏదిమంచిదికాదోమనకుపూర్తిగాతెలియదు. ముందనుకున్నట్లుగాశారీరకముగా, మానసికముగానేకాకతాత్త్వికముగాకూడామనగురించిమనకుతెలిసినదిచాలాతక్కువ. అంతేకాకమనముఇంతకుముందుఅనుకున్నజ్ఞాననాడులు, జ్ఞానప్రసారముమొదలైనవాటిగురించిమనకుసమంగాతెలియదు. ఒక్కప్రణవోచ్చారణసమంగాచేస్తేమనశరీరములోనూ, మనస్సులోనూ, ఇంకామనమనుకున్నజ్ఞాననాడులలోనుఏయేమార్పులుజరుగుతాయో, జఞానప్రసారానికితగినట్లుఉంటాయో, లేదోమనకుఇన్నిపరిశోధనలతరువాతకూడాపూర్తిగాతెలియదు. అలాంటప్పుడుసస్వరంగావేదమంత్రాలుఅధ్యయనముచేయడానికిమనశారీరక, మానసిక, జ్ఞానస్థితులుసానుకూలంగాఉంటాయాలేదాఅన్నదిమనమునిర్ణయించలేము.

**నేను**: సస్వరమైనమంత్రోచ్చారణకాకుండామానసికమైనధ్యానానికిఅభ్యంతరమమిటి?

**మామయ్య**: ధ్యానమువలనమనలోఎలాంటిశక్తితరంగాలుఉత్పన్నమవుతాయో, వాటివలనఎలాంటిపరిణామాలుసంభవించగలవోకూడామనకుతెలియదు. నాకుతెలిసినసబ్రాహ్మణుడైనఒకవైష్ణవసాధకునికేధ్యానోపాసనచేయడంవలనఆయనతనలోకలిగినపరిణామాలుగుర్తించిఆచార్యులఅనుమతితోతనసాధననుతగ్గించుకోవలసివచ్చినది. అసలుభగవదనుగ్రహానికిఉపాయాలుఅనేకాలు. భగవంతుడుకూడాఎవరినిఎలాఅనుగ్రహిస్తాడోసాక్షాత్కరిస్తాడోమనంచెప్పలేము.

అసలుఈరోజులలోశర్మ, వర్మ, గుప్త, దాసఅనిపిలువబడేనాలుగువర్ణాలలోవారినామాలుగాని, గుణాలుకాని, చేసేపనులుకానిఆయావర్ణాలకుతగినట్లులేవుకూడా. వేదాధ్యయనముచేయవలసిననేను, మీనాన్న, బ్రహ్మజ్ఞానముమాటపక్కనపెట్టు, శ్రమచేసుకొనిడబ్బులుతీసుకుంటున్నాము. ఇదిబ్రాహ్మణలక్షణముకాదుకదా. అంతమందిపరిస్థితిఇంచుమించుఅలాగేఉందిఈరోజులలో.

**నేను**: అలాంటప్పుడుసమంగాపాటించనిఈవర్ణవ్యవస్థవదలివేయవచ్చుకదా!

**మామయ్య**: వదలివేయడంఅంటేసమంగాపాటించేపోవడమేకదా, అదేజరుగుతోందిఇప్పుడు. కానిఉపనయనాదిసంస్కారాలుమాత్రంఎందుకంటావా. మనకుమనపెద్దలందిచ్చినసంప్రదాయాన్ని, సంప్రదాయముఅంటేనేమనకుమనపెద్దలనుండివచ్చినఆస్తికదా, దానినిమనతరువాతతరాలవారికిఅయినంతయినాఅందించవలసినకర్తవ్యముమనమీదనున్నది. అందువలనఆయాసంస్కారాలుజరిపించవలసినఅవసరంఉన్నది.

తరువాతితరాలలోఎప్పుడైనాఎవరైనాసక్రమంగావర్ణాశ్రమధర్మాలనుపాటించేవారుజన్మించవచ్చుకదా, వారికిఆఅవకాశాన్నిపోగొట్టేతప్పుపనిమనముచేయకూడదు.

(

Dear Dasarathi, as you have rightly said, this topic is highly involved and there is no single simple answer to your question. The basic intention here is to give some idea but this is not the correct platform to deal with all the aspects.

Like we said Jati word came from the word "birth" and hence is based on the birth. This is to provide the identification of a group based on their birth. Similar thing existed in the Abraham period when more than three religions took their birth like Christianity, Islam and Zorastrianism where there are hundred of tribes belonging to different places. When Lord Risley introduced caste system in India in 1901 his method of determination of the caste is by measuring the length of the nose, it is called nasal Index and he dared his theory's origin to Vedas saying (Rig Veda 29.10) the word "Anasa" was used frequently. He has invented 2,378 main castes and 43 tribes. Constitution of India has disregarded this nasal index method and have redefined scheduled castes and tribes, backward castes, forward castes. These are being redefined by every govt on a regular basis to suit their needs.

Practically the Jasti has become now synonym to caste because both are decided by birth only.)

**నేను**: అంటేవేదాధ్యయనముఅవీసక్రమంగాచేయలేనిమాకూఅంతేనా!

**మామయ్య**: మనమిక్కడచర్చించుకుంటున్నదిబ్రహ్మవిద్యలఅధికారముగురించి.
ఈరోజులలోబ్రహ్మవిద్యలనుసాధనచేయగలసామర్థ్యముఎంతమందికిఉంటుంది.
మనలాంటివారికోసమేభగవద్రామానుజులుఅందరికీఅందుబాటులోఉండిపరమాత్మనుపొందించేభక్తి,
ప్రపత్తిఅనేమార్గాలుమనకుచూపించేరు.

**నేను**: ఈభక్తి, ప్రపత్తిఅనుసరించడానికివర్ణాదిభేదాలులేవా!

**మామయ్య**: వర్ణముతోవీటికిసంబంధములేదు.

**నాన్నగారు**: అలాఅందరకూసమానంగాపురుషార్థసాధనాన్నీ,
తత్ఫలితాలనీకూడాతెలిపినవారన్నమాటభగవద్రామానుజులు. అందుకేమనమందరమూఎక్కువ, తక్కువలులేకుండా
"దాస" నామముతోపిలువబడుతామేమో!

**నేను**: అందుకేనామీరిద్దరూమనంవచ్చినప్పుడు "దాసోఽహమ్", "దాసోఽహమ్" అనిపలకరించుకున్నారు.

**మామయ్య**: మనమందరమూరామానుజదాసులమేకదా, ఇంకవిషయానికివస్తేశూద్రులకు "బ్రహ్మవిద్యాధికారము"
ఉన్నదాఅనిప్రశ్నపైఈఅధికరణముబయలుదేరింది.

**నాన్నగారు**: కానిఉపనిషత్తులలోకూడాశూద్రులకుబ్రహ్మవిద్యాధికారమున్నదనిచెప్పినట్లుఎక్కడోవిన్నానే.

**మామయ్య**: అది, ఆఉపనిషత్తునుసమంగాఅర్ధంచేసుకోకపోవడంవలనవచ్చినఇబ్బంది.

**అమ్మ**: ఏమిటాఉపనిషత్మామయ్యా!

**మామయ్య**: ఛాందోగ్యోపనిషత్లోనేనమ్మా, నాలుగవఅధ్యాయంలోవస్తుందిరైక్వ, జానశ్రుతులసంవాదములో.

**అమ్మ**: ఆవిషయముమాకుకూడాకొంచెంచెప్పరామామయ్యా!

**మామయ్య**: "జానశ్రుతుడనిఒకమహారాజుగురించిఅమ్మా,

"జానశ్రుతిఃహపౌత్రాయణఃశ్రద్ధాదేయోబహుదాయీబహుపాక్యఆస

సహసర్వతఆవసథాన్మాపయాంచక్రే

సర్వతఏవ

మేఅన్నమత్స్యన్తీతి॥

జానశ్రుతునిమనుమడైనజానశ్రుతిఅనుమహారాజుగొప్పదాత.
ఆ(కొన్న వారికిబహుళముగాఆహారమునువండించిపెట్టించుచుండెడివాడు.
అందలకుసత్రములుకూడకట్టించుతూఉన్నాడుట.

"అథహంసానిశాయామ్అతిపేతుఃతద్దైవష్ఠంసోహమ్సమభ్యువాదహోహో ఒయిభల్లాక్ష,
భల్లాక్షజానశ్రుతేఃపౌత్రాయణస్యసమద్దివాజ్యోతిఃఆతతమ్తన్మాప్రసాజీక్షస్తత్త్వామాప్రధాక్షీరితి॥"

ఒకరోజురాత్రిహంసపక్షులుఆజానశ్రుతిపండుకొన్నమిద్దెపైఎగిరిపోవుచుండెను. అందులోఒకహంసమఱియొకదానితో
"ఓభల్లాక్ష! జానశ్రుతిమహారాజుగారిప్రకాశముఆకాశమంతాప్రసరిస్తోంది. దానివద్దకుపోకుము. మాడిపోగలవు."
అనిపలికెను.

"తముహపరఃప్రత్యువాచకంబరఏనమేతత్సంతమ్సయుగ్వానమివ

రైక్వమాత్థేతియోనుకథమ్సయుగ్వారైక్వఇతి॥"

అప్పుడుమరొకహంసఇలాబదులుపలికింది.

"నీవుఇతనినిగురించిబండివద్దనుండేరైక్వునిగురించిచెప్పినట్లుచెబుతున్నావే, ఈయనేమీరైక్వుడంతటివాడుకాదుకదా!

**నేను**: ఆరైక్వుడెవరు?

**మామయ్య**: ఆయనబ్రహ్మజ్ఞాని.

**నేను**: ఆహంసలుఎందుకలాఅన్నాయో!

**మామయ్య**: ఆమహారాజుపరమధార్మికుడు, కానిబ్రహ్మజ్ఞానముతెలిసినవాడుకాదు.

అట్టివానినిఉద్ధరించవలెననుతలంపుతోఆహంసలుఅలాపలికియుండవచ్చును. ఆరాజుకుపక్షులభాషవచ్చును. ఆపక్షులుపలికినదానినిబట్టిఆరైక్వుడుబ్రహ్మజ్ఞానియనిఆయనఎక్కడఉంటాడోతెలిసికొనవలెనన్నసంకల్పముతోఆమహారాజుతనపురరక్షకులైనతనపరిచారకులనుపంపేడుట.

ఆపరిచారకులుముందుఆరైక్వునిఉనికినితెలిసికొనలేకపోయారు. కానిఆమహారాజుతనపరిచారకులనుబ్రహ్మజ్ఞానముకలవారుఎక్కడఉంటారోఅలాంటిచోట్లవెదుకమనిమళ్ళీపంపేడుట.

ఈసారిఆపరిచారకులుతిరిగివచ్చితాముఆరైక్వునికనుగొంటిమనినివేదించేరు.

ఆమహారాజు 600 గోవులను, కంఠాభరణమును, రథమునుబహుమానముగాతీసుకొనిఆరైక్వునివద్దకువెళ్ళేడుట.

ఆరైక్వుడుఒకబండిక్రిందతనశరీరమునుగోక్కుంటూకూర్చునియున్నాడు. అంటేఒకసామాన్యపామరునివలెకనబడ్డాన్నమాట, ఆబ్రహ్మజ్ఞాని.

ఆయననుజానశ్రుతిమహారాజుతానుతోడితెచ్చినసంబారములనుసమర్పించితనకుబ్రహ్మజ్ఞానమునుతెలుపమనిఅర్థించేడు.

ఆరైక్వుడు

"తముహపరఃప్రత్యువాచాహహారేత్వాశూద్రతవైవసహ

గోభిరస్త్వితితదుహపునరేవజానశ్రుతిఃపౌత్రాయణఃసహస్రమ్గవామ్నిష్కమశ్వతరీరథమ్దుహితరమ్తదాదాయప్రతిచక్రమే||"

జానశ్రుతితో "ఓశూద్రా! ఆకంఠాభరణమును, రథమును, గోవులనునీవేఉంచుకొనుము." అనిచెప్పేడుట.

అప్పుడుజానశ్రుతిఈసారి 1000 గోవులను, రథమును, కంఠాభరణమును, తనకుమార్తెనుకూడతీసుకొనివెళ్ళి, గ్రామాధికారమునుకూడసమర్పించెదననిచెప్పిమరలప్రార్థించేడుట.

**నేను**: రైక్వుడుఅలాబండిక్రిందకూర్చునిఎందుకుఉన్నాడో!

**మామయ్య**: బ్రహ్మజ్ఞానముకలిగి, వైరాగ్యభావముతోనున్నవానికిలౌకికవిషయభోగాలతోసంబంధముఉండదు. అట్టివారుఒకచోటితోకూడాబంధముండకూడదని, ఒకచోటఉండకుండాసంచరిస్తూఉంటారటకూడ.

**నేను**: అలాంటివానికి, 600 గోవులుమొదలైనబహుమతులుసరిపోలేదా, ఇంకాకావాలా, అదేమివైరాగ్యము.

**మామయ్య**: అలాచెయ్యడంజానశ్రుతివైరాగ్యతత్వాన్ని, సంకల్పబలాన్నిపరీక్షించడానికి. జానశ్రుతికివైరాగ్యములేకపోతేతనకుమార్తెనుకూడాత్యాగముచేయడానికిసిద్ధముకాడుకదా. దానివలనజానశ్రుతిస్థితిమనకుతెలుస్తోంది.

అప్పుడురైక్వుడు

"తస్యాహముఖముపోద్గృహణన్నువాచాజహారేమాఃశూద్రానేనైవ

ముఖేనాలాపయిష్యథాఇతితేహైతేరైక్వపర్ణానామమహావృషేషుయత్రాస్మాఉవాసస్యతస్మైహోవాచ||"

"ఓశూద్రా! నీవుఈగోవులనుతదితరసంబారములనునీశక్తికిఅనుగుణముగాతెచ్చితివి. మంచిది. కావునచిరకాలసేవచేయకున్ననుదీనిచేబ్రహ్మవిద్యనాచేతలభింపగలదు. ఈగ్రామములురైక్వపర్ణమని, మహావృషద్దేశమునందుపేరుపొందగలవు.

అనిచెప్పిజానశ్రుతికి "సంవర్గవిద్య" అనుబ్రహ్మవిద్యఉపదేశించేడుట.

**నేను**: మళ్ళీమఱొకబ్రహ్మవిద్యా!

**మామయ్య**: మనముఆబ్రహ్మవిద్యవివరాలలోకిఈమాటువెళ్ళవద్దులే.

**నాన్నగారు**: ఇందులోనేఅన్నమాట, శూద్రాఅనిసంబోధిస్తూబ్రహ్మవిద్యోపదేశముచేస్తానుఅంటున్నాడుఆబ్రహ్మజ్ఞానిఅయినరైక్వుడు. ఒకసారికాదు, రెండుసార్లూకూడాశూద్రా, శూద్రాఅనేసంబోధించేడు.

**నేను**: దీనినిబట్టిశూద్రులకుబ్రహ్మవిద్యాధికారముఉన్నదన్నమాటేగా!

**మామయ్య**: ఎలాచెబుతున్నావు?

**నేను**: అధికారముఅనేదిఅర్థిత్వ, సామర్థ్యాలమీదఆధారపడిఉంటుందిఅనిమీరేకదాఅన్నారు. శూద్రజన్మకూడామానవజన్మమేకనుక, మానవులెవ్వరైనాబ్రహ్మజ్ఞానమునకుఅర్థిత్వముకలిగియుండవచ్చునుకనుకశూద్రునికికూడాఅర్థిత్వముఉండడానికిఅభ్యంతరములేదు.

మీరుచెప్పినట్లుశూద్రునికియజ్ఞముచేయుటకు, అగ్న్యుపాసనాకర్మలకుసామర్థ్యములేదనిఒప్పుకున్నా, బ్రహ్మోపాసనమనస్సుతోమాత్రముచేసేదికదా, దానికిఅభ్యంతరముఏమిటి! అలాకాదు,

బ్రహ్మోపాసనమునకుశాస్త్రవిహితమైనకర్మకావాలిఅన్నా దానికిఆయావర్ణాశ్రమోచితమైనకర్మమేకావాలికనుకశూద్రునికిఆ తనివర్ణధర్మమునుఅనుసరించిసుశ్రూషయేదానికికావలసినకర్మఅవుతుంది. అదిచేయడానికిఅతనికిఇబ్బందిలేదుకదా!

**మామయ్య**: "తస్మాత్శూద్రఃయజ్ఞేఅనవక్లప్తః"

అనుశ్రుతివాక్యాన్నిబట్టిశూద్రునికిఅగ్న్యుపాసనద్వారాఅనుష్ఠింపబడేఅగ్నిహోత్రాదికర్మలయందుఅధికారములేదనిఒప్పుకుంటున్నావుకదా.

వేదాధ్యయనముచేయకుండా, వేదాంతవాక్యాలువినకుండాఉన్నప్పుడు, వాటిద్వారాఉపాసించబడునట్టివిధముతెలియకుండాశూద్రుడుపరబ్రహ్మోపాసనముఎలాచేస్తాడంటావు? మీనాన్ననడుగు, భౌతికశాస్త్రము "ఓ" "న" "మ" లునేర్చుకోకుండానువ్వుభౌతికశాస్త్రములోరీసెర్చిథీసిస్సబ్మిట్చెయ్యగలవేమో!

**నేను**: మీరేఇంతకుముందుచెప్పేరుకదా, వేదాలకుబదులుగాఇతిహాస, పురాణాలున్నాయని, వేదరహస్యాలన్నీవాటిలోపొందుపరచబడ్డాయనీ. వాటివలనబ్రహ్మస్వరూపజ్ఞానము, బ్రహ్మోపాసనముగురించితెలుసుకోవచ్చునుకదా!"శ్రావయేత్చతురోవర్ణాఃకృత్వాబ్రాహ్మణమగ్రతః" అనిబ్రాహ్మణునిముందుంచుకొనినాల్గువర్ణములవారికిఇతిహాస, పురాణములనువినిపింపవలెననికదాశ్రుతివాక్యము. మహాభారతములోమనకుకనిపించేవిదురుడువాళ్ళూశూద్రులైనాబ్రహ్మనిష్ఠులేకదా. అంటేమనఇతిహాస, పురాణాలుకూడాబ్రహ్మనిష్ఠులైనశూద్రులనుగురించిచెప్పేయి. అందువలనఇక్కడకూడాసంసర్గవిద్యఅనిఆబ్రహ్మవిద్యతెలుసుకునేందుకుశూద్రులుకూడాఅర్హులుఅనిచెప్పడానికేఆరైక్వుడురెండుసార్లుజానశ్రుతిని "శూద్రా", "శూద్రా" అనిపిలిచేడు. ఒకసారిఅంటేపొరపాటుఅనుకోవచ్చుకానిరెండుసార్లూఅలాపిలిచేడంటేకారణంలేకుండాపిలువడుకదా!

**అమ్మ**: ఏమిటిమామయ్యావాడితో..

**మామయ్య**: లేదమ్మా, మనముఈరోజుచెప్పుకొనబోయే "అపశూద్రాధికరణము" లోవిషయాలేమనముమాటలాడుకుంటున్నవి. దానిలోమొదటిసూత్రానికిపూర్వపక్షముఇలాగేనడుస్తుంది.

**అమ్మ**: ఏమిటిమామయ్యా, ఆసూత్రము

**మామయ్య**:

## "శుగస్యతదనాదరశ్రవణాత్తదాద్రవణాత్సూచ్యతేహి.....1-3-33"

అంటే

అస్య: ఈజానశ్రుతికి

తత్: హంసలయొక్క

అనాదరశ్రవణాత్: అనాదరద్యోతకములగువాక్యములనువినుటవలన

శుక్: దుఃఖముకలిగెను

తదా: ఆతరువాత

ఆద్రవణాత్: (ఆతడుబ్రహ్మవిద్యోపదేశముచేయుఆచార్యునిపొందుటకు) త్వరనుచూపుచుఆశ్రయించుటవలన

సూచ్యతేహి: (పూర్వముహంసలసంభాషణమువలనకలిగినదుఃఖము) సూచింపబడినదికదా!

అనగా

తానుఅనాదరపూర్వకమైనపలుకులనుహంసలనుండివినుటవలనకలిగినదుఃఖముచేఆజానశ్రుతిఅతిత్వరతోబ్రహ్మవిద్యోపదేశమునకుఆచార్యునివద్దకుపర్వెత్తుటను "శూద్రా" అనుపదముసూచించుచున్నదికదా!

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: ఇక్కడబ్రహ్మజ్ఞానోపదేశానికివచ్చినజానశ్రుతిని "శూద్ర" అనిరైక్వుడుసంబోధించేడుకనుకఇందాకారామంచెప్పినట్లుశూద్రునికిబ్రహ్మవిద్యాధికారముఉంటుందంటారమ్మాపూర్వపక్షములో.

**అమ్మ**: మఱిభగవద్రామానుజులుఏమంటారు!

**మామయ్య**: శూద్రునికిసామర్థ్యములేకపోవడంవలనబ్రహ్మవిద్యాధికారముఅసంభవముఅంటారు. ఎందుకంటే, బ్రహ్మస్వరూపమును, బ్రహ్మనుఉపాసించువిధానమునుతెలియనివాడును, అట్టియుపాసనకంగమైనవేదాధ్యయన, యజ్ఞాదులందుఅధికారములేనివారికి, అట్టిఉపాసనకుసామర్థ్యముండదు. సామర్థ్యములేకపోతేఅధికారముండదుకదా. బ్రహ్మోపాసనవిధులుకూడాస్వాధ్యాయముచేతపొందబడుజ్ఞానముచేతనేనిర్వర్తించగలము. ఇతిహాస, పురాణాలవలనతెలుసుకుందామన్నా, అవివేదార్థములునిశ్చయించుచూ, వివరిస్తాయితప్పస్వయముగాఉపాసనావిధానాన్నిచెప్పవు.

**అమ్మ**: ఉపాసనకుఅంగమైనవేదాధ్యయనవిధులుఅంటే?

**మామయ్య**: మనస్సులోధ్యానించుతానంటున్నాడురామం, అందుకువేదాధ్యయనముఎందుకుఅంటున్నాడు. కానిసాపాటుచేయడానికి, కాళ్ళూచేతులూకడుగుకోవడం, విస్తరివేసుకోవడంఇవన్నీచేయాలికదా, ఇవన్నీసాపాటుచేయడానికిఅంగములు. అలాగేఆధ్యానముచేసేముందుకాడాకనీసముకాళ్ళూ, చేతులు,

ముఖముకడుగుకొని, ఆచమనంచేసి, ప్రాణాయామంచేసి...ఇలాఇవన్నీచేయాలా, ఇవిచేస్తున్నప్పుడుఏదిఎలాచెయ్యాలో, ఏమిమంత్రముఎలాచెప్పాలో, ప్రాణాయామమునుఎలాచెయ్యాలోఇవన్నీతెలియాలికదా. ఇవివేదాధ్యయనములేకుండాఎలాతెలుస్తుంది, ఇంకధ్యానముఎలాప్రారంభిస్తాడు.

**నేను**: మఱివిదురుడువాళ్ళూ...

**మామయ్య**: మనముఇంతకుముందుఅనుకున్నట్లుప్రారబ్ధమువలననో, ఒకపరమప్రయోజనానికోవారుఅలాంటిజన్మపొందేరుతప్పవారుజన్మాంతరలబ్ధజ్ఞానముకలవారు. అందువలనవారుబ్రహ్మనిష్ఠులైనారు.

**నేను**: మఱి "శూద్రా" అనిపిలిచేడుకదా!

**మామయ్య**: అదేచెబుతున్నారుఈసూత్రములో. జానశ్రుతిఅనేరాజుబాగుగాద్రవ్యదానములను, అన్నదానములనుచేస్తూసంతృప్తితోఉన్నాడు. ఆయనకు "ఈయనఏమిగొప్పవాడు, బ్రహ్మజ్ఞానిఅయినరైక్వుడుకాదుకద" అన్నహంసలపలుకులువిన్నవెంటనేతనయొక్కతక్కువస్థితి, అజ్ఞానముతెలిసివచ్చినది. దుఃఖముకలిగింది. బ్రహ్మజ్ఞానముపొందాలనేఆర్తికలిగింది. అలాంటిఆర్తికలిగినప్పుడేదుఃఖమువస్తుంది. భగవద్గీతలోఱెండవఅధ్యాయములోచూడండి 7,8 శ్లోకాలలోఅర్జునుడు "కార్పణ్యదోషోపహతస్వభావఃపృచ్ఛామిత్వాంధర్మసమ్మూఢచేతాఃయచ్ఛ్రేయఃస్యాన్నిశ్చితమ్బ్రూహితన్మే..."

అనితానుబలహీనుడైపోయి, ఆలోచించలేకున్నానని, తనకుఏదిశ్రేయస్సుఅన్నదినిర్ణయించినిర్ద్వంద్వంగాచెప్పమనిచెబుతూ

"యచ్ఛోకముచ్ఛోషణమింద్రియాణామ్"

అని "తనశోకముఇంద్రియాలనుశోషింపచేస్తోంది" అనిఅంటాడు. అదిఆర్తియొక్కలక్షణము.

అందుచేతదుఃఖిఅయినజానశ్రుతినిరైక్వుడు "శూద్ర" అనిపిలిచేడు.

**నేను**: "శూద్ర" అంటేదుఃఖించేవాడనిఅర్థము.

**మామయ్య**: "శోచతీతిశూద్రః" అనివ్యుత్పత్తి. "శుచేర్దశ్చ" అనువ్యాకరణసూత్రముప్రకారము "శుచ్" అనుధాతువులో "శు" అనుఅక్షరానికిదీర్ఘము, "చ" కారస్థానము "ద" కారమును, ఱేఫయునురావడంచేతశూద్రశబ్దముఏర్పడుతుంది. బ్రహ్మజ్ఞానిఅయినరైక్వునిగురించి "లోకమునబాగుగానాచరింపబడుకర్మమేమికలదో, అందరియందుఎట్టిజ్ఞానముకలదోఅదంతయూఎవరికర్మ, జ్ఞానములలోఅంతర్భూతమైఉన్నదోఅతడురైక్వుడు" అనిఒకహంసచెప్పుటవలనజానశ్రుతికిఅట్టివానివద్దబ్రహ్మజ్ఞానముపొందవలెననుఆర్తివలనశోకముకలిగిందన్నమాట.

అందుకేఆయనతనవద్దనున్న క్షత్తఅనువానినిపంపిరైక్వునిజాడనుకనుక్కొని, తనసంబారములతోఆయననుఆశ్రయించి, ఇంకనురైక్వుడుసంతృప్తిపొందకపోతే, తనకుమార్తెనుకూడసమర్పించడానికిసిద్ధమైబ్రహ్మజ్ఞానంకోసంప్రార్థించేడు. అలాబ్రహ్మజ్ఞానంకోసంఅలమటిస్తూండడంవలననేజానశ్రుతినిరైక్వుడు "శూద్ర" అనిపిలిచేడుతప్పశూద్రవర్ణమువాడనిఅక్కడఅర్థముకాదు.

**నేను**: ఇక్కడ "శూద్ర" అంటేఅర్థముశూద్రుడుకాదనేఎలాచెబుతారు.

**మామయ్య**: దానికితరువాతసూత్రముచూడాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "క్షత్రియత్వగతేశ్చ....1-3-34"

అంటే

క్షత్రియత్వ: జానశ్రుతిక్షత్రియత్వముగురించి

గతేఃచ: నిశ్చయము (గాసూచించబడుట) వలనకూడ

అనగా

జానశ్రుతిక్షత్రియుడుఅనినిశ్చయముగాసూచించబడుటచేతకూడాఅతడుశూద్రుడుకాడనితెలుస్తోంది.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: దానిలోజానశ్రుతికివాడినవిశేషణాలు "బహుదాయి", "బహుపాక్య" అంటేద్రవ్యమును, ఆహారమునుసమృద్ధిగాదానముచేయువాడుఅనిఅర్థము. ఈవిషయముచెబుతున్నదిశాస్త్రమునుపాటించేవారికి, శాస్త్రమునుపాటించేరోజులకుసంబంధించిచెబుతున్నారు. ఈరోజులలోఅంతా "గుంపులోగోవిందం" అన్నట్లువర్ణధర్మాలుఎవరూపాటించకపోవచ్చుననుకో.

ఇంకశాస్త్రంప్రకారం, దానంచేయగలఅధికారముశూద్రవర్ణస్థులకులేదుకదా. మిగిలినమూడువర్ణాలవారేదానముచేయుటకుఅర్హులు. అంతేకాక "సహసంజహారక్షత్తారమ్ఉవాచ" అనిజానశ్రుతితనపరిచారకుడైనపురరక్షకుడితోరైక్వుడినికనుగొనమనిచెప్పేడుఅంటే, అటువంటిరక్షణబాధ్యతఉండేదికూడాక్షత్రియులకే, రైక్వునకుతనకుగలగ్రామాధిపత్యముఇవ్వడానికిసిద్ధపడ్డాడంటేగ్రామాధిపత్యముకలవాడుకూడాక్షత్రియుడేఅవాలి.

అందువలన "ఉపక్రమోపసంహారౌఅభ్యాసమ్చఅపూర్వతాఅర్థవాదముపపత్తేచలింగమ్తాత్పర్యనిర్ణయే" అనిచెప్పినట్లు, ప్రారంభములోను, తరువాతకూడాఆజానశ్రుతిగురించివిషయాలుఆయనక్షత్రియత్వాన్ని స్పష్టంగాచెబుతున్నాయి. అందువలనఆయనశూద్రుడుకాడన్న మాట.

**నేను**: మీరుచెప్పినట్లుఉపక్రమంలోజానశ్రుతిక్షత్రియుడుఅనిచెప్పినట్లుఉపసంహారములోకూడాచెప్పేరా?

**మామయ్య**: మనముఇంకా "సంవర్గవిద్య" కథలోకివెళ్ళలేదుకదాఉపసంహారముగురించిచెప్పుకుందికి. ఇప్పటికేనువ్వు "మఱొకబ్రహ్మవిద్యా! " అనికళ్ళుతేలవేసేవు. కానితరువాతసూత్రముచూస్తేఈవివరాలుకొంతవరకూతెలుస్తాయి.

**అమ్మ**: తరువాతసూత్రముఏమిటిమామయ్యా!

**మామయ్య**:

## "ఉత్తరత్రచైత్రరథేనలింగాత్...1-3-35"

అంటే

ఉత్తరత్ర: తరువాత(వాక్యములయందు)

చైత్రరథేన:చైత్రరథునితో

లింగాత్:సంవర్గవిద్యాభ్యాసముచేయుటవలననూ

అనగా

క్షత్రియుడైనచైత్రరథునితోగూడిసహాభ్యాసము, సహభోజనాదులుచేయుటవలనజానశ్రుతిక్షత్రియుడైయుండవలెను.

**అమ్మ**: ఈచైత్రరథుడుఎవరు!

**మామయ్య**: తరువాతకథలోవస్తాడమ్మా. సంవర్గవిద్యాభ్యాసముచేస్తున్నప్పుడు "అథహశౌనకమ్చకాపేయమ్అభిప్రతారిణమ్చకాక్షసేనీమ్పరినిష్యమాణౌబ్రహ్మచారీభిభిక్షే" (ఛాం. 4-3-5) అంటే "శౌనకవంశసంభవుడైనకాపేయుని, కాక్షసేనివంశసంభవుడగుఅభిప్రతారినీబ్రహ్మచారిభిక్షఅడిగేడు" అనిఅర్థము. ఈవాక్యముమొదలు "బ్రహ్మచారిన్నేదముపాస్మహే" అనువాక్యమువరకుసంవర్గవిద్యాసందర్భములోచెప్పబడినవాక్యాలలోఈకాపేయుడు, అభిప్రతారిఅనబడేచైత్రరథుడికీ, భిక్షనడిగినబ్రహ్మచారికిసంబంధమున్నట్లుతెలుస్తోంది.

ఇందులోఅభిప్రతారిఅనబడుచైత్రరథుడుక్షత్రియుడు. కాపేయుడు, బ్రహ్మచారిబ్రాహ్మణులు. .

**నేను**: అనిఎలాచెబుతున్నారు!

**మామయ్య**: సూత్రములోఅందుకే "లింగాత్" అనిచెబుతూచైత్రరథుడుక్షత్రియుడుఅన్నట్లుగాతెలియచేసేరు. "అథహశౌనకమ్చకాపేయమ్అభిప్రతారిణమ్చకాక్షసేనిమ్" అనేవాక్యంలోఅభిప్రతారినిఅంటేచైత్రరథునీ, కాపేయునితోకలిపిచెప్పడంవలనవారిద్దరూసహవాసులుఅనితెలుస్తోంది. మరొకచోట "ఏతేనవైచైత్రరథమ్కాపేయాఅజాయన్" అనువాక్యమువలనకాపేయుడుచైత్రరథునీయజ్ఞముచేయించినట్లుతెలుస్తోంది. అంటేయజ్ఞముచేయించుఅధికారముబ్రాహ్మణుడికేకదాఉండేది, మిగిలినవర్ణాలవవారికికాదు. అలాగే "తస్మాత్చైత్రరథఃనామైకఃక్షత్రపతిరజాయత" అనగా "చైత్రరథుడనుక్షత్రియుడుపుట్టెను" అన్నవాక్యమువలనచైత్రరథుడుక్షత్రియుడుఅనితెలుస్తోంది. క్షత్రియుడైనచైత్రరథునితోసహవాస, సహాభ్యాసములుచేసినజానశ్రుతికూడాక్షత్రియుడగుటఉచితముకదా. ఎందుకంటేఆరోజులలోఒకవర్ణమువారువేఱొకవర్ణమువారితోకలసిసహపంక్తిభోజనాదులుచేయుఆచారములేదు.

**నేను**: అలాగయితేబ్రహ్మవిద్యయందుశూద్రునికిఅధికారములేదనిశ్రుతి, స్మృతులలోకూడాచెప్పేరా!

**మామయ్య**: దానికితరువాతసూత్రముచూడాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "సంస్కారపరామర్శాత్తదభావాభిలాపాత్చ.....1-3-36"

అంటే

సంస్కారపరామర్శాత్: (బ్రహ్మవిద్యనుఉపదేశించేఅన్నిచోట్లలోఉపనయనాది) సంస్కారములుచెప్పబడినందువలన

తదభావాభిలాపాత్చ: శూద్రునకుఅట్టిసంస్కారయోగ్యతనిషేధింపబడినందున(శూద్రునకుబ్రహ్మవిద్యాధికారములేదు).

అనగా

బ్రహ్మవిద్యఉపదేశించబడినసందర్భాలలోఉపనయనాదిసంస్కారాలనుకూడాపరామర్శించడంవలన, శూద్రులకుఉపనయనాదిసంస్కారములుశాస్త్రముననిషేధింపబడుటవలనశూద్రునికిబ్రహ్మవిద్యాధికారములేదనితెలుస్తోంది.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: ఎక్కడెక్కడబ్రహ్మవిద్యోపదేశసందర్భాలున్నాయో, ఆసందర్భాలలో "ఉపత్వానేష్య" అంటేనీకుఉపనయనముచేయుదునుఅనియో, "తమ్హోవాచోపనిన్య" ఉపనయనముచేసిబ్రహ్మవిద్యనుతెల్పెదననియోఇట్లుఉపనయనాదిసంస్కారాలుపరామర్శించబడుతున్నాయి. అంతేకాక "నశూద్రపాతకమ్కించిత్నచసంస్కారమర్హతి" శూద్రునియందుపాతకములేదుకానిఉపనయనాదిసంస్కారాలకుఅతడుఅర్హుడుకాడుఅనిశాస్త్రంచెబుతూంది. అంటే, ఉపనయనాదిసంస్కారాలులేకపోతేబ్రహ్మవిద్యాధికారముఉండదు, శూద్రులకుఉపనయనాదిసంస్కారాలకుఅధికారములేదుకనుకశూద్రులకుబ్రహ్మవిద్యాధికారములేనట్లుతెలుస్తోంది.

**నేను**: కానిమీరుఇంతకుముందుచెప్పినసత్యకామజాబాలికథలోసత్యకామజాబాలికన్తనతండ్రిఎవరోకూడాతెలియదు. ఆయనగౌతమమహర్షివద్దకువెళ్ళిమాతల్లినాతండ్రిఎవరోతెలియదుఅనిచెప్పినది, అందువలననావంశమునాకుతెలియదు, నన్నుమీశిష్యునిగాచేర్చుకొనుడుఅనిప్రార్థిస్తేఆగౌతమమహర్షిఅతనినితనకుశిష్యునిగాస్వీకరించిబ్రహ్మవిద్యోపదేశముచేసెడుకదా. ఇలాతండ్రిఎవరో, వంశముఏదోకూడాతెలియనివారికేబ్రహ్మవిద్యోపదేశముచేసినట్లుఉపనిషత్తులలోఉన్నదికదా!

**మామయ్య**: ఆవివరాలకుతరువాతిసూత్రముచదువుకోవాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "తదభావనిర్ధారణేచప్రవృత్తేః....1-3-37"

అంటే

తదభావనిర్ధారణేచ: (సత్యకామజాబాలికిశూద్రత్వము) లేనట్లునిర్ధారణతరువాతనే

ప్రవృత్తేః: గౌతమఋషిఅతనికిఉపనయనాదిసంస్కారములనుచేయనుద్యమించుటవలన

అనగా

సత్యకామజాబాలిశూద్రుడుకాడనినిశ్చయించినతరువాతనేఅతనికిగౌతమమహర్షిఉపనయనాదిసంస్కారములుచేయుటకుప్రయత్నించుటవలనశూద్రునికిబ్రహ్మవిద్యాధికారములేనట్లుతెలుస్తోంది.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: గౌతముడుబ్రహ్మజ్ఞాని.

ఆయనమొదటసత్యకామజాబాలినితానుశిష్యునిగాస్వీకరించకముందువంశవివరాలుఅడిగేడు.

సత్యకామజాబాలిఆవిషయముతనకుతెలియనట్లుసమాధానముచెప్పేడు. అప్పుడుగౌతముడు "నైతదబ్రాహ్మణోవివక్తుమర్హతిసమిధమ్సోమ్యాహర(ఛాం. 4-4-5)" అని "ఓసోమ్యుడా! అబ్రాహ్మణుడుఇట్టిసత్యమునుచెప్పలేడు, కావునసమిధలనుకొనిరమ్ము" అనుచుఅతనినిశిష్యునిగాస్వీకరించేడు.

భగవద్గీతలోశ్రీకృష్ణభగవానుడుబ్రాహ్మణులలక్షణములను, దైవీసంపల్లక్షణములువివరిస్తూ

"శమోదమఃతపఃశౌచమ్‌క్షంతిఃఆర్జవమేవచ

జ్ఞానమ్విజ్ఞానమాస్తిక్యమ్బ్రహ్మకర్మస్వభావజమ్"(భ.గీ. 18-42)

అనియూ

"అహింసాసత్యమక్రోధః" (భ.గీ. 16-2) అనియూచెబుతాడు. ఆర్జవము, సత్యముదైవీసంపత్తుగలబ్రాహ్మణలక్షణములన్నమాట. గౌతముడుఆగుణములనుసత్యకామజాబాలిలోచూచేడు. అంతేకాకబ్రహ్మజ్ఞానిఅయినగౌతమునికిసత్యకామజాబాలియొక్కవివరాలుఅతనుచెప్పకపోయిననుతనదివ్యజ్ఞానముతోతెలుసుకోవడంకష్టముకాదు. అందువలనఆతనిబ్రాహ్మణత్వమునునిర్ధారించుకొనినపిమ్మటనే "నీవుఅబ్రాహ్మణుడవుకావు" అనిచెబుతూతనశిష్యునిగాస్వీకరించేడు. ఒకవేళసత్యకామజాబాలిశూద్రుడయితేనీవు "అబ్రాహ్మణుడవుకావు" అనిగౌతముడుచెప్పియుండకపోవునుకద. అందువలనఈసందర్భముకూడాశూద్రునికిబ్రహ్మజ్ఞానాధికారముఉన్నట్లుసూచించదు.

**నేను**: మీరుచెప్పినఉదాహరణములోఉపనయనాదిసంస్కారములుకలవారికిబ్రహ్మజ్ఞానాధికారముఉన్నట్లుతెలుస్తోంది. కానివేదాధ్యయన, శ్రవణాదులుశూద్రులకునిషేధములుఅనిఎక్కడస్పష్టంగాచెప్పేరు.

**మామయ్య**: దానికితరువాతసూత్రముచూడాలి. నువ్వువదలకుండామళ్ళీమళ్ళీఅడుగుతున్నావుకనుకఈమాటుఘాటైనశాస్త్రవాక్యాలుతీసిచూపించాల్సివస్తుంది.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "శ్రవణాధ్యయనార్థప్రతిషేధాత్....1-3-38"

అంటే

శ్రవణ: వేదశ్రవణమును

అధ్యయన: అధ్యయనమును

అర్థ: అర్థానుసంధానమును

ప్రతిషేధాత్: (శూద్రులకు) నిషేధించుటవలన

అనగా

వేదాధ్యయన, శ్రవణ,
అర్థానుసంధానములనుశాస్త్రములుశూద్రులకునిషేధించుటవలనశూద్రులకుబ్రహ్మవిద్యయందుఅధికారములేదు.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: ముందువేదాలుసస్వరంగానేర్చుకోకపోయినా,
బ్రహ్మవిద్యోపాసనముమనస్సుతోచేయవలసినదేకనుకశూద్రులుధ్యానముఎందుకుచేయకూడదుఅన్నాడురామం. వేదాలునేర్చుకోకుండాఅదికుదరనేసరికి, ఇప్పుడుశూద్రులువేదాలునేర్చుకోకూడదనిఎక్కడుందిఅంటున్నాడు. అందువలనఈసందేహాలుసమూలంగాపోవాలనికొన్నిశ్రుతివాక్యాలనుఉట్టంకిస్తున్నాను, ఆసందేహనిర్మూలనకి.

"పద్యుహవాఏతత్శ్మశానమ్యత్శూద్రసమీపేనాధ్యేతవ్యమ్"

"తస్మాత్శూద్రఃబహురయజ్ఞీయ"

ఈవాక్యాలుశూద్రవర్ణమువారికి

వేదశ్రవణమును, తదధ్యయనమును, తదర్థానుసంధానముకానినిషేధిస్తాయి.

**నేను**: మఱిస్మృతులో!

**మామయ్య**: దానికితరువాతసూత్రముచూడాలి.

**అమ్మ**: తరువాతసూత్రముఏమిటిమామయ్యా!

**మామయ్య**:

## "స్మృతేశ్చ....1-3-39"

అంటే

స్మృతేఃచ: స్మృతులయందుకూడ (అట్లేచెప్పబడియుండుటవలన)

అనగా

స్మృతులయందుకూడఅట్లేచెప్పబడియుండుటవలనశూద్రవర్ణమువారికివేదాధ్యయనాదులకుఅధికారములేదు.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: స్మృతులలోకూడాశూద్రవర్ణమువారికివేదాధ్యయనాదులునిషేధింపబడినట్లేచెప్పారమ్మా.

"అథహాస్యవేదముపశృణ్వతస్త్రపుజతుభ్యామ్శ్రోత్రప్రతిపూరణముదాహరణేజిహ్వాచ్ఛేదోధారణేశరీరభేదః"

"నచాస్యోపదిశేద్ధర్మమ్నచాస్యవ్రతమాదిశేత్" మొదలైనస్మృతివాక్యాలుఆవిషయాన్నేచెబుతాయి.

**నాన్నగారు**: అద్వైతసిద్ధాంతముప్రకారముఅయితేఈసూత్రాలుఎలావర్తిస్తాయో.

**అమ్మ**: ఎందుకని?

**నాన్నగారు**: అద్వైతముప్రకారమునిర్విశేషచిన్మాత్రమగుబ్రహ్మమేపరమార్థమని, తక్కినదంతయుమిథ్యఅనీకదా. బంధముఅనేదినిజంగాలేదనీ, ఆభ్రాంతివాక్యశ్రవణముచేతకలిగేవస్తుయాథాత్మ్యజ్ఞానముచేతనివర్తించబడుతుందనీ, అలానివర్తించబడడమేమోక్షమనీకదావారిమతము. అందువలనశూద్రునికివేదాధ్యయనములేకపోయినా, ఇలాంటివాక్యార్థజ్ఞానముఎవరినుంచిఅయినాకలిగితేసరిపోతుంది.

**అమ్మ**: అప్పుడుకూడా "తత్త్వమసి" లాంటివేదవాక్యాలేకదాతెలుసుకొనవలసినది. కానిమళ్ళీవేదశ్రవణమునిషేధముఅయితే!

**నాన్నగారు**: అలాఅక్కరలేదేమో. అపౌరుషేయమైనవేదాలనుండియేకాక, ఆప్తుడైనఒకపురుషునివలనకూడఆజ్ఞానముసంప్రాప్తించవచ్చును. భ్రాంతితొలగవచ్చును.

**అమ్మ**: అంటే!

**నాన్నగారు**: ధర్మోపదేశముఒకజ్ఞానివద్దశూద్రుడైనాపొందవచ్చుకదా, వేదవాక్యాలువినకపోయినా. అంటే "అదిపాముకాదుత్రాడు" అనిఒకఆప్తుడుచెబితేనీకుయథార్థజ్ఞానముకలిగినట్లు, జ్ఞానిఅయినఆప్తుడునీకుఈకనబడుజగత్తంతాభ్రాంతి, బ్రహ్మఒక్కటేసత్యముఅనిచెబితేఅపరమార్థికమైనబంధము, భ్రాంతినివర్తింపబడియథార్థజ్ఞానముకలుగవచ్చునుకదా.

**నేను**: అసలుఇవేమీఅక్కరలేదు. నిర్విశేషచిన్మాత్రమైనబ్రహ్మముమాత్రమేఉన్నదనీ, అజ్ఞానమువలనవివిధ, విచిత్ర, జ్ఞాతృ, జ్ఞేయవికల్పరూపమైనఈసమస్తప్రపంచముభ్రమవలనఆరోపించబడినదనీతర్కముసహాయముతోను, ప్రత్యక్షానుమానాలతోనువాళ్ళునిర్ణయించీవచ్చుకదా!

**మామయ్య**: అలాగయితేమఱిశ్రుతి, శాస్త్రముఅవసరమేలేదుఅన్నమాట, ఒక్కశూద్రులకేమిటి, ఎవ్వరికీకూడా. రామంచెప్పినప్రకారముఆప్తుడైనజ్ఞానిచేప్రాప్తమయేవాక్యార్థజ్ఞానముకూడాఅక్కరలేదు

**నాన్నగారు**: అలాకాదు.

స్వాభావికముగాలోకవ్యవహారములోభ్రాంతిమూలకముగాప్రవర్తించేమనకుపరమార్థముఇదిఅనిఒకదానివలనతెలిసినతరువాతకదా, ప్రత్యక్షానుమానాలబట్టిదానిని నిర్ధారణచేసుకునేకోరికకలిగేది.

**అమ్మ**: అర్థంకాలేదు.

**నాన్నగారు**: నువ్వుఒకత్రాడునుచూసిపాముఅనుకున్నావు. అప్పుడునీకుఆప్తుడుఅయినవాడువచ్చి "అదిత్రాడుకాదుపాము" అనిచెప్పినప్పుడునువ్వుఅదికదులుతుందా, కరుస్తుందాఅనిప్రత్యక్షానుమానాదిప్రమాణాలవలననిర్ధారణచేసుకొనిఅప్పుడుఅదిపాముకాదు, త్రాడుఅనినిర్ణయించుకుంటావు. అలాగే, ఈకనబడేజగత్తంతాభ్రాంతి, బ్రహ్మఒక్కటేసత్యముఅన్నయథార్థజ్ఞానముఒకఆప్తునివాక్యార్థజ్ఞానమువలనతెలుసుకున్నతరువాతదానినినిర్ధారించుకొనగాకోరికకలుగుతుంది, అప్పుడుప్రత్యక్ష, అనుమానప్రమాణాలద్వారాఆవిషయాన్నినిర్ణయించుకుంటావు.

**మామయ్య**: స్వయంప్రకాశకమైనబ్రహ్మనుతెలుసుకుందికిమఱియొకజ్ఞానముఎందుకు. అలాగయితేరెండుజ్ఞానాలయిపోతాయికదా, మఱిఅద్వైతముఎలాసిద్ధిస్తుంది.

సన్మాత్రమైనఆత్మయేఆనందరూపమనేజ్ఞానమనేఅనుభవానికిపేరేఉపనిషత్జ్ఞానముఉందనిఅంగీరించబడదుకదా.

**అమ్మ**: మామయ్యా, అంతాఅయోమయంగాఉంది. మీరుస్పష్టంగాచెప్పండి.

**మామయ్య**: ఏమీలేదమ్మా,

మీఆయనఅద్వైతముప్రకారముఈసూత్రాలుఎలావర్తిస్తాయిఅన్నప్రశ్నకుశూద్రులకువేదాధ్యయనముఅక్కరలేకపోయినాయథార్థజ్ఞానముఆప్తులద్వారాసంప్రాప్తిస్తేచాలును, అందువలనవేదాధ్యయననిషేధమువలనబాధలేదుఅన్నాడు. మీవాడుమఱిరెండాకులుఎక్కువచదివేడుకనుకతర్కమువలన, ప్రత్యక్షానుమానాలవలనఈజగత్తంతాభ్రాంతి, బ్రహ్మఒక్కటేసత్యముఅన్నవిషయముతెలిసిపోతుంది, ఇంకమోక్షమే, కనుకఆఆప్తవాక్యముకూడాఅక్కరలేదన్నాడు. ఏతావతా, శ్రుతి, శాస్త్రాలుశూద్రులకేకాదుమరెవ్వరికీకూడాఅక్కరలేదుఅన్నపరిస్థితికివస్తున్నాముఆప్రకారము.

**అమ్మ**: "శాస్త్రయోనిత్వాత్" అన్నబ్రహ్మసూత్రము, "తస్మాత్శాస్త్రప్రమాణమ్తే" అనుభగవద్గీతావాక్యముఏమవుతాయి!

**మామయ్య**: అందుకేనమ్మా,

భగవద్రామానుజులు"మోక్షసాధనముగాఉపనిషత్తులయందువిధింపబడినజ్ఞానముఉపాసనారూపమైనదనిన్నీ, దానివలనభగవంతుడుసంతోషిస్తాడుఅనిన్నీ, ఈవిధానముశాస్త్రముద్వారాతెలియవలసినదనిన్నీచెప్పేరు

ఉపనయనాదిసంస్కారపూర్వకముగావేదాధ్యయనముచేయుటవలనకలిగినజ్ఞానమువివేక, విమోకాదిసాధనావిశిష్టమైనఅట్టిఉపాసనమునుఉపాయముగాఅంగీకరిస్తుంది. ఆఉపాసనకుప్రీతిచెందినపురుషోత్తముడుఉపాసకునికిస్వాభావికఆత్మయాథాత్మ్యజ్ఞానమునుఇచ్చికర్మమువలనకలిగిన అవిద్యనునశింపజేసి, సంసారబంధమునుండివిముక్తిచేస్తాడన్నమాట. ఇదీభగవద్రామానుజసిద్ధాంతము.

**అమ్మ**:

అందువలనశూద్రులకుబ్రహ్మవిద్యయందుఅధికారములేదుఅనుటభగవద్రామానుజులసిద్ధాంతములోకుదురుతుంది.

**మామయ్య**: కాని, అందువలనశూద్రులకుమోక్షార్హతలేదుఅనిఅనుకోకూడదు.

వారికిబ్రహ్మవిద్యలుమోక్షసాధనములుకావుఅనిమాత్రమేతెలుసుకోవాలి. మోక్షమిచ్చువాడుభగవంతుడేకనుక, ఆయననుసంతోషపరచుభక్తి, ప్రపత్తులవంటిఇతరోపాయములనుబ్రహ్మవిద్యోపాసనమునకుఅధికారములేనివారుఅనుసరించవచ్చును, మనలాంటివారిపరిస్థితిఆరోజేతెలుసుకొని, సమస్తమానవాళిమేలుకోసంభగవద్రామానుజులుభక్తి, ప్రపత్తులుసాధనములుగాఅందుకేమనకుఅందిచ్చేరు.

**అమ్మ**: అందుకేనన్నమాటభగవద్రామానుజులుఆళ్వార్ప్రబంధాలనుప్రాచుర్యములోనికితీసికొనివచ్చి, అన్నిదేవాలయాలలోనుఆప్రబంధాలుపాడేవిధానాన్నినిర్దేశించేరు.

**మామయ్య**: అవునమ్మా, శ్రీభాష్యంథీరీఅనుకుంటే, మనంఅనుసరించాల్సినప్రాక్టికల్భగవద్విషయము. మీఆయనకుసైన్స్విషయంలాచెబితేఎక్కువఅంగీకరిస్తాడనిఇలాచెప్తున్నాను.

**అమ్మ**: బాగుందిమామయ్యా, ఇంతటితో "అపశూద్రాధికరణము" అయిపోయినట్లేనా!

**నాన్నగారు**: అసలుఈచర్చఅంతా "**అంగుష్ఠమాత్రపురుషః**" అన్నవేదాంతవాక్యమునుండివచ్చింది. అంటే "అంగుష్ఠమాత్రపురుషుడుఎవడు"అనిప్రారంభించి, ఉపాసనాసౌలభ్యంకోసంపరమాత్మఅలాఉంటాడుఅంటూ, ప్రసంగవశమునఆపురుషునిఉపాసనకుఅధికారముదేవతలకుఉన్నదాఅనిచర్చించి, దేవతలకుఉన్నట్లునిర్ణయించి, తరువాతశూద్రులఅధికారముగురించిచర్చించేరు. కాని, ఆముందుప్రారంభించిన "ప్రమితాధికరణము" ఇంకాపూర్తిఅయిపోయిందా?

**నేను**: "ప్రసంగవశము" అంటున్నారు, "ప్రసంగ" అంటేఏమిటి?

**మామయ్య**: "స్మృతస్యఉపేక్షాఅనర్హమ్ప్రసంగమ్" అనినిర్వచనము.

అంటేనువ్వుమీపెరడులోమీనాన్నతోకలసిపనిచేస్తున్నావుఅనుకో,

మీనాన్ననీకుఏయేమొక్కలుఎలాపాతాలోచెబుతున్నాడు,

ఇంతలోమీనాన్నకుఅకస్మాత్తుగాతనుఇంతకుముందుపనిచేస్తున్నప్పుడుపాముకనపడినవిషయముగుర్తువచ్చింది,

ఆవిషయమునీకుచెబితేనువ్వుపనిచేస్తున్నప్పుడుజాగ్రత్తగాఉంటావుకదాఅనిఆవిషయముమీనాన్ననీకుచెప్పేడు.

అంటేఅకస్మాత్తుగాస్మరణకువచ్చి, అసలువిషయముకాకపోయినాఉపేక్షచేయకుండాచెప్పవలసినవిషయముఅది,

అలాంటిదానినిప్రసంగవశమునచెప్పడంఅంటారు.

అలాకాకుండాఅమెరికాలోతుఫానుగురించిచెప్పుకున్నారనుకో. దానినిప్రసంగవశముఅనలేము.

ఇంతకీఆప్రమితాధికరణములోఏమిటిమిగిలిపోయినదంటావుబావా!

**నాన్నగారు**: మనముఆ "ప్రమితాధికరణము" ఆఅంగుష్ఠమాత్రపురుషుడుపరమాత్మే అనికదాచెప్పుకున్నాము,

పురుషుడుఅన్నారుకనుకప్రకృతికాకపోవచ్చు.

కానిఅదిజీవాత్మఎందుకుకాకూడదుఅన్నవిషయమువివరంగాచెప్పినట్లనిపించలేదు.

**మామయ్య**: అందుకేఆమిగిలినదిపూర్తిచేయడానికే "ప్రమితాధికరణశేషము" చెప్పేరు.

**అమ్మ**: అంటేఈ "అపశూద్రాధికరణము" అయిపోయినతరువాతమళ్ళీఈ "ప్రమితాధికరణశేషము" చెప్పేరా!

# 10.ప్రమితాధికరణశేషము:

**మామయ్య**: అవునమ్మా,

మీఆయనఅన్నట్లునిర్ద్వంద్వంగాఆఅంగుష్ఠమాత్రపురుషుడుపరమాత్మే అనిచెప్పాలంటేజీవాత్మఎందుకుకాకూడదోకూడాచెప్పాలి. అందుకేమఱిరెండుసూత్రాలలోఆవిషయముకూడావివరించేరన్నమాట.

**నేను**: జీవాత్మకాదుఅనిచెప్పాలంటేజీవాత్మకుకుదరనిలక్షణాలుఈఅంగుష్ఠమాత్రపురుషునికిఉన్నట్లుచెప్పాలి.

ఏమిటాలక్షణాలు?

**అమ్మ**: ఆసూత్రాలుచెప్పండిమామయ్యా, వాటిలోనేమనకుసమాధానమువచ్చేస్తుందికదా.

**మామయ్య**: అలాగేనమ్మా,

## "కంపనాత్....1-3-40"

అంటే

కంపనాత్: (ఈతనిభయమువలనసమస్తమును) కంపించుచున్నట్లు (శ్రుతియందుచెప్పబడియుండుటవలన)

అనగా

ఈతనిభయమువలనసమస్తమునుకంపించుచున్నట్లుశ్రుతులయందుచెప్పబడుచున్నది. అందువలనఇట్లుచెప్పబడిన "అంగుష్ఠమాత్రపురుషుడుపరమాత్మయే.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: మనముఇంతకుముందు "అంగుష్ఠమాత్రఃపురుషఃమధ్యఆత్మనితిష్ఠతి" (కఠ. ఉ. 4-12), "అంగుష్ఠమాత్రఃపురుషఃఅంతరాత్మా" అనుఉపనిషద్వాక్యాలుచూసేముకదా. అదేసందర్భములో "యదిదమ్కించజగత్సర్వమ్ప్రాణయేజతినిస్సృతమ్మహద్భయమ్వజ్రముద్యంతమ్యయేతద్విదురమృతాస్తేభవంతిభయాదస్యాగ్నిస్తపతిభయాత్తపతిసూర్యఃభయాదింద్రశ్చవాయుశ్చమృత్యుర్ధావతిపంచమః (కఠ.6-2,3)" అనిమంత్రాలున్నాయి.

వీటిఅర్థము "ప్రాణసమానుడైనపరమాత్మపైఆధారపడినదియు, ఆపరమాత్మనుండియేఆవిర్భవించినదియునుఅగుప్రపంచమునఏయేప్రాణిసముదాయముకలదోఆసముదాయమంతయుఆయనకుమిక్కిలిభయమువలనవజ్రాయుధమునుఎత్తినట్లువణకుచుండును. సర్వప్రాణిభయహేతువుఅయినఇట్టిపరమాత్మనుఎవరుతెలిసికొందురోఅట్టివారుముక్తినిపొందగలరు.

ఈపరమాత్మకుభయపడుటవలవఅగ్నితనసహజమగుతపించుటయనుక్రియనుచేయుచుండును. సూర్యుడునుఅట్టిభయమువలననేతపించుచుండును. ఇంద్రుడు, వాయువుకూడఆభయమువలననేతమతమపనులలోనిమగ్నులైయుందురు. ఐదవవాడగుమృత్యువుకూడతనవిధినినెరవేర్చుటకైత్వరపడుచుండును.

అనగాచతుర్ముఖాదిసమస్తదేవతలుకూడభగవంతునికిభయపడుచూ, తమతమనిర్ణీతకార్యములయందుప్రవర్తించుచుందురు. ఆయననిరంకుశైశ్వర్యమునుతెలిసికొనిఆయనకుశేషభూతులుగాప్రవర్తించువారుమోక్షార్హులు.

ఇలాగేబృహదారణ్యకోపనిషత్తులోకూడాయాజ్ఞవల్క్యుడు "ఏతస్యవాఅక్షరస్యప్రశాసనేగార్గి! సూర్యచంద్రమసౌవిధృతౌతిష్ఠతి" అనుచు "పరమాత్మశాసనమునకుసూర్య, చంద్రాదులుకూడతలయొగ్గితమవిధులనుఅతిక్రమించకప్రవర్తిస్తూఉంటారు" అనిచెబుతాడు. ఇట్టిసర్వలోకశాసకత్వముపరమాత్మకేవర్తిస్తుందికానిజీవాత్మకువర్తించదుకనుకఅక్కడ "అంగుష్ఠమాత్రునిగాచెప్పబడినదిపరమాత్మయేఅనితెలుస్తోంది.

**నేను**: అంగుష్ఠమాత్రుడుగానున్నపురుషుడుసమస్తప్రపంచాన్నిఎలాశాసిస్తాడో!

**మామయ్య**: ఆవివరాలకుతరువాతిసూత్రముచూడాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రముమామయ్యా!

**మామయ్య**:

## "జ్యోతిర్దర్శనాత్......1-3-41"

అంటే

జ్యోతిః: జ్యోతిస్సుగా

దర్శనాత్: శ్రుతియందుచెప్పబడుటవలన

అనగా

ఈఅంగుష్ఠపరిమితుడు "జ్యోతిస్సుగా" శ్రుతులయందుచెప్పబడుటవలనఇతడుపరబ్రహ్మమనితెలియుచున్నది.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**మామయ్య**: మనముఇంతకుముందుఅనుకున్నదే! ఇదేకఠోపనిషత్తోపైనచెప్పుకున్నమంత్రాలసందర్భములోనే

"నతత్రసూర్యోభాతినచంద్రతారకమ్

నేమావిద్యుతోభాంతికుతోయమగ్నిః

తమేవభాంతమనుభాతిసర్వమ్

తస్యభాసాసర్వమిదమ్విభాతి"

అన్నమంత్రమున్నది .దీనిఅర్థము "ఆబ్రహ్మముతేజస్సువద్దసూర్యునికిప్రకాశములేదు, చంద్రునికి, నక్షత్రములకుకూడప్రకాశములేదు. మెఱుపులకుప్రకాశములేదు. ఇంకఅగ్నిసంగతిచెప్పవలెనా. ప్రకాశించుఆబ్రహ్మతేజస్సునుఅనుసరించియేసూర్యచంద్రాదితేజోవర్గమంతాప్రకాశిస్తూఉంటుంది. ఆబ్రహ్మముయొక్కతేజస్సుచేతనేఈతేజోవర్గమంతాప్రకాశిస్తూఉంటుంది."

**నేను**: గుర్తువచ్చింది. "దహరాధికరణము" లోచివరిసూత్రాలుచదువుకున్నప్పుడువాటినిఅద్వైతులు "అనుకృత్యధికరణము"

అనిచెప్పిఅక్కడఈమంత్రంవివరించబడుతోందిఅనిఅంటేభగవద్రామానుజులుదానినిఖండించిఈమంత్రము "జ్యోతిర్దర్శనాత్" అనేసూత్రానికివిషయవాక్యముఅనిచెప్పేరనిచెప్పేరు.

**మామయ్య**: అవును.

అందువలనసకలతేజస్సులకుకారణభూతమైనదిఅయినపరమాత్మకుమాత్రమేయుండునదగుతేజస్సు. అదిఈఅంగుష్ఠమాత్రపురుషునికియున్నట్లుఉపనిషత్తుచెబుతోంది.

అంగుష్ఠమాత్రుడైననూసమస్తప్రపంచమునూఅతిక్రమించి, నియమించగలతేజస్సుగలవాడుపరమాత్మ.

ఛాందోగ్యోపనిషత్లో "పరంజ్యోతిఃఉపసంపద్యస్వేనరూపేణఅభినిష్పద్యతే" (ఛా. 8-12-2) అనుచుపరమాత్మనేపరంజ్యోతిఅనిసంబోధిస్తున్నారు. బృహదారణ్యకోపనిషత్తులోకూడా "అథయదతఃపరోదివోజ్యోతిర్దీప్యతే " (ఛా. 3-13-7) అనిపరమాత్మయేపరజ్యోతిగాచెప్పబడుతోంది. నమ్మాళ్వార్ "పరంశుడర్" అనిపరమాత్మనుసంబోధిస్తారు.
అందువలనఅట్టిపరంజ్యోతిఅయినపరమాత్మయేఅంగుష్ఠమాత్రపురుషునిగాఈసందర్భములోచెప్పబడినట్లుతెలుస్తోంది.

దీనితో "ప్రమితాధికరణశేషము" తోబాటుప్రమితాధికరణముపూర్తిఅయింది.

**అమ్మ**: ఇంతటితోఈతృతీయాధ్యాయముఅయిపోయినట్లేనా!

# 11.అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణము:

**మామయ్య**: మరొక్కచిన్నఅధికరణముఉన్నదమ్మా, "అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణము" అని.

**అమ్మ**: అదిదేనిగురించి.

**మామయ్య**: "ఛాందోగ్యోపనిషత్" లోఆకాశోహవైనామరూపయోఃనిర్వహితాతేయదంతరాతద్బ్రహ్మతదమృతమ్సఆత్మా" అనివస్తుంది. ఇక్కడఆకాశశబ్దవాచ్యుడుఎవరుఅన్నసంశయానికిసమాధానముగాఈఅధికరణమువచ్చింది.

**నేను**: ఇంతకుముందు "ఆకాశాధికరణము" లోచెప్పుకున్నాముకదాఇదేవిషయము. మళ్ళీచెబుతున్నారా!

**మామయ్య**: మళ్ళీచెప్పడంకాదు, అక్కడ "అస్యభూతస్యకాగతిఃఇతిఆకాశహోవాచ.....

ఇమానిభూతానిఆకాశాదేవసముపద్యంతే...."

అన్నమంత్రాలవద్దఆకాశశబ్దముభూతాకాశముకాకసమస్తజగత్కారణభూతమైనపరమాత్మనేచెబుతుందిఅనిచెప్పేరు. ఇక్కడఈమంత్రాలలోఆకాశశబ్దవాచ్యుడుజీవాత్మకాకపరమాత్మయేఅనిచెబుతున్నారు.

**నేను**: అర్థమయింది, ఇక్కడ "....తదమృతమ్సఆత్మా" అనికదాఉంది.
ఇక్కడఆత్మఅంటేజీవాత్మఅనుకుంటారేమోననిఆసంశయనివృత్తిచేస్తున్నామన్నమాట.

**మామయ్య**: అవును.

**నేను**: మఱి, "అర్థాంతరాదివ్యపదేశాధికరణము" అనిఎందుకుఅన్నారు?

**మామయ్య**: ఈఅధికరణములో "ఆకాశశబ్దవాచ్యుడుజీవాత్మకాకపరమాత్మయే" అనిచెప్పడమేకాక "పరమాత్మజీవాత్మకంటెభిన్నుడు, విలక్షణుడు" అన్నవిషయాన్నిచెప్పేసూత్రాలుకూడాఉన్నాయి. "అర్థాంతర" అంటే "వేఱుఅయినఅర్థము" అంటేపరమాత్మవిలక్షణుడుఅనిఅర్థము. ఇంతకుముందు "ఆకాశాధికరణము" అనివచ్చినదికనుకదీనికి "అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణము" అనిఅన్నారు. "ఆది" అనడంవలనఆకాశమువిషయముకూడావచ్చేస్తుందికదా! అంతేకాకఈఅధికరణములోమొదటిసూత్రము "**ఆకాశఃఅర్థాంతరత్వాదివ్యపదేశాత్**" అనివస్తుంది. మొదటిసూత్రాన్నిబట్టికూడా "అధికరణము" పేరుఉంచడంమనముఇంతకుముందునుండీచూస్తున్నదేకదా. "ఈక్షత్యధికరణానికి" పేరు "ఈక్షతేర్నాశబ్దాత్" అన్నసూత్రాన్నిబట్టిపేరువచ్చినట్లు.

**అమ్మ**: దీనిలోఎన్నిసూత్రాలున్నాయి?

**మామయ్య**: మూడుసూత్రాలమ్మా, మనముఅనుకున్నట్లుగా, ఒకసూత్రముఆకాశశబ్దవాచ్యుడుపరమాత్మయేఅనిచెబితే, మఱిరెండుసూత్రాలుజీవాత్మకంటెపరమాత్మవిలక్షణుడుఅన్నవిషయాన్నిచెబుతాయి.

**అమ్మ**: ఏమిటిమామయ్యామొదటిసూత్రము!

**మామయ్య**:

## "ఆకాశఃఅర్థాంతరాదివ్యపదేశాత్...1-3-42"

అంటే

ఆకాశః: ఆకాశశబ్దవాచ్యము

(పరబ్రహ్మఏలనన)

అర్థాంతర: (పరమాత్మజీవాత్మకన్న )విలక్షణమైనదిగా

వ్యపదేశాత్: చెప్పబడుటచేత

అనగా

జీవాత్మకంటెపరమాత్మవిలక్షణమైనదిగా (శ్రుతులయందు) చెప్పబడుటవలనఆకాశశబ్దముపరమాత్మకేవర్తిస్తుంది.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

**నాన్నగారు**: ఈసూత్రముకూడాఛాందోగ్యోపనిషత్మంత్రాలగురించేనన్నావుకదా. ఏమిటిఆమంత్రాలు!

**మామయ్య**: "ఛాందోగ్యోపనిషత్" లో 8వఅధ్యాయములో14, 15 వఖండములోనివిఈమంత్రాలు.

"ఆకాశోహవైనామరూపయోఃనిర్వహితాతేయదంతరాతద్బ్రహ్మతదమృతమ్సఆత్మా

ప్రజాపతేఃసభామ్వేశ్మప్రపద్యే

యశోఽహమ్భవామిబ్రాహ్మణానామ్యశోరాజ్ఞామ్యశోవిశామ్

యశోహిమనుప్రాపత్సిసహాహమ్యశసామ్యశఃశ్యేతమదత్కమదత్కశ్యేతమ్లిందుమాభిగామ్లిందుమాభిగామ్(ఛా. 8-14-1)

తదేతద్బ్రహ్మప్రజాపతయేఉవాచప్రజాపతిఃమనవేమనుఃప్రజాభ్యఃఆచార్యకులాత్వేదమధీత్య

యథావిధానమ్గురోఃకర్మాతిశేషేణఅభిసమావృత్యకుటుంబేశుభేదేశమ్స్వాధ్యాయమధీయానః

ధార్మికన్విందధదాత్మనిసర్వేంద్రియాణిసంప్రతిష్ఠాప్యాహిసన్సర్వభూతానిఅత్రతీర్థేభ్యఃసఖల్వేవమ్వర్తయన్యావదాయుషమ్

నచపునరావర్తతేనచపునరావర్తతే"((ఛా. 8-15-1)

అన్నవిఈమంత్రాలు

ఈమంత్రాలకుఅర్థము

ఆకాశముఅనబడునదినామ, రూపనిర్వాహకముచేయును. ఈనామ, రూపములుదేనియందుఇమిడియుండునోఅదిఅమృతము, ఆత్మ

నేనుప్రజాపతిభవనమునసభకువచ్చెదను. నేనుబ్రాహ్మణులయశస్సును. రాజులయశస్సును. వైశ్యులయశస్సును. నేనుఆయశస్సునుపొందగోరుదును. నేనేఆయశస్సులకుయశస్సును. నేనుఎప్పుడునుక్రిందకుజారిపోవుస్థలమునకువెళ్ళకుండెదనుగాక.

బ్రహ్మఈజ్ఞానమును (కశ్యప) ప్రజాపతికిని, ప్రజాపతిమనువునకు, మనువుమనుష్యజాతికితెలిపిరి.

ఎవరువేదములనుఆచార్యగృహమునందుసక్రమముగా,
సలక్షణముగాఆఆచార్యులసమయాన్నిబట్టిఆయనకుసేవచేయుచు,
అభ్యసించిగృహస్థాశ్రమముస్వీకరించిఉత్తమమైనస్థలమునందుజీవితాంతమువరకుస్వాధ్యాయముచేయుచు,
ఇంద్రియనిగ్రహముకలిగి, తక్కినప్రాణులనుకష్టపెట్టకవాటికిఅనుకూలముగాచరించుచూ,
ఇతరకుటుంబసభ్యులకుఅధ్యాపనముచేయుచునుందురోవారుబ్రహ్మలోకమునుపొందిమఱివెనుకకుతిరిగిరారు,
వెనుకకుతిరిగిరారు."

అలాగేఛాందోగ్యోపనిషత్లో 8 వఅధ్యాయములో 13 వఖండములోఈమంత్రమున్నది.

"శ్యామాచ్ఛబలమ్ప్రపద్యేశబలాచ్ఛ్యామమ్ప్రపద్యే

అశ్వఇవరోమాణివిధూయపాపమ్చంద్రఇవరాహోర్ముఖాత్ప్రముచ్యధూత్వాశరీరమ్అకృతమ్కృతాత్మా

బ్రహ్మలోకమ్అభిసంభవామీతిఅభిసంభవామీతి(ఛా. ఉ. 8-13-1)

దీనిఅర్థము

"తమస్సునుండిఈచిత్రవర్ణప్రపంచమునకు, ఈచిత్రవర్ణప్రపంచమునుండితమస్సునకువచ్చుచుందును.

అశ్వమురోమములనువిదల్చినట్లుపాపమునుపోగొట్టుకొనిచంద్రుడురాహువుముఖమునుండిబయల్వెడలినట్లుశరీరము నుండిబయల్వెడలికృతార్థుడనైనిత్యమగుపరబ్రహ్మలోకమునుపొందుచున్నాను. పొందుచున్నాను."

**నేను**: అయితేఇక్కడ "తత్బ్రహ్మతదమృతమ్సఆత్మా" అనిఉందికనుకజీవాత్మయేఅనేనాపూర్వపక్షము.

**మామయ్య**: అంతేకాకఅంతకుముందు 8 వఅధ్యాయములో 13 వఖండములో
"అశ్వఇవరోమాణివిధూయపాపమ్చంద్రఇవరాహోర్ముఖాత్ప్రముచ్యధూత్వాశరీరమ్అకృతమ్కృతాత్మాబ్రహ్మలోకమ్అభిసంభవామీతి" అనికూడాఉందికదా. అంటే
"అశ్వమురోమములనువిదల్చినట్లుపాపమునుపోగొట్టుకొనిచంద్రుడురాహువుముఖమునుండిబయల్వెడలినట్లుశరీర మునుండిబయల్వెడలికృతార్థుడనైనిత్యమగుపరబ్రహ్మలోకమునుపొందుతున్నాను" అనిఅర్థము.
అంటేఇలాశరీరముపోగొట్టుకోవడంఅంటేనామరూపాలనుపోగొట్టుకోవడమేకదా. అలానామ,
రూపాలుపోయినముక్తాత్మపూర్వావస్థలోదేవ, మనుష్యాదినామరూపములుకలిగియుండి, వాటినిపోగొట్టుకొని,
"తద్బ్రహ్మతదమృతమ్" అనిచెప్పబడినట్లుఅమృతత్వముపొంది, "ఆకాశ" అనగా "ఆసమంతాత్కాశతేఇతిఆకాశః"
అనిఅర్థమునుఅనుసరించిఅంతటనూప్రకాశించునదిఅనిఇక్కడచెప్పబడినదికనుక "ఆకాశశబ్దవాచ్యుడు"
ముక్తాత్మఅనిఅంటారుపూర్వపక్షములో.

**అమ్మ**: అంటేనామ, రూపాలనువిపోగొట్టుకొనడంకాని, అంతటనూప్రకాశించడంకానిముక్తాత్మకువర్తిస్తుందికనుకఅని, అంతేనా. మఱితద్బ్రహ్మఅంటే

**మామయ్య**: "బ్రహ్మవిత్బ్రహ్మైవభవతి" అనికనుకఆముక్తాత్మకేబ్రహ్మశబ్దమువర్తిస్తుందన్నమాట.

**నేను**: ఈవాక్యముదహరవిద్యకుసంబంధించినదవడంవలనదహరాకాశముఅనుకోకూడదా.

**మామయ్య**: అలాకాదు. ఆవాక్యాలకూ, ఈవాక్యాలకూమధ్యప్రజాపతిఅనివాక్యమున్నది. దానిలోజీవుడుముక్తుడుఅయేవరకుఅతనిస్వరూపముతెలిపి, ఆపైన "విధూయపాపమ్" అనువాక్యముచెప్పబడింది. అందువలనముక్తాత్మయేఇక్కడఆకాశశబ్దవాచ్యుడు" అనిపూర్వపక్షము.

**అమ్మ**: మఱిభగవద్రామానుజులసమాధానము!

**మామయ్య**: ఇక్కడ "ఆకాశ" శబ్దానికి "నామరూపయోఃనిర్వహితా" అనివిశేషణము. అంటేనామరూపములనిర్వాహకత్వము, అనగానామ, రూపములనేర్పరచుట, ఆనామ, రూపములతోనున్నజీవులనుసంరక్షించుట, ఆనామరూపములనుపరత్యజింపజేసి, లయముచేసుకొనుటఇవిఅన్నియు "జన్మాద్యస్యయతః" అనుబ్రహ్మసూత్రములోచెప్పినట్లుపరమాత్మకుమాత్రమేసంభవము.

ముక్తాత్మకుజగన్నిర్మాణసామర్థ్యములేదు. నాలుగవఅధ్యాయములో "జగద్వ్యాపారవర్జ్యాధికరణము" అన్నఅధికరణములఈవివరాలుఇంకాతెలుసుకుంటాము.

**నేను**: నామ, రూపాలుపరమాత్మవలననేఅనిఎలాచెబుతున్నారు. నాకునామంఇచ్చినదిమానాన్నగారు, రూపంఇచ్చినదిమాఅమ్మ. అంటేవారుఇద్దరూఅనుకోండి.

**మామయ్య**: "అనేనజీవేనఆత్మనాఅనుప్రవిశ్యనామరూపేవ్యాకరవాణి" (ఛా. ఉ. 6-37-2) అనికదాఉపనిషత్తుచెబుతుంది. అంటేజీవునిశరీరమునుసృష్టించినతరువాతపరమాత్మతానుజీవునితోదానిలోఅనుప్రవేశముచేసినామ, రూపవ్యాకరణముచేస్తాననికదాచెప్పుకున్నాడు. నువ్వుమీఅమ్మకు, నాన్నకుపుట్టడానికినిర్ణయించినదిమీఅమ్మ, నాన్నలుకారు. వారుకేవలమునామమాత్రమునకేకారణభూతులు, అసలుకారణముపరమాత్మయేకదా. నువ్వుపుట్టకముందునువ్వుఎవరో, ఎలాఉంటావోమీఅమ్మా, నాన్నలకుతెలియదు. అంతెందుకుమనముమరుక్షణముఏమవుతామోమనకుతెలియదు. "యఃసర్వజ్ఞఃసర్వవిత్" "యస్యజ్ఞానమయమ్తపఃతస్మాదేతత్బ్రహ్మనామరూపమన్నమ్చజాయతే" (ఛా.ఉ. 1-1-9)

అనగాఎవడుసమస్తమునుసామాన్యవిశేషములుగాతెలిసికొనియున్నవాడోఎవనివలననామ, రూపమగుపృథివికలుగుచున్నదోఆయనపరమాత్మఅనికదాఉపనిషత్తుచెబుతుంది. ఈనామ, రూపములుకలిగేదిపరమాత్మవలననే. ఇవిరెండూఅవినాభావసంబంధముకలిగియుంటాయి.

అందుకేమనమునిత్యముపురుషసూక్తములో "సర్వాణిరూపాణివిచింత్యధీరఃనామానికృత్వాఅభివదన్యదాస్తే" అనగా "సర్వజ్ఞుడగుపురుషోత్తముడుసమస్తరూపములనుసంకల్పించి, వానికితగిననామములనుపెట్టిపిలుచుచున్నాడు" అనిచదువుతాము.

**నాన్నగారు**: ఇక్కడమంత్రములో "యదంతరా" అనికదాఉన్నది, అంటేఏమిటి?

**మామయ్య**: అంటేఈనామ, రూపములకంటేవేఱయినదిఅన్నమాట. అంటేఈజీవుళ్ళకందరకూనామ, రూపనిర్వాహకముచేస్తూఉండి, వాటికివిలక్షణమైనపరమాత్మఅన్నమాట. ఈమంత్రములోచెప్పబడిన "ఆకాశ" శబ్దముచేత "తనప్రభావమువలనసమస్తవిశ్వాకారమునుపొంది, అంతటాప్రకాశించు" అనుఅర్థమువలననిరుపాధికమైనబృహత్త్వమును, అంతేకాకఅమృతత్వమును, నామ, రూపనిర్వాహకత్వముచెప్పుటవలనసత్యసంకల్పత్వము, జగత్కారణత్వమును, "యదంతరా" అనుటవలన "అపహతపాప్మత్వమును" చెప్పుతున్నారు. ఈలక్షణాలన్నీపరమాత్మకేవర్తిస్తాయితప్పముక్తాత్మకుకాదు.

**నేను**: "ధూత్వాశరీరమ్" అనుతరువాతివాక్యములోముక్తాత్మచెప్పబడడంలేదా!

**మామయ్య**: తరువాత "బ్రహ్మలోకమ్అభిసంభవామి" అనికదా. అంటేపరబ్రహ్మనుపొందుతానుఅనిఅర్థము. అలాంటప్పుడుఅంతకుముందుస్థితిలోనామ, రూపములున్నట్లేకదా. అవిఎలావచ్చేయి. పరమాత్మనుపొందేస్థితిలోనామ, రూపములున్నశరీరత్యాగముకలిగిముక్తాత్మఅయితేఅట్టిముక్తాత్మకునామ, రూపనిర్వాహకముఎలాకుదురుతుంది.

**నేను**: మఱిమధ్యలోవచ్చినప్రజాపతివాక్యము!

**మామయ్య**: ఇక్కడఆకాశశబ్దముచేతదహరాకాశమేగుర్తింపబడడంచేతప్రజాపతివాక్యముఉపాసకునిస్వరూపముచెప్పడానికివచ్చింది. అందువలనఉపాస్యమైనదహరాకాశమేఅనగాపరమాత్మయేప్రాప్యముగాతెలుసుకోవాలి.

**నాన్నగారు**: ముండకోపనిషత్లోకూడా "నామరూపేవిహాయ" అనిఏదోమంత్రముచెప్పుకున్నాముకదా!

**మామయ్య**: అవును. ముండకోపనిషత్లోది

"యథానద్యఃస్యందమానాఃసముద్రేఅస్తమ్గచ్ఛంతినామరూపేవిహాయ

తథావిద్వాన్నామరూపాత్విముక్తః

పరాత్పరమ్పురుషమ్ఉపైతిదివ్యమ్"

అనిఆమంత్రము. అనగానదులుతమ,
తమపేరులనురూపములనువిడచిసముద్రములోఏకాకారములైకలసిపోయినట్లుఉపాసకుడుపరమాత్మనుపొందుచున్నాడుఅనిఇంతకుముందుచెప్పుకున్నాము.
ముక్తాత్మప్రకృతిసంబంధమైనశరీరముపోగొట్టుకొనిపరమాత్మనుపొందుతాడనేదానిఅర్థము.

**నేను**: "విధూయపాపమ్" అన్నారు. అంటేపాపాలుమాత్రమేపోగొట్టుకోవడంఅంటేపుణ్యాలుఉంటాయనా,

**మామయ్య**: శ్రీకృష్ణభగవానుడుచరమశ్లోకములో "అహమ్త్వాసర్వపాపేభ్యో..." అంటాడు.
అంటేఆయననుపొందడానికిప్రతిబంధకాలన్నీపాపాలే.

**నేను**: ఇక్కడముక్తాత్మలగురించిచెప్పేరుకానిమఱిబద్ధాత్మలగురించిచెప్పలేదా!

**మామయ్య**: "అమృతమ్" అన్నప్పుడుఅంతముండేఈలోకాలలోఉండేబద్ధాత్మలకుఅసలువర్తించదుకదా,
అయినాబద్ధాత్మలగురించితరువాతసూత్రములోచెప్పేరులే.

**నేను**: ఈనామ, రూపవ్యాకరణముచేసినదిపరమాత్మయేనా! నామవ్యాకరణము "పాణినిమహర్షి"
రచించేడుఅనికదాచెప్పుకుంటాము.

**మామయ్య**: ఇక్కడ "వ్యాకరణము" అంటే "విభజించడం" అనిఅర్థము. తనయందుసూక్ష్మావస్థలోనున్నచిదచిత్తులను
"బహుస్యామ్" అనిసంకల్పించి, వాటికినామ, రూపవిభాగమునేర్పరచడంసృష్టికార్యములోపరమాత్మనిర్వహించేదేకదా.
అందువలననేప్రతిరూపానికినామముఉంటుందన్నమాట.

పాణినిమహర్షితనురచించినశబ్దవ్యాకరణశాస్త్రమైనఅష్టాధ్యాయిలోప్రకృతి,
ప్రత్యయములనువిభజించేవిధానములనువాటికిసంబంధించిననియమాలనుఏర్పాటుచేసేడు.
అలాగేకణాదమహర్షితమవైశేషికదర్శనములోరూపవిభాగాన్నిఆయనప్రకారముతెలియచేసేడు. కాని,
వీటినిసూక్ష్మావస్థలోనున్నచిదచిత్తులకునామ, రూపవిభాగముఏర్పాటుచేయడమనిభావించరాదు.

సమస్తసృష్టియొక్కనామ, రూపవ్యాకరణమునకుపరమాత్మయేకారణభూతుడు.

**నేను**: ఇందాకా "బ్రహ్మవిత్బ్రహ్మైవభవతి" అంటూజీవాత్మయేపరబ్రహ్మముఅవుతాడుఅనిచెప్పేరుపూర్వపక్షములో.
కానిదీనికిమీరుఇప్పుడుచెప్పినదానిలోసమాధానమురాలేదే.

**మామయ్య**: దానికితరువాతసూత్రములుచూడాలి.

**అమ్మ**: ఏమిటిఆసూత్రములుమామయ్యా!

**మామయ్య**: జీవునికంటెపరమాత్మయొక్కవిలక్షణత్వముతెలపడానికిఇక్కడఉన్నవిరెండుసూత్రాలమ్మా! అందులోమొదటిది.

## "సుషుప్త్యుత్క్రాన్త్యోఃభేదేన....1-3-43"

అంటే

సుషుప్తిఉత్క్రాంత్యోః: సుషుప్తి, జాగ్రత్అవస్థలయందు

భేదేన: (జీవాత్మపరమాత్మకంటె) భిన్నుడుగ

(వ్యపదేశాత్: చెప్పియున్నందున)

అనగా

జాగ్రత్సుషుప్తిఅవస్థలయందుపరమాత్మనుభిన్నుడుగా (శ్రుతులయందు) చెప్పియుండుటవలనజీవాత్మకంటెపరమాత్మభిన్నుడు. (వేఱయినవాడు).

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్య!

**నేను**: సూత్రములో "వ్యపదేశాత్" అనిలేదుకదా, అర్థచెప్పినప్పుడుచెప్పుకోవాలా!

**మామయ్య**: "వ్యపదేశాత్" అన్నపదముముందుసూత్రమునుండితెచ్చుకోవాలి.

**నాన్నగారు**: ఇక్కడఏఉపనిషత్వాక్యాలగురించిచెబుతున్నారు!

**మామయ్య**: బృహదారణ్యకోపనిషత్తులో

"కతమఆత్మేతి।యోఽయమ్విజ్ఞానమయఃప్రాణేషుహృద్యన్తఃజ్యోతిఃవిజ్ఞానమయఃప్రాణేషుహృద్యన్తఃజ్యోతిఃపురుషఃపురుష స్ససమానఃసన్నుభౌలోకావనుసంచరతి।ధ్యాయతీవలేలాలయతీవసహిస్స్వప్నోభూత్వేమమ్లోకమతిక్రామతిమృత్యోరూపాణి॥"

అనిమంత్రమున్నది.

ఈమంత్రముజనక, యాజ్ఞ్యవల్క్యసంవాదములోనిది. యాజ్ఞ్యవల్క్యునికథఇంతకుముందుచదువుకున్నాముకదా, దీనిఅర్థము

"ఆత్మ అననేమి? ప్రాణములందువిజ్ఞానస్వరూపుడుగాఉండువాడుఆత్మ. హృదయాంతరాళమునజ్యోతిస్స్వరూపుడు. ఉభయలోకములనుసంచరించుచుండును, స్వప్నావస్థయందు, జాగ్రదవస్థయందును. ...

ఇట్లుఈమంత్రముజీవాత్మగురించిచెబుతూ, "ప్రాజ్ఞేనాత్మనాసంపరిష్వక్తోనబాహ్యమ్కించనవేద"

అనగా "బాహ్యవస్తువులుతెలుసుకొనకసుషుప్తిఅవస్థయందుసర్వజ్ఞుడగుసర్వేశ్వరునితోకలసియున్నాడు" అనిచెబుతుంది.

అలాగేనిద్రనుండిమేల్కొనినపుడును "ప్రాజ్ఞేనాత్మనాఅన్వారూఢఉత్సర్జన్యాతి" అనుచుజీవుడు

"సర్వజ్ఞుడగుపరమాత్మనుండిబయల్వెడలుచున్నాడనికూడాచెప్పబడినది.

ఇలాసుషుప్తిఅవస్థలోజీవాత్మపరమాత్మతోకలసియుండుట,
మేల్కొనినపుడునుపరమాత్మనుండియేబయల్వెడలుటచెప్పబడడంవలనజీవాత్మ,
పరమాత్మలుఒక్కటికాదుభిన్నులేఅన్నవిషయముస్పష్టమవుతోంది.
ఆఇద్దరూఒక్కటేఅయితేకలసిఉండడంసంభవమేకాదుకదా,

**నేను**: అక్కడకలసియున్నదివేఱొకజీవుడితోఅనిఅనుకోకూడదా!

**మామయ్య**: "ప్రాజ్ఞేన" అనిరెండుమంత్రాలలోనుమళ్ళీమళ్ళీచెబుతున్నారు.
వేఱొకజీవుడుఅయితేసర్వజ్ఞత్వముసంభవముకాదు, "యఃసర్వజ్ఞఃసర్వవిత్" అనిపరమాత్మకేకదాఉపనిషత్చెప్పింది.
అందువలనఅక్కడచెప్పబడినదిపరమాత్మయే.

అంతేకాకఅంగుళ్యగ్రముతననేఅనగాఅదేఅంగుళ్యగ్రమునుతాకలేనట్లుఒకజీవాత్మతనతోనేకలసియున్నదనిచెప్పడంకూడా హాస్యాస్పదమవుతుంది. కనుకపరమాత్మ, జీవాత్మవేఱువేఱుఅనిఈఉపనిషద్వాక్యాలవలనతెలుస్తోంది.

**నేను**: జీవాత్మ, పరమాత్మలభేదముగురించిఇంతకుముందుచెప్పేరుకదా. మళ్ళీచెప్పడంఎందుకు.

**మామయ్య**: ఒకరాటపాతినతరువాతబాగుగానాటుకుందోలేదోఅనిచూసిమళ్ళీమట్టిపోసిదట్టుతాము. అలాచేయడాన్ని "స్థూణానిఖననన్యాయము" అనిఅంటారు. ఈసందర్భములోసూత్రకారులైనబాదరాయణులేస్పష్టంగా "భేదేన" అనిచెబుతూజీవాత్మ, పరమాత్మలవైలక్షణ్యాన్నినిస్సంశయముగాపునస్స్థాపించేరు.
ఇంతేకాదుతరువాతిసూత్రములోఈవిషయాన్నేవివరిస్తారు.

**అమ్మ**: తరువాతిసూత్రముఏమిటిమామయ్యా!

**మామయ్య**:

## "పత్యాదిశబ్దేభ్యః....1-3-44"

అంటే

పతిఆది: పతిమొదలగు

శబ్దేభ్యః: శబ్దములు (శ్రుతియందుఉండుటవలన)

అనగా

శ్రుతియందుపతిమొదలగుశబ్దములచేఇట్లుకలుసుకొనబడువాడుచెప్పబడుటచేతఅతడుపరమాత్మయేఅనితెలియుచున్నది.

**అమ్మ**: కొంచెంవివరించండిమామయ్యా!

### మామయ్య:

ఇందాకామనమనుకొన్నట్లుసుషుప్త్యవస్థలోజీవాత్మనుకలుసుకొనుపరమాత్మగురించిబృహదారణ్యకోపనిషత్తులోతరువాతమంత్రాలలో "సర్వస్యాధిపతిఃసర్వస్యవశీసర్వస్యఈశానః.." (బృ.ఉ. 7-4-22) అంటేసర్వమునకుఅధిపతియును, సర్వమునుతనవశమునందుఉంచుకున్నవాడును, సర్వమునునియమించువాడును" అనిన్నీ,
"సనసాధునాకర్మణాభూయాన్నోఏవఅసాధునాకనీయాన్...(బృ.ఉ. 6-4-24)" అనగాఇతడుమంచికర్మచేగొప్పవాడును, చెడుకర్మచేతక్కువవాడుకానివాడునుఅనిన్నీ,
"ఏషసర్వేశ్వరఏషభూతాధిపతిఃఏషభూతపాలఏషసేతుఃవిధరణఏషాంలోకానామ్అసంభేదాయ ..(బృ.ఉ. 6-4-25) అనగాఇతడుసర్వేశ్వరుడు, భూతాధిపతి, భూతపాలకుడు, లోకములనన్నింటినిఇక్కట్లులేకుండాఒకక్రమములోధరించియుండువాడుఅనిన్నీ,
"తమేతమ్వేదానువచనేనబ్రహ్మణావివిదిషంతిఏతమేవవిదిత్వామునిర్భవతిఏతమేవప్రవ్రాజినోలోకమిత్యంతఃప్రవ్రజంతిసవాఏషమహానజఆత్మాఉన్నాదోవసుదానఃఅజరఃఅమృతఃఅభయఃబ్రహ్మ...(బృ.ఉ. 6-4-22)"
అనగాఇతనినివేదాధ్యయనమూలముగాతెలియగోరుచున్నారు, ఇతనినిఉపాసించిమునియగుచున్నారు. ఇతనినిపొందగోరియేసన్యాసులుసన్యసించుచున్నారు. ఈఆత్మగొప్పవాడు, కర్మవశమునపుట్టనివాడు, అన్నమును, ధనమునుఇచ్చువాడు. ముసలితనము, మరణము, సంసారభయములేనివాడుఅనిన్నీవివరించింది.

ఒకవిశేషణముకాకసర్వస్యఅధిపతి, సర్వస్యవశీ, సర్వస్యఈశానఃఅంటూ ...

**నేను**: అన్నిటికీయజమానిఅనిఒకటేకదాఅర్థము.

**మామయ్య**: అన్నిపదాలూపరమాత్మకేవర్తించవచ్చు. కానివాటిఅర్థాలుఒకటికాదు.

"పారక్షణే" అనుధాతువుఅర్థమువలనపాతిఇతిపతిఃఅనగారక్షించేవాడుఅనిఅర్థము,
వశీఅంటేసమస్తమునుతనవశమునందుఉంచుకొనువాడనిఅర్థము,
సర్వస్యఈశానఃఅంటేసమస్తమునునియమించువాడనిఅర్థము. వీటన్నిటికీఅర్థాలుఒకటికాదు.
ఒక్కొక్కపదముతోపరమాత్మయొక్కఒక్కొక్కవిశేషముచెప్పేరు. ఇలాసర్వేశ్వరత్వము, జగదాధారత్వము,
జగత్పతిత్వముఇవన్నీచెప్పినప్పుడుజగత్తులోమఱేజీవాత్మకన్నాకూడాపరమాత్మవిలక్షణమైనవాడుఅనిఅర్థముఅవు
తోందికదా. మీనాన్నగారుమీఅమ్మకుభర్తఅనిచెప్పినప్పుడుమీఅమ్మ,
మీనాన్నగారుఒకేవ్యక్తిఅవడంసంభవముకాదుకదా. అందరకూఅన్నమును,
ధనమునుఇచ్చువాడుఅనగాఇచ్చువాడుఅయినపరమాత్మ, పుచ్చుకొనేజీవుళ్ళువేఱుఅవాలికదా.
అంతేకాకముక్తాత్మలకుకాని, బద్ధాత్మలకుకానిఈవిశేషణాలువర్తించవు. "సకలేతరవిలక్షణ"
అనిశరణాగతిగద్యలోఅన్నట్లుపరమాత్మయొక్కవైలక్షణ్యముఈఉపనిషద్వాక్యాలవలనసుస్పష్టమవుతోంది.

**నేను**: మఱి "బ్రహ్మవిత్బ్రహ్మైవభవతి" అనిజీవాత్మ, పరమాత్మఐక్యమునుచెప్పేవాక్యాలగురించిఏమిచెబుతారు.

**మామయ్య**: ఈవిషయముఇంతకుముందుచదువుకున్నదే. అందుకనిమళ్ళీచెప్పలేదు.
అక్కడపరబ్రహ్మనుతెలుసుకున్నవాడుఅనగాముక్తాత్మదాదాపుగాపరబ్రహ్మలక్షణాలనుపొందుతాడనిఅనగాఅష్టగుణావి
ర్భావముపొందుతాడనిఅర్థము. అంటేజగత్కారణత్వము, అంటేజగత్సృష్టి, స్థితి, లయకార్యనిర్వహణము,
శ్రియఃపతిత్వముఇలాంటికొన్నిలక్షణాలనుతప్పమిగిలినలక్షణాలలోముక్తాత్మపరమాత్మసమానమైనగుణాలనుకలిగిఉం
టాడుఅనిచెప్పడమేఈశ్రుతివాక్యముయొక్కఉద్దేశ్యము. బ్రహ్మపదానికివ్యుత్పత్తినిబట్టిపెద్దది,
గొప్పదిఅనిచెప్పుకుంటేముక్తాత్మకూడాఅట్టిబృహత్త్వాన్నిపొందుతాడన్నమాట.
అలాకాకుండాలాక్షణికంగాకూడాచెప్పుకోవచ్చు. ఆపిల్లవాడుసింహమురా, అంటేసింహమువంటిబల,
పరాక్రమాలున్నవాడనితప్ప, సింహమనికాదుకదా. అంతేకాకమనశాస్త్రాలలో "ఏవ" కారానికిఅంటే "బ్రహ్మైవ" అంటే
"బ్రహ్మయే" అనివచ్చినచోట "బ్రహ్మఇవ"
అంటేబ్రహ్మవంటివాడుఅనిఅర్థముచెప్పుకోవడంకూడాచాలాచోట్లచూస్తామనికూడాఇంతకుముందుఅనుకున్నాము. "న"
కారానికిఅల్పత్వముకూడాఒకఅర్థమనికూడామనముఇంతకుముందుఅనుకున్నదే.
పోయినసారిమీతోటపంటపాడయిపోయిబాగాతక్కువదిగుబడిఅయితే "ఈసారిపంటలేదు" అనిఅనుకున్నాముకదా.
ముక్తాత్మ, పరమాత్మలఅల్పభేదాన్నిఅభేదముగాచెప్పుకోవచ్చన్నమాట.
ఈవివరణలన్నీఇంతకుముందుచెప్పుకున్నాముకదాఅనిమళ్ళీఆవిషయముఇప్పుడుచెప్పలేదు.

**నేను**: అంటేమనసిద్ధాంతముజీవాత్మ, పరమాత్మలఐక్యాన్నినిరసిస్తూవారుభిన్నులుఅనినిర్ధారిస్తుందన్నమాట.
అంటేద్వైతానికిదగ్గరగాఉన్నట్లుందికదూ!

**మామయ్య**: రామాయణంఅంతావినిరాముడికిసీతఏమవుతుందన్నట్లుంది, నీప్రశ్న.

**నేను**: అలాకాదుమామయ్యా, వేదాంతదేశికులుకూడాఅలాగేఅన్నట్లువిన్నాను, అందుకోసం...

**మామయ్య**: నువ్వుశతదూషిణిలోవేదాంతదేశికులుచెప్పిన

"మత్సన్నికృష్టమపివామతమాశ్రయంతః..."అనేవాక్యముగురించిఅంటున్నావనుకుంటాను.
అక్కడఅలాఅనడానికికారణంవేరు.

అక్కడప్రధానంగాఅద్వైతసిద్ధాంతములోమిథ్యావాదాన్నినిరసిస్తూఅలాచెప్పేరు.
అంతేకానిరామానుజసిద్ధాంతముద్వైతానికిదగ్గరఅనికాదు. భగవద్రామానుజులుజీవ, పరబ్రహ్మలభేదవాదమును,
అభేదవాదమునుయుక్తియుక్తముగాసమన్వయంచేసిఅన్నిశ్రుతులకూఅనుకూలముగాతనసిద్ధాంతాన్నిఅందిచ్చేరు.
భగవద్రామానుజులుమానవజాతికిచేసినమహోపకారమది.
మొదటిఅధ్యాయములోమూడుపాదాలుపూర్తిఅయినతరువాతకూడాఇలాంటిసంశయాలువస్తున్నాయికనుక,
అలాంటిసందేహాలుతలెత్తకుండాఉండడానికి, మరొక్కసారివివరిస్తాను. మనసిద్ధాంతములోజీవ, బ్రహ్మలసంబంధముశరీర,
శరీరిసంబంధము. ఒకదానితోమరొకటికలసిఉంటాయికానిఅవిఒక్కటిఅనిఅనుకోకూడదుఅన్నమాట.

మనసిద్ధాంతములోఉపాదానకారణముపరబ్రహ్మయే. అంటేపరమాత్మకు, మనకుమన్ను, కుండలవలెఉపాదాన,
ఉపాదేయసంబంధమున్నది. వీటినిపిండత్వావస్థావిశిష్టమృత్, ఘటత్వావస్థావిశిష్టమృత్అనిఅంటారు.
అందుకేమనసిద్ధాంతాన్నివిశిష్టాద్వైతముఅనిఅంటారు.
కానిద్వైతసిద్ధాంతములోపరమాత్మకుండకుకుమ్మరిలానిమిత్తకారణముకానిమట్టిలాఉపాదానకారణముకాదు.

ఈశరీరి, శరీరసంబంధమువలన, మనసిద్ధాంతములో "అహమ్బ్రహ్మాస్మి" అంటే "నేనుబ్రహ్మాత్మకుడను"
అనగాపరబ్రహ్మనుఅంతర్యామిగాకలిగినజీవుడనుఅనిఅర్థంచెప్పుకుంటాము. అలాగే "తత్త్వమసి", "ప్రజ్ఞానమ్బ్రహ్మ",
"అయమాత్మాబ్రహ్మ" మొదలైనఅభేదశ్రుతులనుఅర్థంచేసుకోవడానికిఎట్టిఇక్కట్టూఉండదు.

"సర్వఖల్విదమ్బ్రహ్మతజ్జలానిశాంతఉపాసీత" అంటే "తజ్జలాన్" అనేపదమును "తజ్జమ్, తల్లమ్, తత్అన్"
అనివిడదీసుకొని, ఈసమస్తమూపరబ్రహ్మాత్మకమేఅని, ఇదంతాఆపరమాత్మయందేపుట్టి, దానిచేతనేసంరక్షింపబడి,
దానియందేలయమవుతుందని, కనుకశాంతచిత్తులైఆయననుఉపాసించాలిఅనిన్నీఆవాక్యానికిఅర్థముచెప్పుకున్నాము.
ఎంతసమంజసమైనసమన్వయమోచూడు.

అసలుఈద్వైతముఅన్నపదముఎలావచ్చిందోచూడు. ద్వయోఃభావఃద్వితా. ద్వితాఏవద్వైతమ్అనివ్యుత్పత్తి.
అంటేపరమాత్మ, జీవాత్మలుకుమ్మరి, కుండవలెఅన్నమాట. ఇందాకాఅనుకున్నట్లుకుమ్మరికుండకునిమిత్తకారణము.
కుమ్మరి, కుండఎట్టిపరిస్థితులలోనూఒక్కటిఅనిచెప్పలేము, అవలేరుకూడా. అలాకాకుండామట్టి, కుండతీసుకుంటే
"ఈకుండకూడామట్టియే" అని "మృదయమ్ఘటః" అంటాము. అంటే "అయమ్ఘటఃమృత్" అనికదాఅర్థము.
ఇందాకామనముఅనుకున్నవాక్యము "అహమ్అస్మిబ్రహ్మ" అనగా "నేనుబ్రహ్మను" అన్నప్పుడుకూడా (నేను=కుండ,
బ్రహ్మ=మట్టి) ఇలాఉపాదాన, ఉపాదేయసంబంధమువర్తిస్తుంది. అందువలన "మృదయమ్ఘటః" అన్నట్లే

"అహమ్బ్రహ్మాస్మి" అనడంలో ఉపాదాన, ఉపాదేయసంబంధమే తెలుస్తోంది.
అందుకే మనసిద్ధాంతాన్ని విశిష్టఅద్వైతముఅన్నారుతప్ప విశిష్టద్వైతముఅనలేదు.
చిదచిత్తులుపరమాత్మవిశిష్టములే కనుక "సత్ఏవసోమ్యఇదమ్అగ్రఆసీత్" మొదలైనశ్రుతివాక్యాలకుసర్వసమ్మతంగా,
అనవద్యమైనఅన్వయముసాధ్యమవుతుంది. అందువలనమనసిద్ధాంతముసవిశేషాద్వైతముఅన్నమాట. అలాగని,
దీనినినిర్విశేషాద్వైతముతోటో, శుద్ధాద్వైతముతోటో కలిపివేసుకొనికలగుండుపడకూడదు.

మరొక్కవిషయము, రామానుజసిద్ధాంతముభేదశ్రుతులను,
అభేదశ్రుతులనుసమన్వయంచేస్తుందంటే దీనినిభాస్కరమునిలేదాయాదవప్రకాశులభేదాభేదసిద్ధాంతముతో కలుపుకొని
కంగారుపడకూడదు. భేదముఔపాధికము, (అంటేకుండలోగాలికి, బయటగాలికిభేదముఉపాధిఅయినకుండఅనీ,
ఆకుండపగిలిపోతేబయటగాలి, కుండలోగాలిఒక్కటిఅయిపోతాయిఅనీఅన్నట్లు)
అభేదముస్వాభావికముఅనిచెప్పేభాస్కరసిద్ధాంతముకాని, భేదాభేదాలుటెండూస్వాభావికములే
(అంటేసముద్రమునుండికెరటమువచ్చిమళ్ళీఅదిసముద్రములో కలిసిపోయేటప్పుడుసముద్రానికికెరటానికీగలభేదమువ
లెఅన్నమాట) అనిచెప్పేయాదవప్రకాశులమతముకానివిశిష్టాద్వైతసిద్ధాంతములుకావు.
మనముఈవివరాలన్నీ ఇంతకుముందువిశదంగాచెప్పుకున్నాముకనుకఅవసరమయితేమరొకసారిఆవివరాలుచూస్తేఅవ
గతమవుతుంది. నిజానికిభగవద్రామానుజసిద్ధాంతాన్ని సమంగాఅర్థంచేసుకోకపోతేఅటుఅద్వైతపుఛాయలలోకో,
ద్వైతమార్గంలోకో, భేదాభేదమతాలపంథాలలోకో, ద్వైతాద్వైతమతపుదారులలోకో జారిపోయేఅవకాశమున్నది.
భగవద్రామానుజులుభేదశ్రుతులను, అభేదశ్రుతులను,
ఘటకశ్రుతులనుఅసిధారాగమనములాగాఅన్నిటినీసమన్వయంచేస్తూస్థాపించినసిద్ధాంతము,
మనకుఆయనప్రసాదించినఅసమానమైనవరమువిశిష్టాద్వైతము.
అందువలనసంపూర్ణద్వైతమునురామానుజసిద్ధాంతముతోసరిపోల్చుకోకూడదు.

**నేను**: తెలిసిందిమామయ్యా, అయినాసందేహాలురాకుండామరొక్కసారిఇంతకుముందువిషయాలుచదువుకుంటాను.

**మామయ్య**: ఇంతటితోఆచార్యానుగ్రహమువలనభగవద్రామానుజులకృపవలన, శ్రీనివాసునికటాక్షమువలనఈ
"అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణము" తోబాటుశ్రీభాష్యముమొదటిఅధ్యాయములోమూడవపాదముకూడాపూర్తిఅయింది.

**అమ్మ**: బాగుందిమామయ్యా, ఈఅధ్యాయములో

**ద్యుభ్వాద్యధికరణము**లోఅంతరిక్షము, భూమిమొదలగువానికిఆధారంఅవడంవలననూ,
ముక్తులచేఆయనేపొందబడువానిగాచెప్పబడుటవలననూ, ప్రకృతినిగాని,
జీవుడినిగానితెలుపుశబ్దాలుఆసందర్భములోలేకపోవుటవలననూ,
జీవబ్రహ్మలభేదమునుచెప్పియుండుటవలననూముండకోపనిషత్మంత్రాలలోద్యుభ్వాదిలోకాలకుఆధారభూతుడుపరమా
త్మయేఅనితెలిసింది.

**భూమాధికరణము**లోఛాందోగ్యోపనిషత్యందలిభూమవిద్యసందర్భములో "భూమా" అనిచెప్పబడినదిజీవునికంటెఆధిక్యముచెప్పబడుటవలననూ, అచ్చటచెప్పబడినలక్షణములుపరమాత్మకేవర్తించుటవలననూఅక్కడచెప్పబడినదిపరమాత్మయేఅనితెలిసింది.

**అక్షరాధికరణము**లోబృహదారణ్యకోపనిషత్తునందలిగార్గిఅక్షరబ్రహ్మవిద్యలోఆకాశానికిఆధారభూతుడుగాచెప్పబడుట వలననూ, సూక్ష్మాకాశమునుధరించియుండుట, సమస్తమునునియమించుట, ఆలక్షణములుపరబ్రహ్మకేవర్తించుటవలననూ, శ్రుతులలోదానినేపరబ్రహ్మగాచెప్పియుండుటవలననూ "అక్షరమ్" అనిచెప్పబడినదియేపరమాత్మఅనితెలిసింది.

**ఈక్షతికర్మాధికరణము**లోప్రశ్నోపనిషత్యందుప్రణవపురుషవిద్యలోచెప్పబడినదిఈక్షణమునకువిషయభూతుడుగా చెప్పబడుటవలనపరమాత్మయేఅనితెలిసింది.

**దహరాధికరణము**లోఛాందోగ్యోపనిషత్నందలిదహరవిద్యసందర్భములోఆయామంత్రాలలోపరమాత్మకేవర్తించుఅప హతపాప్మత్వాదిగుణాలుచెప్పబడుటవలననూ, దహరాకాశమునిరతిశయభోగ్యవస్తువు, అమృతముఅనిచెప్పబడుటవలననూ, జీవాత్మదానితోనేఉండితెలుసుకొనలేకపోవుటచెప్పబడుటవలననూ, తదుపాసకుడుపరమాత్మనుపొందుతున్నాడనిచెప్పబడుటవలననూ, ఉపాసనాసౌలభ్యానికిదానిపరిమాణముపరిమితమనిచెప్పబడుటవలననూ, భగవద్గీతాదులలోకూడాఅట్లేచెప్పబడుటవలననూదహరాకాశమనగాపరమాత్మఅనితెలిసింది.

కఠోపనిషత్లోఅంగుష్ఠమాత్రఃపురుషఃఅనిచెప్పబడినదిపరమాత్మయేఅనియు, వేదాంతశాస్త్రముమానవులనుఉద్దేశించిచెప్పబడుటవలనవారిఉపాసనాసౌలభ్యమునకైపరిమితపరిమాణముగాచెప్పబడి నదిఅనియూప్రమితాధికరణములోతెలిసింది.

ఒకేదేవతకుఅనేకశరీరములనుదాల్చగలసామర్థ్యముకలుగుటవలననూ, వారిపదవికిప్రళయములవలనభంగముండదుకనుకవారినిత్యత్వానికిఇబ్బందిలేదనీఅందువలనదేవతలకుబ్రహ్మవిద్యాధి కారముఉండుననివివిధశ్రుతి, స్మృతులుకూడఈవిషయమేచెప్పేయనిదేవతాధికరణమువలనతెలిసింది.

మధువిద్యాదులలోఉపాసించబడునదిఆయాదేవతలఅంతర్యామిఅయినపరమాత్మయేఅని, వాటిఉపాసనాఫలముకూడాచివరకుపరమాత్మనుపొందడమేఅనిమధ్వధికరణములోతెలిసింది.

శూద్రులకుబ్రహ్మవిద్యాధికారములేదని, కానివారుపేఱుమోక్షోపాయాలతోపరమాత్మనుపొందగలరనీఅపశూద్రాధికరణములోతెలిసింది.

నామ, రూపనిర్వాహకత్వముచెప్పబడుటచేతను, ఆకాశశబ్దవాచ్యుడుజీవాత్మకాక, పరమాత్మయేఅనియూ,
శ్రుతిలోసుషుప్తి, జాగ్రదవస్థలలోజీవ, పరబ్రహ్మములువేఱుఅనిచెప్పబడుటవలననూ,
ఇట్టిపరమాత్మనుసమస్తజగత్తునకూఅధిపతి, వశీ,
ఈశానుడుమున్నగుపదములతోశ్రుతియందుచెప్పుటచేతనియమించునది,
నియమించబడునదిఒకటికావుకనుకపరమాత్మ,
జీవాత్మఒకటికాదనీఅర్థాంతరత్వాదివ్యపదేశాధికరణమువలనతెలుస్తోంది.

ఈవిధంగాఉపనిషద్వాక్యాలలోపరమాత్మగురించిస్పష్టముగాచెప్పబడినవాక్యాలలోసంశయనివృత్తికొఱకుఈ
"స్పష్టజీవాదిలింగకపాదము"
అయినప్రథమాధ్యాయములోనిమూడవపాదమునబాదరాయణులబ్రహ్మసూత్రములకుభగవద్రామానుజులుసూత్రభాష్యాన్ని తనశ్రీభాష్యగ్రంథములోఆవిష్కరించినట్లుఅర్థమయింది.

**మామయ్య**: బాగుందమ్మా,
తరువాతనాలుగవపాదంచదుకుసేందుకుమనముమళ్ళీధనుర్మాసముఅయినతరువాతకలుద్దాము.

**అమ్మ**: అలాగేమామయ్యా!

అందరూ:

"యోనిత్యమచ్యుతపదాంబుజయుగ్మరుక్మ....